
ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
SUPHALA AKSHARAM

## రేపటి నుంచే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు నామినేషన్లు



MONDAY 13TH OCTOBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 194 COST : 3\- KHAMMAM, TELANGANA

సోమవారం 13 అక్టోబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 194 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# నేడు సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్

- 42% రిజర్వేషన్లపై హైకోర్టు స్టేను ఎత్తివేయాలని కోరనున్న ప్రభుత్వం
- ఢిల్లీకి చేరిన హైకోర్టు తీర్పు ప్రతి.. సుప్రీం నిర్ణయంపైనే ఎన్నికల భవితవ్యం
- నాడు కేసీఆర్ బీసీ రిజర్వేషన్ల ప్రతిపాదనలను అడ్డుకున్న కాంగ్రెస్
- ఇప్పుడు హడావుడి చేస్తున్నదని బీఆర్‌ఎస్ నాయకుల విమర్శలు
- స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉన్నాం.. ఏం చేయాలి.. సర్కార్‌కు ఎస్‌ఈసీ లేఖ

హైదరాబాద్, అక్టోబర్ 12

బీసీ రిజర్వేషన్ల అంశంపై తెలంగాణ ప్రభుత్వం సోమవారం సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్-ఎల్‌పీ) వేయనున్నది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ల అమలుపై హైకోర్టు స్టే ఇచ్చిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నది. న్యాయ నిపుణుల సూచనలతో పిటిషన్ దాఖలుపై ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను పురమాయించారు. ఈ అంశంపై ఏజీ సుదర్శన్‌రెడ్డి, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీతోనూ సీఎం చర్చించారు.



హైకోర్టు తీర్పు ప్రతితోపాటు ప్రభుత్వ వాదనను బలపరిచేందుకు అవసరమైన ఇతర పత్రాలను ఇప్పటికే అధికార వర్గాలు ఢిల్లీకి పంపాయి. తెలంగాణ ప్రభుత్వం తరపున సోమవారం రాష్ట్ర అడ్వొకేట్ జనరల్ ఏ సుదర్శన్‌రెడ్డితోపాటు సీనియర్ న్యాయవాదులు సుప్రీంకోర్టులో ఎస్‌ఎల్‌పీ వేయనున్నాను.

అనంతరం సుప్రీంకోర్టు ఇచ్చే నిర్ణయంపైనే రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల భవితవ్యం ఆధారపడి ఉంటుంది. అత్యున్నత న్యాయస్థానం ఇచ్చే తీర్పును అనుసరించే తదుపరి కార్యాచరణను రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలిసింది. తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల కోసం నాటి సీఎం కే చంద్రశేఖర్‌రావు ప్రతిపాదనలు చేస్తే సుప్రీంకోర్టుకు వెళ్లి రాకుండా అడ్డుకున్నదే ఈ కాంగ్రెస్

➢ మిగతా 2వ పేజిలో..



## పాక్-అఫ్ఘన్ ఘర్షణలు తీవ్రం

- 19 అఫ్ఘన్ సెక్యూరిటీ పోస్టులపై పాక్ పట్టు
- 58 మంది పాక్ సైనికులను చంపామన్న అఫ్ఘన్
- ఐసిస్‌కు పాక్ ఆశ్రయమిస్తున్నదని ఆరోపణ

ఇస్లామాబాద్: పాకిస్థాన్, అఫ్ఘనిస్థాన్‌ల మధ్య సాయుధ ఘర్షణలు తీవ్రమవుతున్నాయి. సరిహద్దు ప్రాంతాల్లో అఫ్ఘనిస్థాన్ దళాలు ముందస్తు హెచ్చరిక లేకుండా దాడులకు పాల్పడ్డాయని, దీనికి ప్రతీకారంగా తాము 19 అఫ్ఘన్ మిలిటరీ పోస్టులను, ఉగ్రవాద శిబిరాలను స్వాధీనం చేసుకున్నామని పాకిస్థాన్ చెప్పింది. దీనికి తాలిబన్ ప్రభుత్వం స్పందిస్తూ, తాము జరిపిన ప్రతీకార దాడుల్లో 58 మంది పాక్ సైనికులు మరణించారని, 30 మంది సైనికులు గాయపడ్డారని తెలిపింది. ఆదివారం తాము చేసిన ప్రతీకార దాడులు విజయవంతమయ్యాయని ఆ దేశ రక్షణ శాఖ పేర్కొంది. పాక్‌కు దీటుగా బదులిస్తాయని హెచ్చరించింది. ఖైబర్ పఖ్తూన్‌ఖ్వాలోని అంగూర్ అడ్డా, బజౌర్, కుర్రం, దిర్, చిత్రాల్‌బీ బలూచిస్థాన్‌లోని బరమ్‌చాలలోని పాకిస్థానీ పోస్టులపై అఫ్ఘన్ దళాలు దాడులు చేశాయి.

తాలిబన్ ప్రభుత్వ ప్రధాన అధికార ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ మాట్లాడుతూ..డ్యూరండ్ లైన్ వెంబడి ప్రతీకార కార్యకలాపాల్లో 19 పాకిస్థానీ సెక్యూరిటీ ఔట్‌పోస్టులను ధ్వంసం చేశామని చెప్పారు. ఈ కార్యకలాపాల్లో 9 మంది తమ సైనికులు మరణించారని, 16 మంది గాయపడ్డారని చెప్పారు. ఖతార్, సౌదీ అరేబియాల విజ్ఞప్తి మేరకు శనివారం అర్ధరాత్రి నుంచి ఈ ఆపరేషన్‌ను నిలిపేశామన్నారు. ఐసిస్ ఉగ్రవాదులకు పాకిస్థాన్ ఆశ్రయం ఇస్తున్నదని జబీహుల్లా ఆరోపించారు. వారిని పాక్ నుంచి వెళ్లగొట్టాలని, లేదా, తమకు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఐసిస్ తమ దేశంతో పాటు అనేక దేశాలకు ముప్పుగా

➢ మిగతా 2వ పేజిలో..

## వందేళ్లుగా మాతృ భూమి సేవలో ఆర్‌ఎస్‌ఎస్



భగత్‌నగర్, అక్టోబరు 12

వందేళ్లుగా మృభూమి కోసం ఆర్‌ఎస్‌ఎస్ సేవ చేస్తున్నదని దక్షిణమధ్య క్షేత్ర కార్యదర్శి ఆయాచితుల లక్ష్మణ్‌రావు అన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం కరీంనగర్‌లో స్వయం సేవకుల పథ సంచలన్ నిర్వహించారు

వందేళ్లుగా మృభూమి కోసం ఆర్‌ఎస్‌ఎస్ సేవ చేస్తున్నదని దక్షిణమధ్య క్షేత్ర కార్యదర్శి ఆయాచితుల లక్ష్మణ్‌రావు అన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం కరీంనగర్‌లో స్వయం సేవకుల పథ సంచలన్ నిర్వహించారు. అనంతరం శ్రీచైతన్య జూనియర్ కళాశాల మైదానంలో సంచలన్ సమారోప్ ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ దేశ సమస్యలకు మన సమాజంలో ఉన్న అనైక్యతే ప్రధాన కారణమన్నారు. ఆ దిశలోనే జాతిని సంఘటితం చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. సంఘ్ ప్రారంభం

➢ మిగతా 2వ పేజిలో..

## వివేక్ వర్సస్ అడ్లూరి

- ముగిసిన వివాదం మళ్లీ తెరపైకి!
- నాపై కావాలనే మంత్రి అడ్లూరి విమర్శలు ఆయన్ను రాజకీయాల్లో ప్రోత్సహించింది కాకానే అడ్లూరితో నాకు
- విభేదాల్లేవు: మంత్రి వివేక్ వివేక్ పార్టీ నేతల సమక్షంలో మాట్లాడాల్సింది ఆయన కుమారుడిని గెలిపించింది
- మేం కాదా?
- ఇక అధిష్ఠానమే చూసుకుంటుంది: అడ్లూరి




నిజామాబాద్/జగిత్యాల, అక్టోబరు 12

: మంత్రులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, వివేక్ వెంకటస్వామి మధ్య సమసిపోయిందనుకున్న వివాదం మళ్లీ రాజుకుంది. జూబ్లీహిల్స్‌లో ప్రెస్‌మీట్ సందర్భంగా చోటుచేసుకున్న ఘటనపై అడ్లూరి చేసిన వ్యాఖ్యలను వివేక్ తాజాగా మరోసారి ప్రస్తావించడమే ఇందుకు కారణమైంది. ఆదివారం నిజామాబాద్‌లో నిర్వహించిన మాలల ఐక్య సదస్సుకు మంత్రి వివేక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో తనకు ఎలాంటి విభేదాలు లేవని, అయినా ఉద్దేశపూర్వకంగానే తనపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. తాను మాలల కోసం పోరాటం చేస్తుంటే.. కొందరు కావాలనే కుట్రలు చేస్తూ సోషల్ మీడియా వేదికగా తనను అవమానించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. మంత్రిగా తన పని తాను చేసుకుపోతున్నానని, మంత్రి అడ్లూరి విషయంలో అనవసరంగా తన పేరును ప్రచారం చేశారని వాపోయారు. తనది మాల జాతి అంటూ మంత్రి అడ్లూరి విమర్శిస్తున్నారని, కానీ.. ఆయనను రాజకీయంగా ప్రోత్సహించింది

➢ మిగతా 2వ పేజిలో..

## బర్ధమాన్ రైల్వే స్టేషన్‌లో తొక్కిసలాట.. పలువురికి గాయాలు

కోల్‌కతా: పశ్చిమబెంగాల్ లోని బర్ధమాన్ రైల్వే స్టేషన్‌లో ఆదివారం సాయంత్రం తొక్కిసలాట చోటుచేసుకుంది. పండుగ సీజన్ కావడంతో రద్దీ ఎక్కువగా ఉండటం, 4,5,6 ఫ్లాట్‌ఫామ్‌ల పైకి ఒకేసారి 3 నుంచి 4 రైళ్లు రావడంతో ప్రయాణికులు పరుగులు తీశారు. రైల్వే బ్రిడ్జిపై పరుగులు తీయడం, మెట్లు ఇరుకుగా ఉండటంతో గందరగోళం చెలరేగిందని, పలువురు ప్రయాణికులు కిందకు దొర్లిపడటంతో గాయపడ్డారని తెలుస్తోంది. హల్దీబరి ఇతర ప్రాంతాలకు వెళ్లే రైళ్లను అందుకునేందుకు ప్రయాణికులు పరుగులు పెట్టడం గందరగోళానికి దారితీసిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

### క్షతగాత్రుల తరలింపు

కాగా, తొక్కిసలాటలో 10 నుంచి 15 మంది ప్రయాణికులు గాయపడటంతో వారిని హుటాహుటిన బర్ధమాన్ మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో నలుగురు మహిళలు పలువురు పురుషులు ఉన్నారు. రైల్వే వైద్యులు ఘటన స్థలిలోనే ఫస్ట్ ఎయిడ్ అందించి తదుపరి చికిత్స కోసం వారిని ఆసుపత్రికి పంపించారు. కాగా, బాగా గాయపడిన వారి పరిస్థితి నిలకడగా ఉందని తెలుస్తోంది.

బాధితులను పరామర్శించేదుకు పలువురు రాజకీయ నేతలు హుటాహుటిన ఆసుపత్రికి చేరుకున్నారు. రైల్వే భద్రతా చర్యలపై ఆందోళన వ్యక్తం చేశారు.తొక్కిసలాట కారణంగా రైళ్ల రాకపోకలకు స్వల్ప అంతరాయం కలిగింది. ఆ తర్వాత తిరిగి రైళ్ల రాకపోకలను పునరుద్ధరించారు.




## మిసెస్ యూనివర్స్‌గా షెర్రీ సింగ్

- ఆ ఘనత సాధించిన తొలి భారతీయురాలిగా రికార్డ్
- దయ, పట్టుదల నిజమైన అందానికి నిదర్శనమని వ్యాఖ్యలు

మనీలా, అక్టోబర్ 12:

అంతర్జాతీయ అందాల పోటీల్లో భారత పతాకం రెపరెపలాడింది. భారత్‌కు చెందిన షెర్రీ సింగ్ మిసెస్ యూనివర్స్ 2025 కిరీటాన్ని దక్కించుకున్నారు. ఈ ఘనత సాధించిన తొలి భారతీయురాలిగా చరిత్రలో తన పేరును లిఖించుకున్నారు. ఫిలిప్పీన్స్‌లోని మనీలాలో జరిగిన 48వ ఎడిషన్ పోటీలో ప్రపంచ వ్యాప్తంగా ఆమె 120 మందితో పోటీ పడి కిరీటాన్ని

➢ మిగతా 2వ పేజిలో..

## తెలంగాణలో అగ్నిప్రమాదాలు..

**భారీగా ఆస్తి నష్టం**



హైదరాబాద్, నల్లగొండ, అక్టోబరు 12 తెలంగాణలో ఇవాళ(ఆదివారం) వరుస అగ్నిప్రమాదాలు చోటుచేసుకున్నాయి. హైదరాబాద్‌లోని మణికొండ , మిర్యాలగూడ పట్టణం హనుమాన్ పేటలో జరిగిన ప్రమాదాల్లో భారీగా ఆస్తినష్టం సంభవించింది. ఘటనా విషయం తెలియడంతో మంటలను ఆర్పడానికి అగ్నిమాపక అధికారులు ప్రయత్నిస్తున్నారు.

### మణికొండలో..

మణికొండలో ఇవాళ(ఆదివారం) అగ్నిప్రమాదం జరిగింది. బీఆర్స్ అపార్ట్‌మెంట్ ఎలక్ట్రికల్ వైర్స్ డక్ యూనిట్‌లో ఒక్కసారిగా

➢ మిగతా 2వ పేజిలో..

# పాక్-అఫ్ఘన్ ఘర్షణలు తీవ్రం

➤ మొదటి పేజి తరువాయి

పరిణమించిందన్నారు. తమ భూభాగంలో ఐసిస్ లేకుండా చేయడానికి తమ ప్రభుత్వం చర్యలను ప్రారంభించినప్పటి నుంచి ఐసిస్ కోసం ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా ప్రాంతంలో కొత్త శిక్షణ కేంద్రాలను పాకిస్థాన్ ఏర్పాటు చేస్తున్నదని చెప్పారు.

### పాక్‌లో సామాన్య జనంపై కాల్పులు!

పాకిస్థాన్ హెూం మంత్రి మొహిసిన్ నఖ్వీ మాట్లాడుతూ, తాలిబన్లు ఎటువంటి హెచ్చరిక లేకుండా బోర్డర్ పోస్టులపై దాడులు జరిపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాన్య ప్రజలపై కాల్పులు జరిపారని ఆరోపించారు. తమ దళాలు తాలిబన్ దళాలకు దీటుగా బదులిచ్చాయని పేర్కొన్నారు. రెచ్చగొడితే సహించేది లేదని స్పష్టం చేశారు. ఇటుకలకు రాళ్లతో అఫ్ఘన్‌కు జవాబు చెబుతున్నామన్నారు.

### ప్రతీకార దాడులతో క్షీణిస్తున్న పరిస్థితులు

ఇరుగు పొరుగు దేశాలైన అఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్ మధ్య పరిస్థితులు కొద్ది రోజుల నుంచి క్షీణిస్తున్నాయి. పాకిస్థాన్‌పై తెహరీక్-ఏ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాద సంస్థ పదే పదే ఉగ్ర దాడులకు పాల్పడుతున్నది. ఈ సంస్థ అఫ్ఘనిస్థాన్ గడ్డపై నుంచి కార్యకలాపాలను నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఖైబర్ పఖ్తూన్‌ఖ్వాలోని ఒరక్‌జాయ్ జిల్లాలో కూడా ఇది పని చేస్తున్నది. ఈ సంస్థ గత వారం నిర్వహించిన దాడుల్లో 11 మంది పాకిస్థానీ సైనికులు మరణించారు.

అఫ్ఘన్ రాజధాని నగరం కాబూల్‌లో గురువారం రాత్రి పేలుళ్లు వినిపించాయి. ఈ దాడులకు పాకిస్థాన్‌దే బాధ్యత అని అఫ్ఘనిస్థాన్ ఆరోపించింది. అయితే, తమ ప్రమేయం గురించి ధ్రువీకరించడానికి లేదా తిరస్కరించడానికి పాక్ సైన్యం నిరాకరించింది. ఈ నేపథ్యంలో అఫ్ఘన్ భద్రతా దళాలు శనివారం రాత్రి పాకిస్థాన్‌పై దాడులు చేశాయి. దీనికి ప్రతీకారంగా పాకిస్థాన్ ఆదివారం తెల్లవారుజామున దాడులు జరిపింది.

# నేడు సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్

➤ మొదటి పేజి తరువాయి

పార్టీ నేతలని, ఇప్పుడు ఓట్ల కోసం వీరు చేస్తున్న హడావుడిని తెలంగాణ ప్రజలు నమ్మబోరని బీఆర్ఎస్, ఇతర బీసీ సంఘాల నేతలు మండిపడుతున్నారు. బీసీ రిజర్వేషన్లను హైకోర్టులో సవాల్ చేసి స్టే పొందిన పిటిషనర్ బుట్టెంగారి మాధవరెడ్డి తదితరులు గత శుక్రవారమే సుప్రీంకోర్టును ఆశ్రయించారు. రాష్ట్ర ప్రభుత్వం పిటిషన్ వేస్తే తమ వాదనలు విన్న తర్వాతే ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతూ కేవియట్ పిటిషన్ దాఖలు చేశారు.

### ప్రభుత్వానికి ఎస్ఈసీ లేఖ

స్థానిక ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) లేఖ రాసింది. ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకోవడం లేదని హైకోర్టు తేల్చిచెప్పిన నేపథ్యంలో స్థానిక ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని, ఎలా ముందుకెళ్లాలో చెప్పాలంటూ ఆ లేఖలో పేర్కొన్నది. ఎన్నికల ప్రక్రియ నిమిత్తం జారీచేసిన 9, 41, 42 జీవోల అమలును మాత్రమే నిలిపివేస్తున్నట్టు హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల్లో తెలిపింది. 50% రిజర్వేషన్లు మించకుండా మిగిలిన సీట్లను దామాషా పద్ధతిలో ఓపెన్ క్యాటగిరీ కింద పరిగణనలోకి తీసుకొని ఎన్నికలు నిర్వహించుకోవచ్చని తెలిపింది. ఇలా రిజర్వేషన్లు విభజించాల్సింది కూడా రాష్ట్ర ప్రభుత్వమే. ఈ నేపథ్యంలో స్థానిక పోరుపై రాష్ట్ర ఎన్నికల సంఘం ముందుకెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. స్థానిక ఎన్నికలపై ముందుకెళ్లాలా? సుప్రీం తీర్పు కోసం ఎదురుచూడాలా? లేదా హైకోర్టు స్టేను వెకేట్ చేసే దాకా ఆగాలా? అని నిర్ణయించే బంతి ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ కోర్టులోనే ఉన్నది.

# తెలంగాణలో అగ్నిప్రమాదాలు..

➤ మొదటి పేజి తరువాయి

మంటలు వ్యాపించాయి. మంటలను చూసి కిందకు పరుగులు తీశారు అపార్ట్‌మెంట్ వాసులు. అగ్నిమాపక సిబ్బంది, పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు అగ్నిమాపక సిబ్బంది. నాలుగు ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలను ఆర్పివేశారు. ఈ నేపథ్యంలో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ఎలక్ట్రికల్ డక్ యూనిట్‌లో వైర్లు పూర్తిగా కాలిపోవడంతో 19 ఫ్లోర్ల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. మంటలను చూసి కిందకు పరుగులు తీసే క్రమంలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి.

### మిర్యాలగూడలో...

మిర్యాలగూడ పట్టణం హనుమాన్ పేటలో మరో భారీ అగ్నిప్రమాదం (%ఖీఅతీవ ూ౨ఎఱసవత్%) జరిగింది. శ్రీ లక్ష్మీ పవన్ ఎలక్ట్రికల్స్, విజయలక్ష్మి ఆటోమోటివ్స్ గోడౌన్‌లో మంటలు ఎగిసిపడుతున్నాయి. ఈ ఘటనలో ఎలక్ట్రికల్, ఆటోమోటివ్స్ పరికరాలు అగ్నికి కాలి బూడిదయ్యాయి. మంటల ధాటికి చుట్టూ పక్కల ప్రాంతాలకు పొగ అలుముకుంది.

పొగతో స్థానికులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ క్రమంలో వెంటనే స్థానికులు అగ్నిమాపక అధికారులు, పోలీసులకు సమాచారం అందజేశారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేస్తున్నారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.30లక్షల ఆస్తి నష్టం జరిగి ఉంటుందని అంచనా వేశారు. ఈ ప్రమాదానికి కారణాలు తెలియాల్సి ఉంది. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# ఈ వారం ఆటుపోట్లలోనే

దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ వారం ఒడుదొడుకులు ఎదుర్కొనే అవకాశం లేకపోలేదు. రేర్ ఎర్త్ మెటల్స్ ఎగుమతులపై నిషేధం విధించిన చైనాపై డొనాల్డ్ ట్రంప్ టారిఫ్స్ విధించటం, ఇతర అంతర్జాతీయ రాజకీయ పరిణామాలు సూచీలపై ప్రభావం చూపించే వీలుంది. ఈ నేపథ్యంలో మదుపరులు ఎంపిక చేసుకున్న స్టాక్స్‌లోనే పెట్టుబడి పెట్టడం మంచిది. గత వారం నిఫ్టీ దాదాపు 2 శాతం మేర పెరిగి 25,285 పాయింట్ల వద్ద క్లోజైంది. సూచీ ఇదే స్థాయిల్లో కొన్నాళ్లు కన్సాలిడేట్ అయితే స్థిరత్వం వస్తుంది. ప్రస్తుతం నాన్ ఫెర్రస్ మెటల్స్, టెలికాం, వజ్రాభరణాలు, ఇన్‌ఫ్రా, బ్యాంకింగ్ రంగాలు బలాన్ని ప్రదర్శిస్తున్నాయి.

### స్టాక్ రికమండేషన్స్

డీఎల్ఎఫ్: కొన్ని నెలలుగా ఈ షేరు డౌన్‌ట్రెండ్‌లో పయనిస్తోంది. కన్సాలిడేషన్ కూడా జరుగుతోంది. ప్రస్తుతం కీలకమైన రూ.706 వద్ద మద్దతు లభించింది. స్వల్పకాల అప్‌ట్రెండ్ కొనసాగే అవకాశం ఉంది. గత శుక్రవారం రూ.740 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లో మదుపరులు రూ.825 టార్గెట్ ధరతో రూ.740 శ్రేణిలో డిప్స్ పద్ధతిలో అక్యుములేట్ చేసుకోవాలి. రూ.720 స్థాయిని కచ్చితమైన స్టాప్‌లాసగా పెట్టుకోవాలి.

అదానీ గ్రీన్ ఎనర్జీ: కొన్ని నెలలుగా కన్సాలిడేట్ అవుతున్న ఈ షేరు ప్రస్తుతం స్వలకాలిక అప్‌ట్రెండ్‌లో కొనసాగుతోంది. రిలేటివ్ స్ట్రెంత్ మెరుగవుతోంది. ఫండమెంటల్స్ బాగున్నాయి. గత శుక్రవారం రూ.1,064 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లో మదుపరులు రూ.1,040 శ్రేణిలో పొజిషన్ తీసుకుని రూ.1,180 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.1,010 స్థాయిని స్టాప్‌లాసగా పెట్టుకోవాలి.


డాక్టర్ రెడ్డీస్: స్వల్పకాలిక అప్‌ట్రెండ్‌లో ఉన్న ఈ కౌంటర్‌లో ట్రయాంగిల్ ప్యాటర్న్ ఫామ్ అయ్యింది. ప్రైస్ యాక్షన్ టైట్‌గా సాగుతోంది. రిలేటివ్ స్ట్రెంత్ ఇప్పుడిప్పుడే మెరుగవుతోంది. గత శుక్రవారం రూ.1,264 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లో మదుపరులు రూ.1,250 శ్రేణిలో ప్రవేశించి రూ.1,4,50 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.1,220 స్థాయిని కచ్చితమైన స్టాప్‌లాసగా పెట్టుకోవాలి.

పవర్‌గ్రిడ్: ప్రస్తుతం ఈ కౌంటర్ టర్న్ అరౌండ్ అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. షార్ట్‌టర్మ్ వ్యూహంతో ఇందులో పొజిషన్ తీసుకోవచ్చు. గత శుక్రవారం రూ.289 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లో రూ.280 పై స్థాయిలో ప్రవేశించి రూ.315/330 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.270 స్థాయిని స్టాప్‌లాసగా పెట్టుకోవాలి.

బజాజ్ ఆటో: జీవిత కాల గరిష్ఠాన్ని తాకిన తర్వాత 45 శాతం మేర దిద్దుబాటుకు లోనైన ఈ షేరు ప్రస్తుతం స్టేజ్-2లో ఉంది. ప్రస్తుతం ఆటోమొబైల్ రంగం మూమెంటమ్‌లో ఉంది. గత శుక్రవారం రూ.8,946 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లో మదుపరులు రూ.8,850 స్థాయిలో పొజిషన్ తీసుకుని రూ.9,500 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.8,750 స్థాయిని స్టాప్‌లాసగా పెట్టుకోవాలి.

# గురుకుల పాఠశాలలను పెంచుతాం

### బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



కొవ్వూరు/రాజమహేంద్రవరం సిటీ, అక్టోబరు 12 డిమాండ్ ఉన్న ప్రాంతాల్లో గురుకులాలు పెంచేవిధంగా నిర్ణయం తీసుకుంటామని బీసీ సంక్షేమశాఖ మంత్రి సంజీవరెడ్డిగారి సవిత తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం వాడపల్లిలోని మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలను ఆదివారం మంత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి సౌకర్యాలను అడిగితెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. రాష్ట్ర విభజన అనంతరం 2014-19లో 65 గురుకుల పాఠశాలలు టీడీపీ ప్రభుత్వం మంజూరు చేసిందని, మొత్తం 108 గురుకుల పాఠశాలలు తెలుగుదేశం ప్రభుత్వంలో వచ్చినవే అని తెలిపారు. కాగా, భవిష్యత్తులో పావలా వడ్డీకే విద్యారుణాలు ఇచ్చే యోచన కూటమి ప్రభుత్వం చేస్తోందని మంత్రి ఎస్.సవిత తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో ఆదివారం రాత్రి 226 మంది శెట్టిబలిజ పదో తరగతి మెరిట్ విద్యార్థులకు గోద్రేజ్ సంస్థ సీఎస్ఆర్ ఫండ్స్ నుంచి స్కాలర్‌షిప్స్ పంపిణీ చేసి మాట్లాడారు

## 17,32,171 మంది పిల్లలకు పోలియో చుక్కలు

➤ మొదటి పేజి తరువాయి



ప్రభుత్వ బాలికల పాఠశాల వెస్ట్‌మారేడుపల్లిలో చిన్నారికి చుక్కలు వేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. 0-5 ఏండ్లలోపు 17,32,171మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయనున్నామని, ఇందుకు 6897 బూత్‌లు ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఆదివారం 16,35,432 మందికి పోలియో డ్రాప్స్ వేశామని తెలిపారు. వైద్య ఆరోగ్య సిబ్బంది సోమ, మంగళవారాల్లో హైదరాబాద్ జిల్లాలో ఈనెల 15న ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేస్తారని పేర్కొన్నారు. ఆరు జిల్లాలకు సంబంధించి 259 మొబైల్ టీమ్స్ అందుబాటులో ఉంటాయని వివరించారు. చిన్నారుల తల్లిదండ్రులు సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## వందేళ్లుగా మాతృ భూమి సేవలో ఆర్ఎస్ఎస్

➤ మొదటి పేజి తరువాయి

నుంచి హిందూ సమాజానికి అవసరమైన ప్రతి విషయంలో పని చేస్తూ వస్తుందన్నారు. హిందుత్వాన్ని మత కోణంలో, రాజకీయ కోణంలో ఆలోచించినంత వరకు ఆర్ఎస్ఎస్‌ను అర్థం చేసుకోలేమన్నారు. కార్యక్రమంలో సిద్ధార్థ స్కూల్స్ అధినేత దాసరి శ్రీపాల్‌రెడ్డి, ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత కార్యకారిణి సభ్యులు బూర్ల దక్షిణామూర్తి, నగర సంఘ చాలక్ హనుమాండ్ల శ్రీనివాస్‌రెడ్డి, చామ మహేశ్వర్ పాల్గొన్నారు.

### థ పథ సంచలన్‌లో కేంద్ర హెూం శాఖ సహామ మంత్రి బండి సంజయ్‌కుమార్

రాష్ట్రీయ్ స్వయం సేవక్ సంఘ్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్‌లో పథ సంచలన్ చేపట్టారు. నగరంలోని శాతవాహన యూనివర్సిటీ రోడ్‌లోని వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల నుంచి కరీంనగర్‌లో పలు ప్రాంతాల మీదుగా రాంనగర్ వరకు ర్యాలీ కొనసాగింది. కార్యక్రమంలో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ ఆర్ఎస్ఎస్ యూనిఫాంతో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సమారోప్ సమావేశంలో పాల్గొన్నారు.

## వివేక్ వర్సస్ అడ్లూరి

➤ మొదటి పేజి తరువాయి

తన తండ్రి వెంకటస్వామి (కాకా) అనే విషయాన్ని ఆయన గుర్తుంచుకోవాలని సూచించారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుపు కోసం కష్టపడుతున్నామని, తాను ఇన్‌చార్జి అయ్యాక అక్కడ కాంగ్రెస్ గ్రాఫ్ పెరిగిందని వ్యాఖ్యానించారు. కాగా, మంత్రి వివేక్ వ్యాఖ్యలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ వెంటనే స్పందించారు. ముగిసిన వివాదాన్ని వివేక్ మళ్లీ తెరపైకి తెచ్చారని, ఈ అంశాన్ని ఇక అధిష్ఠానం చూసుకుంటుందని అన్నారు. ఆదివారం రాత్రి జగిత్యాల జిల్లా ధర్మపురిలో ఆయన మీడియాతో మాట్లాడారు. మాలలను గౌరవించిందెవరో అందరికీ తెలుసునని, ఎవరు ఎవరిని అవమానిస్తున్నారో చర్చకు సిద్ధమని చెప్పారు. మంత్రి వివేక్ కుమారుడిని ఎంపీగా గెలిపించింది తాము కాదా? అని ప్రశ్నించారు. గతంలో వివేక్ తండ్రి అసెంబ్లీ ఎన్నికల్లో తనకు టికెట్ ఇచ్చారనడాన్ని ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. "ఏదైనా మన పార్టీ నేతల సమక్షంలో అంతర్గతంగా మాట్లాడితే బాగుండేది" అని వ్యాఖ్యానించారు.

## నేడు బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం

### హాజరు కానున్న కేటీఆర్, హరీశ్‌రావు

బంజారాహిల్స్,అక్టోబర్ 12: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశాన్ని రహ్మత్‌నగర్ డివిజన్ పరిధిలోని ఎస్‌పీఆర్ హిల్స్ మైదానంలో సోమవారం నిర్వహించనున్నారు. సమావేశానికి సంబంధించిన ఏర్పాట్లను మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు స్థానిక బీఆర్ఎస్ నేతలతో కలిసి ఆదివారం పరిశీలించారు. సుమారు 4 వేలమంది బూత్ కమిటీ సభ్యులతో పాటు నియోజకవర్గంలోని కీలకనాయకులంతా ఈ సమావేశానికి హాజరుకానున్నారని తెలిపారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, పద్మారావుగౌడ్‌తో పాటు పార్టీకి చెందిన పెద్దలంతా సమావేశంలో పాల్గొని రానున్న ఉప ఎన్నికలకు సంబంధించిన ప్రచార వ్యూహాలపై దిశా నిర్దేశం చేస్తారన్నారు.బూత్ కమిటీల సభ్యులంతా ఉదయం 10 గంటలకు సభాస్థలికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ నేతలు అరుణ్‌కుమార్, నాగరాజు, కేఎన్ రెడ్డి, లియాకత్ అలీ, అరాఫత్, ధనూజ, కుమార్, షేక్ అబ్దుల్ ఘనీతో పాటు అన్ని బూత్‌ల ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

## మిసెస్ యూనివర్స్‌గా షెర్రీ సింగ్

➤ మొదటి పేజి తరువాయి

దక్కించుకున్నారు.తొమ్మిదేండ్ల క్రితం వివాహమై ఒక కుమారుడు ఉన్న షెర్రీ సింగ్ విజేతగా నిలిచిన తర్వాత 'ఈ విజయం కేవలం నా ఒక్కదానిదే కాదు. హద్దులు దాటి కలలు కనే ప్రతి మహిళదీ. బలం, దయ, పట్టుదల మహిళ నిజమైన అందానికి నిదర్శనం అని నేను ప్రపంచానికి చూపాలనుకుంటున్నాను' అని పేర్కొన్నారు. తనను విజేతగా ప్రకటించిన తర్వాత ఆమె భారత జెండాను చేతబట్టి తీవ్ర ఉద్వేగానికి గురయ్యారు. చరిత్రాత్మకమైన ఈ విజయం భారత్‌ను గర్వపడేలా చేసిందని మిస్ యూనివర్స్ పోటీ నిర్వాహకులు ప్రశంసించారు. ఆమెకు ఇన్‌స్టాలో 2.5 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు.


## ఆర్టీఐ చట్టాన్ని పారదర్శకంగా అమలు చేయాలి: షర్మిల



అమరావతి, అక్టోబరు 12 ప్రధాని మోదీ గద్దెనెక్కిననాటి నుంచి సమాచార హక్కు చట్టానికి సమాధి కట్టారని పీసీసీ అధ్యక్షురాలు షర్మిల విమర్శించారు. సవరణ పేరుతో మేడిపండు చందంగా మార్చేశారని ఆదివారం ఒక ప్రకటనలో ఆమె ఆరోపించారు. ఓట్ల చోరీలాంటి దొంగ పనులు వెలుగులోకి రాకుండా ఆర్టీఐని కట్టడి చేశారని ఆక్షేపించారు. సామాన్య పౌరునికి పాశుపతాస్త్రంలాంటి సమాచార హక్కు చట్టాన్ని పారదర్శకంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్వయం ప్రతిపత్తితో కూడిన స్వేచ్ఛాయుత సమాచార కమిషర్ల వ్యవస్థను పునరుద్ధరించాలని కోరారు.

# దగ్గు సమస్యతో ఇబ్బందులు పడుతున్నారా..?

**• ఇంగ్లిష్ మెడిసిన్ అక్కర్లేదు.. ఈ ఇంటి చిట్కాలు చాలు..!**



సీజన్లు మారినప్పుడు సాధారణంగా చాలా మందికి దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యలు వస్తుంటాయి. కొందరికి జలుబు ఉండకపోయినా విపరీతంగా దగ్గు వస్తుంది. ఇక జలుబు వచ్చిన వారికి అయితే అది తగ్గే క్రమంలో దగ్గు వస్తుంది. ఎలాగైనా సరే కచ్చితంగా దగ్గుతో ఇబ్బంది పడతారు. అయితే ఇందుకు ఇంగ్లిష్ మెడిసిన్లను, కాఫ్ సిరప్‌లను వాడాల్సిన పనిలేదు. మన ఇంట్లో ఉండే పదార్థాలతోనే సహజసిద్ధంగానే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. పలు పదార్థాలతో కొన్ని ఇంటి చిట్కాలను పాటిస్తే దగ్గు సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. దీంతోపాటు జలుబు, ముక్కు దిబ్బడ వంటి ఇతర శ్వాసకోశ సమస్యలు కూడా తగ్గుతాయి. ఆయా పదార్థాల్లో యాంటీ వైరల్, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి కనుక రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది. అలాగే ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయి. ఇక దగ్గు తగ్గేందుకు పాటించాల్సిన ఇంటి చిట్కాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

### తేనె, వేడి ద్రవాలు..

దగ్గు తగ్గేందుకు తేనె అద్భుతంగా పనిచేస్తుంది. ఇతర గొంతు సమస్యలను సైతం ఇది తగ్గిస్తుంది. గొంతులో మంట, గరగర, నొప్పి వంటి సమస్యల నుంచి ఉపశమనం లభించేలా చేస్తుంది. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో ఒక టీస్పూన్ తేనె కలిపి తాగాలి. ఇలా పూటకు ఒకసారి చొప్పున రోజుకు 3 సార్లు తాగుతుండాలి. దీంతో దగ్గు నుంచి ఉపశమనం లభిస్తుంది. అయితే ఏడాది వయస్సు లోపల ఉన్న చిన్నారులకు మాత్రం తేనె ఇవ్వకూడదు. దగ్గు ఉన్నవారు వేడి ద్రవాలను తాగుతుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది. దగ్గు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే అల్లం, పెప్పర్‌మింట్, కమోమిల్ వంటి హెర్బల్ టీలను తాగుతున్నా కూడా దగ్గు నుంచి బయట పడవచ్చు.

### అల్లం, పసుపు..

దగ్గు నుంచి బయట పడేలా చేసేందుకు తేనె, నిమ్మరసం, గోరు వెచ్చని నీటి మిశ్రమం కూడా పనిచేస్తుంది. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో ఒక టీస్పూన్ తేనె, అర టీస్పూన్ నిమ్మరసం కలిపి తాగుతుండాలి. రోజుకు 2 సార్లు ఇలా తాగితే దగ్గు తగ్గిపోతుంది. అలాగే అల్లంలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి. అందువల్ల పూటకో అల్లం ముక్కను నోట్లో వేసుకుని నమిలి తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. లేదా అల్లంను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను సైతం తాగవచ్చు. అవసరం అనుకుంటే ఆ నీటిలో కాస్త తేనె కలిపి తీసుకోవచ్చు. ఇక మనం రోజూ వంటల్లో వాడే పసుపు కూడా దగ్గు నుంచి ఉపశమనం అందేలా చేస్తుంది. పసుపులో ఉండే కర్‌క్యుమిన్ అనే సమ్మేళనం యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. అందువల్ల దగ్గు తగ్గేలా చేస్తుంది. గోరు వెచ్చని పాలలో పసుపు కలిపి తాగుతుంటే దగ్గు నుంచి ఉపశమనం లభిస్తుంది.

### తీసుకోవాల్సిన ఆహారాలు..

దగ్గు సమస్య ఉన్నవారు ఆహారం విషయంలోనూ పలు మార్పులు చేసుకుంటే త్వరగా ఉపశమనం పొందవచ్చు. అందుకు గాను వేడి సూప్‌లు లేదా ద్రవాలను తాగాల్సి ఉంటుంది. చికెన్ సూప్ లేదా వెజిటెబుల్ సూప్ ఇందుకు చక్కగా పనిచేస్తాయి. అలాగే అల్లం, వెల్లుల్లి వంటి వాటిని తీసుకోవాలి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. దగ్గు తగ్గేలా చేస్తాయి. విటమిన్ సి అధికంగా ఉండే నారింజ, నిమ్మ, పైనాపిల్, కివి, బొప్పాయి, దానిమ్మ, స్ట్రాబెర్రీలు వంటి పండ్లను తింటున్నా ఫలితం ఉంటుంది. అరటి పండ్లు కూడా దగ్గు నుంచి ఉపశమనం లభించేలా చేస్తాయి. ప్రొ బయోటిక్ ఆహారాలు కూడా ఈ సమస్య ఉన్నవారికి మేలు చేస్తాయి. ముఖ్యంగా పెరుగును తింటుంటే ఉపయోగం ఉంటుంది. ఇలా ఆయా చిట్కాలను పాటిస్తూ ఆహారాలను తీసుకుంటుంటే దగ్గు నుంచి త్వరగా బయట పడవచ్చు. శ్వాసకోశ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.

# సెలబ్రిటీలు తినే సూపర్ ఫుడ్ ఇది..



ప్రస్తుతం చాలా మందికి తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెరిగింది. ఆరోగ్యంగా ఉండడం కోసం అనేక రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. వ్యాయామం చేయడంతోపాటు పౌష్టికాహారాన్ని తీసుకునేందుకు ఆసక్తిని చూపిస్తున్నారు. అయితే మనల్ని ఆరోగ్యంగా ఉంచేందుకు అనేక రకాల పౌష్టికాహారాలు మనకు అందుబాటులో ఉన్నాయి. కానీ వాటిల్లో కొన్ని ఆహారాలు మాత్రం సూపర్ ఫుడ్‌గా పేరుగాంచాయి. సరిగ్గా కినోవా కూడా అదే కోవకు చెందుతుంది. దీన్ని ప్రపంచ వ్యాప్తంగా సూపర్‌ఫుడ్‌గా పిలుస్తున్నారు. సెలబ్రిటీలు చాలా మంది కినోవాను రోజూ తింటుంటారు. దీన్ని తింటే అనేక పోషకాలు లభిస్తాయి. ఇవి మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. వ్యాధులను నయం చేసుకునేందుకు సహాయం చేస్తాయి. కినోవాను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలని వైద్యులు, పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు.

### బరువు తగ్గేందుకు..

కినోవాలో వృక్ష సంబంధ ప్రోటీన్లు సమృద్ధిగా ఉంటాయి. మన శరీరానికి కావల్సిన 9 రకాల అమైనో ఆమ్లాలు కినోవాలో ఉంటాయి. నాన్‌వెజ్ తినని వారికి కినోవా ఉత్తమ ఆహారంగా చెప్పవచ్చు. దీన్ని తింటే ప్రోటీన్లను సమృద్ధిగా పొందవచ్చు. ఇవి శరీరానికి శక్తిని అందిస్తాయి. కండరాలు దృఢంగా, ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. నాన్‌వెజ్ అధికంగా తినేవారు కూడా కినోవాకు మారితే ప్రోటీన్లను అధికంగా పొందవచ్చు. పైగా మాంసం అధికంగా తింటే దుష్పరిణామాలు కలుగుతాయి కనుక దానికి బదులుగా కినోవాను ఆహారంలో చేర్చుకోవచ్చు. ఇక దీన్ని తింటే ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మలబద్దకం తగ్గేలా చేస్తుంది. కినోవాలో ఉండే ప్రోటీన్లు, ఫైబర్ కారణంగా దీన్ని తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది.


### షుగర్ ఉన్నవారికి..

డయాబెటిస్ ఉన్నవారికి కినోవా ఎంతో మేలు చేస్తుంది. కినోవాలో ఫైబర్ అధికంగా ఉంటుంది. పైగా దీని గ్లైసీమిక్ ఇండెక్స్ కూడా చాలా తక్కువగా ఉంటుంది. కనుక కినోవాను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవు. షుగర్ ఉన్నవారు రోజూ దీన్ని తింటుంటే ఎంతో ఫలితం ఉంటుంది. డయాబెటిస్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. కినోవాలో అనేక రకాల మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇందులో మాంగనీస్ అధికంగా ఉంటుంది. ఇది మెటబాలిజంను పెంచుతుంది. దీని వల్ల క్యాలరీలు ఖర్చయి కొవ్వు కరుగుతుంది. కినోవాలో ఉండే మెగ్నిషియం వల్ల కండరాలు ఆరోగ్యంగా ఉంటాయి. కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. నాడీ మండల వ్యవస్థ మెరుగ్గా పనిచేస్తుంది. షుగర్, బీపీ నియంత్రణలో ఉంటాయి. ఇందులో ఉండే ఐరన్ రక్తహీనతను తగ్గిస్తుంది. రక్తం తయారయ్యేలా చేస్తుంది.

### ఇలా వండుకోవచ్చు..

కినోవాలో ఉండే ఫోలేట్ గర్భిణీలకు మేలు చేస్తుంది. కినోవాలో క్వర్సెటిన్, కాంప్‌ఫెరాల్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. గ్లూటెన్ వల్ల కొందరికి అలర్జీ ఉంటుంది. కానీ కినోవాలో గ్లూటెన్ ఉండదు. కనుక గ్లూటెన్ అలర్జీలు ఉన్నవారు కూడా కినోవాను ఎలాంటి భయం లేకుండా తినవచ్చు. ఇక కినోవాను ఎలా వండుకోవాలి.. అని చాలా మందికి సందేహం ఉంటుంది. కినోవాను నేరుగా ఉప్మా మాదిరిగా లేదా అన్నం లాగా వండుకుని తినవచ్చు. కినోవాను ముందుగా నీటిలో 1 లేదా 2 గంటలపాటు నానబెడితే చక్కగా ఉడుకుతుంది. కినోవాను వండే ముందు శుభ్రంగా కడగాలి. ఒక భాగం కినోవాకు గాను రెండు భాగాల నీళ్లను ఉపయోగించాలి. కినోవాను సైడ్ డిష్‌గా లేదా ప్రధాన ఆహారంగా తినవచ్చు. దీన్ని సలాడ్స్‌తోపాటు కలిపి కూడా తినవచ్చు. ఉదయం లేదా మధ్యాహ్నం కినోవాను తినాలి. ఇలా కినోవాను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

# హైబీపీ అసలు ఎందుకు వస్తుంది..?



ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అధిక శాతం మంది హైబీపీ సమస్యతో బాధపడుతున్నారు. ఇందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. హైబీపీనే హైపర్ టెన్షన్ అని కూడా పిలుస్తారు. రక్తనాళాల గోడలపై రక్తం ఎక్కువ పీడనాన్ని కలిగిస్తుంది. దీన్నే హైబీపీ అంటారు. ఈ సమస్య ఉంటే దీర్ఘకాలంలో సైలెంట్ కిల్లర్ గా మారే అవకాశాలు ఉంటాయి. దీంతో హార్ట్ ఎటాక్ వచ్చే ముప్పు ఎక్కువగా ఉంటుంది. హైబీపీ వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. ఉప్పును అధికంగా తీసుకోవడం, కొవ్వు పదార్థాలను అధికంగా తినడం, శారీరక శ్రమ చేయకపోవడం, అధికంగా బరువు ఉండడం, మద్యం ఎక్కువగా సేవించడం, టీ లేదా కాఫీలను ఎక్కువగా తాగడం, పొగ తాగడం, ఒత్తిడి, ఆందోళన అధికంగా ఉండడం, నిద్రలేమి వంటి కారణాల వల్ల హైబీపీ వస్తుంది. కొందరికి వయస్సు మీద పడే కొద్దీ సమస్య పెరుగుతుంది. వంశ పారంపర్యంగా కూడా హైబీపీ వచ్చే అవకాశాలు ఉంటాయి. కిడ్నీ వ్యాధులు, థైరాయిడ్, డయాబెటిస్ వంటి వ్యాధులు ఉన్నవారికి కూడా హైబీపీ వచ్చే అవకాశాలు ఉంటాయి.

### లక్షణాలు..

హైబీపీ సమస్య ఉన్నవారిలో అందరిలోనూ పలు లక్షణాలు కామన్ గా కనిపిస్తాయి. సాధారణంగా బీపీ180/120 % ఉంటే దాన్ని సాధారణ బీపీ అంటారు. కానీ బీపీ చెక్ చేసినప్పుడల్లా లెవల్స్ ఇంతకన్నా ఎక్కువగా ఉంటే అప్పుడు వారిని హైబీపీ బారిన పడ్డారని నిర్ధారిస్తారు. హైబీపీ వచ్చిన వారిలో తరచూ తలనొప్పి వస్తుంటుంది. ఉదయం ఇది మరింత ఎక్కువగా ఉంటుంది. తల తిరగడం, కంటి చూపు మసకగా మారడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా అనిపించడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అలాగే కొందరిలో ముక్కు నుంచి రక్తస్రావం అవుతుంది. ఇది అత్యంత అరుదుగా సంభవిస్తుంది. ఛాతి నొప్పి, చెవులు, మెడ భాగాల్లో పొడిచినట్లు అనిపించడం, తీవ్రమైన అలసట, ఆందోళన, గుండె అసాధారణ రీతిలో కొట్టుకోవడం వంటి లక్షణాలు హైబీపీ ఉన్నవారిలో కనిపిస్తాయి. అయితే తీవ్రమైన తలనొప్పిగా ఉండి ఎంతకూ తగ్గకపోయినా, శ్వాస తీసుకోవడం మరింత ఇబ్బంది అవుతున్నా, ఛాతిలో నొప్పి బాగా వస్తున్నా ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలవాల్సి ఉంటుంది. లేదంటే ప్రాణాపాయం సంభవించే ప్రమాదం ఉంటుంది.

## మీ చర్మం ఆరోగ్యంగా ఉండడంతోపాటు ముఖ సౌందర్యం పెరగాలంటే.. రోజూ ఈ పండ్లను తినాలి..!



చర్మం మృదువుగా, తేమగా ఉండడంతోపాటు సురక్షితంగా ఉండాలని, కాంతివంతంగా మారి మెరవాలని చాలా మంది కోరుకుంటుంటారు. అందులో భాగంగానే చర్మ సంరక్షణకు అనేక మార్గాలను అనుసరిస్తుంటారు. కొందరు బ్యూటీ పార్లర్ చికిత్సలను తీసుకుంటారు. ఇంకా కొందరు ఇంట్లోనే పలు చిట్కాలను పాటిస్తుంటారు. అయితే చర్మ సౌందర్యం, సంరక్షణ కోసం ఆయా చికిత్సలను, చిట్కాలను పాటించడం సరైందే అయినప్పటికీ ఆహారం విషయంలోనూ మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది. మనం తినే ఆహారం సరిగ్గా ఉంటేనే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. చర్మ సంరక్షణకు ఆహారం కూడా చాలా ముఖ్యమైందే అన్న విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలి. ఈ క్రమంలోనే పలు రకాల పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే దాంతో చర్మాన్ని సురక్షితంగా ఉంచుకోవచ్చు. ఇక ఆ పండ్లు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

### బెర్రీలు, సిట్రస్ ఫలాలు..

స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్ప్ బెర్రీల వంటి బెర్రీ పండ్లను రోజూ తింటుంటే చర్మాన్ని సురక్షితంగా ఉంచుకోవచ్చు. ఈ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లతోపాటు విటమిన్ సి అధిక మొత్తంలో ఉంటుంది. ఇవి చర్మాన్ని దృఢంగా మార్చి యవ్వనంగా ఉండేలా చేస్తాయి. ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్ల వల్ల ఫ్రీ ర్యాడికల్స్ తొలగిపోతాయి. దీని వల్ల కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీంతో వృద్ధాప్య ఛాయలు రాకుండా అడ్డుకోవచ్చు. చర్మం మృదువుగా మారి కాంతివంతంగా ఉంటుంది. యవ్వనంగా కనిపిస్తారు. అలాగే సిట్రస్ జాతికి చెందిన నిమ్మ, నారింజ వంటి పండ్లను కూడా తింటుండాలి. ఈ పండ్లలోనూ విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తికి సహాయం చేస్తుంది. దీని వల్ల చర్మం సాగే గుణాన్ని పొందుతుంది. ముఖంపై ఉండే ముడతలు తగ్గిపోతాయి. ఈ పండ్లను తింటుంటే చర్మం కాంతివంతంగా మారుతుంది. ముఖంపై ఉండే నల్లని మచ్చలు, మొటిమలు తొలగిపోతాయి. చర్మం సురక్షితంగా ఉంటుంది.

## అల్లాన్ని నేరుగా తినలేరా..? అయితే అల్లం పాలను తయారు చేసి తాగండి.. ఎన్నో లాభాలను పొందవచ్చు..!



అల్లంను మనం నిత్యం అనేక రకాల వంటల్లో వేస్తూనే ఉంటాం. ముఖ్యంగా మసాల వంటకాల్లో అల్లాన్ని ఎక్కువగా ఉపయోగిస్తారు. అల్లంను వేయడం వల్ల వంటలకు చక్కని రుచి, వాసన వస్తాయి. ఆయుర్వేద ప్రకారం అల్లంలో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. కనుక అల్లాన్ని నేరుగా తినమని లేదా అల్లం రసం సేవించాలని వైద్యులు సూచిస్తుంటారు. అయితే అల్లం ఘాటుగా ఉంటుంది కనుక దీన్ని కొందరు నేరుగా తినలేరు. కానీ అల్లాన్ని పాలలో వేసి మరిగించి కూడా తీసుకోవచ్చు. ఇలా తీసుకున్నా కూడా ఆరోగ్యకర ప్రయోజనాలు కలుగుతాయి. అల్లం, పాలు కాంబినేషన్ చాలా శక్తివంతంగా పనిచేస్తుంది. ఈ మిశ్రమం అనేక లాభాలను అందిస్తుంది. అల్లం పాలను రోజూ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. పలు వ్యాధులు సైతం అవుతాయి.

### సీజనల్ వ్యాధులకు..

అల్లంలో శక్తివంతమైన కార్మినేటివ్ గుణాలు ఉంటాయి. అందువల్ల అల్లం పాలను సేవిస్తుంటే జీర్ణాశయ ఎంజైమ్‌లు, జీర్ణ రసాలు ఉత్పత్తి అవుతాయి. దీని వల్ల మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అజీర్తి తగ్గుతుంది. గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి జీర్ణ సమస్యల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. పొట్టలో ఉండే అసౌకర్యం తొలగిపోతుంది. అల్లంలో జింజరాల్ అనే శక్తివంతమైన బయో యాక్టివ్ సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకంగా పనిచేస్తుంది. దీని వల్ల శరీరంలోని వాపులను తగ్గించుకోవచ్చు. ముఖ్యంగా కీళ్ల నొప్పులు తగ్గుతాయి. ఒళ్లు నొప్పుల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. ఈ సీజన్‌లో చాలా మందికి దగ్గు, జలుబు, ఫ్లూ వంటి సమస్యలు వస్తుంటాయి. వాతావరణం చల్లగా ఉండడం వల్ల ఈ సమస్యలు వస్తాయి. కానీ అల్లం వల్ల ఈ సమస్యలకు చెక్ పెట్టవచ్చు. అల్లం పాలను తాగుతుంటే గొంతులో గరగర, గొంతు సమస్యలు, గొంతు నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. ముక్కు దిబ్బడ తొలగిపోతుంది. శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధులు, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది.

### గుండె ఆరోగ్యానికి..

అల్లంలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉన్న కారణంగా అల్లం పాలను సేవిస్తుంటే రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారి రోగాలు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. వికారంగా ఉండడం, వాంతికి వచ్చినట్లు అనిపించడం, ప్రయాణాల్లో వాంతులు అవడం వంటి సమస్యలు ఉన్నవారు అల్లం పాలను తాగుతుంటే వెంటనే ఉపశమనం లభిస్తుంది. ఈ పాలను తాగడం వల్ల నిద్రలేమి సైతం తగ్గిపోతుంది. పాలలో ఉండే ట్రిప్టోఫాన్ అనే అమైనో యాసిడ్ నిద్రను ప్రేరేపిస్తుంది.

# సినీ జర్నలిస్టుకి కిరణ్ అబ్బవరం కౌంటర్



ఇటీవల తెలుగు సినీ పరిశ్రమ లో జర్నలిస్టుల అడుగుతున్న కొన్ని ప్రశ్నలు వివాదాస్పదంగా మారుతున్నాయి. కొందరు సెలబ్రెటీలు ఆ ప్రశ్నలను సైలెంట్‌గా తీసుకుంటుంటే, మరికొందరు ధైర్యంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తూ, తప్పును తప్పుగా అని చెప్పడం జరుగుతోంది. ఈ పరిణామాలు సోషల్ మీడియాలో, ఫ్యాన్స్ వర్గాల్లో చర్చనీయాంశం అవుతున్నాయి.
తాజాగా ఓ ఇంటర్వ్యూలో, మంచు లక్ష్మికి డ్రెస్సింగ్ గురించి ఓ సీనియర్ జర్నలిస్టు ప్రశ్నించినప్పుడు, ఆమె తీవ్రంగా స్పందించింది. "నీకెంత ధైర్యం" అని కడిగి పారేసింది. ఈ సంఘటనతో, మంచు లక్ష్మి తనను అవమానించేలా ప్రశ్నించారని ఫిల్మ్ అసోసియేషన్ ,ఫిల్మ్ ఛాంబర్‌కి ఫిర్యాదు చేసింది. ఈ ఘటనపై ఆ సీనియర్ జర్నలిస్టు క్షమాపణ చెప్పుతూ వీడియో విడుదల చేశారు.

కానీ ఆ వివాదం సద్దుమణిగక ముందే, మరోసారి లేడీ జర్నలిస్టు తమిళ హీరో ప్రదీప్ రంగనాథన్ ని అడగకూడని ప్రశ్న అడిగి సమస్యలో చిక్కుకుంది. 'డ్యూడ్' సినిమా ప్రమోషన్లలో హైదరాబాద్‌లోని ప్రెస్ మీట్ సమయంలో, ఆ లేడీ జర్నలిస్టు ప్రదీప్‌ను ఈ విధంగా అడిగారు: 'మీరు లుక్ పరంగా హీరో మెటీరియల్ కాదు.
అడగకూడని ప్రశ్న అడిగి సమస్యలో చిక్కుకుంది
కానీ రెండు సినిమాలకే ఇంత సక్సెస్ వచ్చిందంటే అది మీ హార్డ్ వర్కా.. లేక అదృష్టమా? అని ఆమె ప్రశ్నించారు. దానికి ఏం సమాధానం చెప్పాలా ప్రదీప్ రంగనాథన్ ఆలోచిస్తుండగా పక్కనే ఉన్న శరత్‌కుమార్ మైక్ అందుకున్నారు. నేను 170 సినిమాల్లో నటించాను.

ప్రదీప్ హీరో మెటీరియల్ కాదని మీరెలా చెప్పగలరు. ఇక్కడున్న ప్రతి ఒక్కరూ హీరో మెటీరియలే. హీరో అంటే ఫలానా లక్షణాలు ఉండాలని ఏమీ లేదు. ఈ సమాజానికి మేలు చేసే ప్రతి వ్యక్తి హీరోనే' అని సమాధానం ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే ఆ మహిళా జర్నలిస్టుపై పెద్దయెత్తున ట్రోల్స్ మొదలయ్యాయి.

# ఆంధ్రా కింగ్ తాలూక టీజర్ వచ్చేసింది



టాలీవుడ్‌లో ఒక ఎనర్జిటిక్ స్టార్గా పేరొందిన రామ్ పోతినేని తాజా ప్రాజెక్ట్‌తో తన అభిమానులను ఉత్కంఠకు లోనుచేశారు. ఆయన హీరోగా, పి. మహేష్ బాబు దర్శకత్వంలో తెరకెక్కుతున్న మాస్ ఎంటర్‌టైనర్ చిత్రం 'ఆంధ్రా కింగ్ తాలూకా' పి. మహేష్ బాబు, గతంలో మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి వంటి విజయవంతమైన చిత్రాలను దర్శకుడిగా అందించిన అనుభవం ఉన్న ఆయన, ఈ కొత్త చిత్రంలో కూడా ప్రేక్షకులను ఎంటర్‌టైన్మెంట్ తో అలరించనున్నారు.

ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న మైత్రీ మూవీ మేకర్స్ ప్రముఖ నిర్మాణ సంస్థ. నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మాణ బాధ్యతలు చేపడుతున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ (%వీస్రత్రీఱ వీఱజఱవ ఝఱఏవతీం%) బ్యానర్‌లో నిర్మితమవుతున్న ఈ చిత్రం టాలీవుడ్‌లో భారీ అంచనాలు ఏర్పరుస్తోంది. సోషల్ మీడియాలో, ఫ్యాన్స్ గ్రూప్స్‌లో ఇప్పటికే రామ్ పోతినేని ఫ్యాన్స్ ఈ చిత్రానికి సంబంధించిన ప్రతి అప్డేట్ కోసం వేచి ఉన్నాయి.
ప్రముఖ నటులు ఇతర ముఖ్యపాత్రల్లో కనిపిస్తున్నారు

వివేక్-మెర్విన్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్ ను విడుదల చేశారు మేకర్స్. ఈ టీజర్ చూస్తుంటే ఈ చిత్రంలో రామ్.. ఒక సూపర్ స్టార్‌కి వీరాభిమానిగా కనిపించనున్నారు.

కన్నడ స్టార్ ఉపేంద్ర గారు పోషించిన 'ఆంధ్రా కింగ్' పాత్రకు రామ్ ఎంతటి డైహార్డ్ ఫ్యాన్ అనే అంశాన్ని టీజర్ హైలైట్ చేసింది.రామ్ పోతినేని ఎనర్జీ, మాస్ డైలాగ్స్ టీజర్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.

రామ్ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తుండగా, ఉపేంద్ర కీలక పాత్ర పోషిస్తున్నారు. రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ వంటి ప్రముఖ నటులు ఇతర ముఖ్యపాత్రల్లో కనిపిస్తున్నారు.

# కలైమామణి అవార్డ్స్ అందుకున్న సినీప్రముఖులు



తమిళనాడు ప్రభుత్వం ప్రతీ సంవత్సరం సినీ రంగంలో విశేష ప్రతిభ కనబరిచిన కళాకారులను 'కలైమామణి' పురస్కారంతో సత్కరిస్తూ వస్తోంది. ఈ అవార్డు తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వ తరఫున కళ, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో అందజేయబడుతుంది. తాజాగా 2021, 2022, 2023 సంవత్సరాలకుగాను కలైమామణి పురస్కార గ్రహీతలను ప్రకటించి, చెన్నైలోని వాణి మహల్‌లో శనివారం సాయంత్రం ఘనంగా ప్రదానోత్సవాన్ని నిర్వహించారు.

ఈ వేడుకలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కే. స్టాలిన్ , ఉపముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సినీ, సాంస్కృతిక రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. మొత్తం 90 మంది కళాకారులు వివిధ విభాగాల్లో అవార్డులు అందుకున్నారు.
నటీనటులు, దర్శకులు, నిర్మాతలు, సంగీత దర్శకులు, గాయకులు, నృత్య కళాకారులు వంటి విభిన్న విభాగాల వారు ఈ అవార్డుకు ఎంపికయ్యారు. 2021కిగాను నటనా విభాగంలో హీరోయిన్ సాయి పల్లవి రాష్ట్ర సీఎం స్టాలిన్ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. అలాగే 2023 సంవత్సరానికి ఉత్తమ నటుడిగా నటుడు కె మణికందన్ అవార్డును గెలుచుకున్నారు.

ఎస్.జె. సూర్య కూడా ఉత్తమ నటుడిగా
విక్రమ్ ప్రభు, ఎస్.జె. సూర్య కూడా ఉత్తమ నటుడిగా అవార్డును గెలుచుకున్నారు. 2021, 2022, 2023 సంవత్సరాలకు ఉత్తమ సంగీత స్వరకర్త అవార్డును అనిరుధ్ రవిచందర్ కు ప్రదానం చేశారు.
ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ చేతుల మీదుగా సంగీత స్వరకర్త అనిరుధ్ ఈ అవార్డును అందుకున్నారు.కలైమామణి అవార్డు కు దర్శకుడు ఎన్. లింగుసామి, గాయని సుజాత మోహన్ సహా వివిధ సినీ ప్రముఖులు హాజరయ్యారు. సంగీతానికి ఎం.ఎస్. సుబ్బులక్ష్మి అవార్డును గాయకుడు కె.జె. యేసుదాస్‌కు ప్రదానం చేశారు. దాదాపు మూడేళ్లకు గానూ మొత్తం 90 మందికి ఈ పురస్కారాలను అందజేశారు.

# ఒకే నెలలో మూడు సినిమాలతో కృతిశెట్టి



టాలీవుడ్‌లో తొలి సినిమాతోనే సంచలనం సృష్టించి ప్రేక్షకుల మదిలో చిరస్థాయిగా నిలిచిన నటి కృతి శెట్టి కి గుర్తింపు తెచ్చిన చిత్రం 'ఉప్పెన'. ఈ సినిమాతో బుచ్చిబాబు సానా దర్శకత్వం వహించగా, హీరోగా పంజా వైష్ణవ్ తేజ్ నటించాడు. ఆ సినిమా విడుదలైన వెంటనే కృతి శెట్టి స్టార్ హీరోయిన్స్ సరసన నిలిచిపోయింది. ఆమె సహజమైన నటన, అమాయకమైన లుక్, అందమైన ఎక్స్‌ప్రెషన్స్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఉప్పెన సినిమాలో 'బేబమ్మ'గా ఆమె చేసిన పాత్ర ఇప్పటికీ అభిమానులకు గుర్తుండేలా చేసింది.కృతిశెట్టి ఆ తర్వాత శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకుంది. కానీ ఆ తర్వాత చేసిన సినిమాలు మాత్రం కృతిశెట్టికి నిరాశే మిగల్చాయని చెప్పాలి.కృతిశెట్టి హీరోయిన్‌గా నటించిన కస్టడీ, మనమే, ది వారియర్, మాచెర్ల నియోజకవర్గం సినిమాలు బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టాయి.
తమిళంలో తన లకును పరీక్షించుకోవాలనుకున్నకృతి ఈ వరుస ఫెయిల్యూర్స్ టాలీవుడ్ లో కృతిశెట్టి ప్రయాణంపై ప్రభావం చూపించాయి. అయితే ఇక చేసేదేమీ లేక తమిళంలో తన లకును పరీక్షించుకోవాలనుకున్న కృతి శెట్టి ( అక్కడ మూడు సినిమాలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. పాపులర్ యాక్టర్లతో సినిమాలు చేసి.. షూటింగ్స్ పూర్తి చేసినా పలు కారణాల వల్ల ఆలస్యమవుతూ వచ్చాయి.తీవ్ర నిరాశలో ఉండిపోయిన కృతిశెట్టి అభిమానుల కోసం వరుసగా ఆ సినిమాలు విడుదలకు రెడీ అయ్యాయి.మూడు సినిమాలు ఒకేసారి ఒకే నెలలో విడుదలకు ముస్తాబవుతున్నాయి. ఈ మూడు ప్రాజెక్టులు కూడా డిసెంబర్ నెలలోనే రిలీజ్ కాబోతుండటం విశేషం.కృతిశెట్టి కార్తీ తో కలిసి నటిస్తున్న వా వాథియార్, ప్రదీప్ రంగనాథన్ లవ్ ఇన్సూరెన్స్, రవిమోహన్ సినిమాలు డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. మరి చాలా కాలంగా సరైన బ్రేక్ ఎదురుచూస్తున్న కృతిశెట్టికి ఈ డిసెంబర్ అయినా కలిసి రావాలని కోరుకుంటున్నారు అభిమానులు, ఫాలోవర్స్.

# తమిళనాడులో బాలయ్యకి ఫ్యాన్స్ ఉన్నారు: ప్రదీప్




నందమూరి బాలకృష్ణ తెరపై కనిపిస్తే ఆ థియేటర్ మొత్తం ఎలక్ట్రిక్ ఎనర్జీతో నిండిపోతుంది. డైలాగ్ డెలివరీ, యాక్షన్ సీక్వెన్స్, మాస్ ఎంట్రీ ఇవన్నీ కలిసి బాలయ్య సినిమాలే ఒక ఫెస్టివల్‌లా మారుతాయి. విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు (గారి వారసుడిగా బాలయ్య సినిమా రంగ ప్రవేశం చేసినప్పుడు చాలామంది 'నెపోటిజం' అనే ముద్ర వేసినా, ఆయన తన ప్రతిభతో దానిని చెరిపేశారు. బాలయ్య తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నాడు..

బాలకృష్ణ సినిమా వస్తుందంటే థియేటర్ల దగ్గర సందడి మామూలుగా ఉండదు. ఇండస్ట్రీలో పది లేదం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. ఎన్నోసార్లు బాలకృష్ణ పని అయిపోయిందని కామెంట్లు చేసిన వారికి తన సినిమాలతోనే సమాధానం చెప్పారాయన. ఇటీవల కాలంలో అఖండ, వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి,

ఢాకు మహరాజ్ చిత్రాలతో వరుస విజయాలు అందుకుని తన రేంజ్ మరింత పెంచుకున్నారు.65 ఏళ్ల వయసులోనే చిన్న పిల్లాడిలా ఆయన చేసే అల్లరి, ఆ ఎనర్జీ చూస్తే ఎవరైనా అవాక్కవ్వాల్సిందే.భాషలకు అతీతంగా కొన్ని కోట్ల మందిని అభిమానులుగా మార్చుకున్న నందమూరి బాలకృష్ణ ఇతర ఇండస్ట్రీలకు చెందిన హీరోలు సైతం ఎంతో అభిమానిస్తారు.
ఈ చిత్రం దీపావళి కానుకగా ఈ నెల 17న థియేటర్లలోకి
తాజాగా లవ్‌టుడే, డ్రాగన్ చిత్రాలతో తెలుగువాళ్లకి కూడా దగ్గరైన కోలీవుడ్ యంగ్ హీరో ప్రదీప్ రంగనాథన్ బాలకృష్ణ మీద చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. ప్రదీప్ రంగనాథ్, మమితా బైజు జంటగా కీర్తీశ్వరన్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం దీపావళి కానుకగా ఈ నెల 17న థియేటర్లలోకి రానుంది. ఈ సినిమాకి సంబంధించి తెలుగులోనూ భారీగా ప్రమోషన్లు చేస్తున్నారు.

ఈ నేపథ్యంలోనే ప్రదీప్ రంగనాథన్ ఓ వెబ్ మీడియాకి ఇచ్చిన ఇంటర్వ్యూలో బాలకృష్ణపై తన అభిమానాన్ని చాటుకున్నాడు.'నేను బాలయ్య గారిని ఒకసారి తప్పకుండా కలవాలనుకుంటున్నాను. ఆయనలా నేను ఫోన్ ఫ్లిప్ చేయాలనుకుంటున్నాను.

ఆయన ముందు అలా చేయడం నాకొక స్పెషల్ ఎక్స్‌పీరియన్స్ అవుతుంది. బాలయ్య గారు చేసే యాక్షన్ సీన్స్, ఆ స్టైల్ షాట్స్, ఫైట్స్ అన్నీ ప్రత్యేకంగా ఉంటాయి. ఆయన సిగ్నేచర్ మూవ్స్ అన్నీ క్లాసిక్. 'అఖండ 2'లో శూలం తిప్పుతూ ఆయన చేసిన ఫైట్ చూసి షాకయ్యా.

సింహ స్వరం ఆయన ఒక్కరికే సొంతం
ఆ పవర్, పంచ్ డైలాగ్స్ మరెవరికీ సాధ్యం కాదు. ఆయన్ని ఏ హీరో కాపీ కొట్టలేరు. స్క్రీన్ మీద రాజసం, సింహ స్వరం ఆయన ఒక్కరికే సొంతం. ఆయన్ని చూస్తుంటేనే ప్రత్యేకమైన ఫీలింగ్ వస్తుంది. ఈ మధ్యకాలంలో నేను విన్న పాటల్లో 'జై బాలయ్య' సాంగ్ బాగా నచ్చింది.

అందులో ఆయన బాల్‌తో ఆడుకోవడం, షర్ట్ ఫ్లిప్ చేయడం భలేగా అనిపిస్తుంటుంది. ఇవన్నీ బాలకృష్ణ గారు తప్ప ఇంకెవరూ చేయలేరు. తమిళనాడు లో ఆయనకు భారీ క్రేజ్ ఉంది. ఆయన చేసే ఫైట్స్‌కి ఎంతోమంది ఫ్యాన్స్ ఉన్నారు' అని చెప్పుకొచ్చాడు ప్రదీప్ రంగనాథన్

## తెలుసు కదా సినిమా గురించి శ్రీనిధి శెట్టి
# ఆసక్తికర వ్యాఖ్యలు



కేజీఎఫ్ సినిమా తో హీరోయిన్‌గా వెండితెరపై మెరిసి, ఒక్క సినిమాతోనే దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న నటి శ్రీనిధి శెట్టి ఇప్పుడు మరోసారి తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. కన్నడ బ్యూటీ అయిన ఆమెకు "కేజీఎఫ్" విజయంతో గణనీయమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఏర్పడింది. యష్ సరసన చేసిన ఆ సినిమా ఆమెకు స్టార్‌డమ్ తెచ్చిపెట్టింది.
ఆ తరువాత కొంత గ్యాప్ తీసుకుని, కథ ఎంపికలో జాగ్రత్తగా వ్యవహరిస్తున్న శ్రీనిధి, ఇప్పుడు సిద్ధు జొన్నలగడ్డ తో కలిసి నటించిన 'తెలుసు కదా' సినిమా తో తిరిగి ప్రేక్షకులను పలకరించబోతుంది.ఈ మూవీ అక్టోబర్ 17న ప్రేక్షకుల ముందుకురానుంది.
ప్రతీ ఒక్కరూ ఎంజాయ్ చేస్తారని
ఈ సినిమా గురించి ఆసక్తికర విషయాలు షేర్ చేసుకుంది శ్రీనిధిశెట్టి. చిట్ చాట్ సెషన్‌లో శ్రీనిధి శెట్టి మాట్లాడుతూ.. 'కేజీఎఫ్, హిట్ 3 లాంటి వయొలెన్స్, రక్తపాతం చుట్టూ తిరిగే సినిమాల తర్వాత సున్నిత భావోద్వేగాలతో సాగే సినిమా ఇది. ఈ మూవీ నాకు ఉత్తేజాన్ని కలిగించే మార్పులాంటిది. ఈ చిత్రాన్ని ప్రతీ ఒక్కరూ ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నానంది.

తెలుసు కదా ప్రేమ, ఎమోషన్, నవ్వులు, అందమైన పాటలతో సాగే కమర్షియల్ సినిమా. ఈ సినిమా చూసిన తర్వాత మూవీ లవర్స్ ఒక అందమైన రొమాంటిక్ డ్రామాను చూసినట్లు ఫీల్ అవుతారంది శ్రీనిధి.సినిమాకు పనిచేయడం గురించి మాట్లాడుతూ.. నాకు డైరెక్టర్ నీరజ కోన, సిద్ధు, రాశీ ఖన్నాతో కలిసి నటించే అద్భుతమైన సమయం దొరికింది. నీరజ కోన చాలా సపోర్ట్‌గా నిలిచే వ్యక్తి.

ప్రేక్షకులు ఖచ్చితంగా సిద్ధు పాత్రతో ప్రేమలో పడిపోతారు. అతడికి ప్రతీ విభాగంలో అద్భుతమైన ప్రావీణ్యం ఉంది. రాశీఖన్నా చాలా క్రమశిక్షణతో ఉండే వ్యక్తి అని చెప్పుకొచ్చింది.పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి పనిచేయడం గొప్పగా భావిస్తున్నానంది. సినిమాల పట్ల ఎంతో ప్యాషన్ ఉన్న నిర్మాతలతో కలిసి పని చేయడం అదృష్టంగా భావిస్తున్నానంది శ్రీనిధిశెట్టి.

# కల్లుగీత కార్మికులకు ఎక్స్గ్రేషియా వెంటనే ఇవ్వాలి

**కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి.**
**ఎకేజీ కేవీస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగౌని,జిల్లా అధ్యక్షులు యమగాని**
**కేజీ కేవీస్ 5వ, మండల మహాసభకు ముఖ్యఅతిథిగా చిలువేరు సమ్మయ్య గౌడ్**
**గీత కార్మికులకు మోటార్ సైకిల్,సేఫ్టీ మోకులను వెంటనే అందజేయాలి సమ్మయ్య గౌడ్ చిలువేరు**





**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 12/అక్షరం న్యూస్ :-**
ప్రభుత్వం కల్లుగీత కార్మికులకుఇచ్చిన మాటను నిల బెట్టుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం మానుకోట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యమగాని వెంకన్న గౌని వెంకన్న,సమ్మయ్య గౌడ్ లు అన్నారు.మండల కేంద్రంలోని హరిహర గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన కేజీ కేవీస్ 5వ,మండల మహాసభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన మాటను నిల బెట్టుకోవాలని, గీత కార్మికులకు రావలసిన ఎక్స్ గ్రేషియా 20 లక్షలు,ప్రభుత్వం ఇచ్చిన హామీలు కూడా నెరవేర్చాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న ఎక్స్గ్రేషియా నిధులను వెంటనే అందేలా చూడాలని,గీత కార్మికులకు మోటార్ సైకిల్ లను,సేఫ్టీ మోకులను వెంటనే అందజేయాలని అన్నారు.కల్లుగీత కార్మిక సంఘం మొదటి నుండి కార్మిక సంఘం చేసిన పోరాటాలను ప్రతి ఒక్క గౌడ బిడ్డ గుర్తుపెట్టుకుని ఏమాత్రం తగ్గకుండా అదే స్ఫూర్తిని తర్వాత తరానికి అందించాలని,రాష్ట్రవ్యాప్తంగా లక్షలలో ఉన్న గౌడ బిడ్డలు వారి యొక్క సత్తా చాటుకునే రోజులు వచ్చాయని ప్రతి ఒక బిడ్డ కలిసికట్టుగా కల్లుగీత కార్మిక సంఘం ఐక్యతను ప్రభుత్వానికి చాటి చెప్పేలా చూడాలని ఉన్నారు. కేజీకేవీస్ కు రాష్ట్రస్థాయిలో గుర్తింపు ఉన్నప్పటికీ దానిని బలోపేతం చేయడానికి నా యొక్క సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని, అదేవిధంగా మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీలో రాష్ట్రస్థాయిలో గుర్తింపు వచ్చేలా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి ముందుంటానని, ప్రతి గౌడ కుటుంబానికి ఒక కొడుకులా ముందుండిఅన్ని విధాలుగా అండగా నిలబడి కాపాడుకుంటానని అన్నారు.సమావేశం అనంతరం కేసముద్రం మండల కేజీ కేవీస్ నూతన కమిటీని ప్రకటించారు. అధ్యక్షులు గా బబ్బురి ఉప్పలయ్య, ఉపాధ్యక్షులు మేడి వెంకటేశ్వర్లు,వంగ సంపత్,కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు,సహాయ కార్యదర్శి జోగు రవీందర్, సభ్యులుగా కదిర సోమయ్య,బుర్ర వెంకన్న,రాంపల్లి వెంకన్న,చిర్లగోని సాయిలు,గడ్డం ప్రభాకర్,గోపగాని వీరన్న,బొమ్మగాని ఎల్లయ్య,సోషల్ మీడియా కన్వీనర్ ముంజాల కుమారస్వామి,కోకన్వీనర్ మేంచు వంశీ లను ప్రకటించారు.

# పట్టుదలతోటే పదవులు ఎమ్మెల్యే



**ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 12(అక్షరం న్యూస్)**
పట్టుదల తోటే పదవులు సాధించవచ్చని పవన్ కుమార్ నిరూపించుకున్నాడని దీనికి నిదర్శనం ఈ ఎంపీఓ పదవి అని ఎమ్మెల్యే అన్నారుఈ సందర్భంగాఓదెల మండలం పిట్టల ఎల్లయ్యపల్లె గ్రామానికి చెందిన పిట్టల పవన్ కుమార్ గ్రూప్ 2 లో ఎంపీ ఓ పోస్టు సాధించిన సందర్భంగా పిట్టల పవన్ కుమార్ ను ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు శాలువతో సన్మానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా
ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టుదలతో కష్టపడి చదివిన గ్రూప్ 2 పరీక్ష రాసి ఎంపీ ఓ పదవి పొందిన పిట్టల పవన్ కుమార్ మరియు తల్లిదండ్రులైన పిట్టల సాగర్ పద్మ లకు ప్రత్యేక అభినందనలు అని అన్నారు పట్టుదల ఉంటే పదవులు సాధించవచ్చని దీనికి నిదర్శనం పిట్టల పవన్ కుమార్ అని అన్నారు మంచి ఉద్యోగం సంపాదించి నిబద్ధతతో పనిచేస్తూ అందరి మన్నలను పొంది ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు అదేవిధంగా అ కుటుంబం మొదటి నుండి రాజకీయంగా ఎంతో ఎదిగి గ్రామ ప్రజలకు అదేవిధంగా మండల ప్రజలకు అశేష సేవలు అందించారని ఈ తరుణంలో పవన్ కుమార్ పెదనాన్న అయినా పిట్టల రవికుమార్ గత 25 సంవత్సరాలుగా రాజకీయ లో ఉంటూ ఉప సర్పంచ్ సర్పంచ్ వైస్ ఎంపీపీ ప్రజలకు అనేక సేవలు చేశారని ఆ రాజకీయానికి తగ్గట్టు గా కుటుంబం నుంచి ఎంపీ ఓ గా ఉద్యోగం రావడం చాలా సంతోషమని పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామాన్ని రాష్ట్రంలోని మంచి పేరు తెచ్చిన పవన్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఓదెల ఎక్స్ వైస్ ఎంపీపీ పిట్టల రవికుమార్ నాయకులు కందుల రమేష్ యాదగిరి సమ్మయ్య వేల్పుల కృష్ణస్వామి పిట్టల సాగర్ ఓదెల మాజీ ఎంపిటిసి బోడగుంట శంకర్ తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి



**సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజాపంథా అభ్యర్థులను గెలిపించండి**
**లిసిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్**
జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ గోదావరిఖని లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కమిటీ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా అభ్యర్థులు తమ సత్తా చాటి ప్రజల సమస్యల పరిష్కారమే ఎజెండాగా పనిచేయాలని లిసిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారులి .పాలక పార్టీలు డబ్బు ,కులం ,మతం ప్రాధిపదికన ఎన్నికలలో పోటీ చేయాలని చూస్తున్నాయని వాటిని ఎదుర్కోవాలంటే ప్రజల సమస్యలే ప్రధానంగా ఎంచుకొని మాస్ లైన్ ముందుకు వెళ్లాలని కోరారు .పార్టీ ప్రతిష్టను కాపాడుతూ పార్టీ ఔన్నత్యాన్ని రక్షించుకోవాల్సిన అవసరం కార్యకర్తలపై ఉందన్నారు .పదవులపై వ్యామోహం కాకుండా ప్రజలకు సేవ చేయాలని లక్ష్యంతో ముందుకు వెళితే ప్రజల మద్దతు ఉంటుందన్నారు .ఎన్నికల్లో ప్రధానంగా ప్రజల సమస్యలను ఎజెండాగా పేర్కొంటూ ముందుగా వెళ్లాలని కోరారు .రానున్న ఎన్నికల్లో మాస్ లైన్ ప్రధాన పాత్ర పోషించాలని జూపాక శ్రీనివాస్ కోరారు గ్రామపంచాయతీలకి పాలక పార్టీలు నిధులు విధులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడం వలన గ్రామ ప్రజలు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.స్థానిక సంస్థలకు సకాలంలో ఎన్నికలు నిర్వహించకపోవడం వలన ప్రజా పరిపాలన మందగించిందన్నారు .ఫలితంగా గ్రామీణ ప్రజలు అనేక అవస్థలు గురయ్యారని తెలిపారు .గత పాలకుల నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా రేవంత్ రెడ్డిని గెలిపిస్తే అతను సైతం ప్రజా సంక్షేమాన్ని విస్మరించారని దుయ్యబట్టారు .కులం మతం వర్గం డబ్బు వ్యామోహాలకు దూరంగా మాస్ లైన్ కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసి ప్రజల మద్దతును కూడగట్టుకోవాలని కోరారు .పార్టీ పటిష్టతకు భంగం కలిగించకుండా నీతి నిజాయితీగా ప్రజల్లో నిలబడాలని తెలిపారు .మాస్ లైన్ పార్టీ కార్యకర్తలను గెలిపించాలని జూపాక శ్రీనివాస్ అన్నారు అంతర్గాం మండలంలో మాస్ లైన్ ప్రజాపంథా కు ప్రత్యేక స్థానం ఉందని అన్నారు ప్రజా సమస్యలపై ఉద్యమించడంలోమాస్ లైన్ ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉందన్నారు .రిజర్వేషన్లు ఏ విధంగా ఉన్నప్పటికీ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు

# ఫిర్జాదిగూడమున్సిపల్‌జి కమిషనర్ కు అభినందనల వెల్లువ..



**జనగామ జిల్లా/రఘునాధపల్లి/( అక్షరం న్యూస్)అక్టోబరు 12:**
జనగామ జిల్లా రఘునాధపల్లి మండల కేంద్రానికి చెందిన కొయ్యడ ప్రభాకర్-లక్ష్మి దంపతుల కుమారుడు ఉదయ్ కుమార్ సింగరేణిలో పర్సనల్ మేనేజర్ గా పని చేస్తునే గ్రూపు-1 ఫలితాల్లో 332 ర్యాంకు సాధించి మున్సిపల్ కమీషనర్ గా ఎంపికయిన విషయం విదితమే.. ఇటీవల హైదరాబాద్ లోని పిర్జాదిగూడ మున్సిపల్ కమీషనర్ గా ఉదయ్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆదివారం మొదటిసారిగా మండలంలోని నిడిగొండ సీఎస్ఆర్ వెంచర్ లో ని వారి స్వగృహానికి వచ్చిన ఉదయ్ కుమార్ ను వివిధ శాఖలకు చెందిన అధికారులు అభినందించడంతో పాటు శాలువాలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో కరీంనగక్ ఎన్పిడిసిఎల్ డిఈ కె.ఉపేందర్, వరంగల్ ఎంజీఎం డాక్టర్ సిన్నపల్లి విజయ్ కుమార్, ఇరిగేషన్ ఎఇ కాత లక్ష్మణ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కొయ్యడ మల్లేష్, రంగు శ్రీనివాస్, దున్నపోతుల రాజు, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సి,పి,ఆర్ పై అవగాహన




**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) అక్టోబర్ 12. అక్షరం న్యూస్.**
సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ కరీంనగర్ వారిచే సిపిఆర్ పై అవగాహన సదస్సు ఆధివారం రోజు నిర్వహించారు.ఈ సంధర్భంగా డాక్టర్ అనీష్ పబ్బ, ఆకస్మికంగా గుండెపోటు వచ్చినప్పుడు సి.పి.ఆర్. చేసి ప్రాణాలు కాపాడటం పై శిక్షణ ఇచ్చారు. గుండెపోటు నివారణ, ముందు జాగ్రత్తలు, ఆహార అల వాట్లు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఐల రమేష్, మంద శ్రీనివాస్ గౌడ్, గౌరవ అధ్యక్షులు అమీర్ శెట్టి రాజలింగం, సభ్యులు చొప్పరి సుమన్,కామని శ్రీకాంత్, ఎలిగేటి రమేష్, ఎలగందుల మల్లేశం, కందుకూరి కుమార్, కొలిపాక రవీందర్, ఉల్లంగుల శ్రీనివాస్, కొమురవెల్లి భాస్కర్, కందుకూరి ప్రకాశ్, రాజేంద్రప్రసాద్, జాన్వీ శ్రీనివాస్, నిట్టూరి శ్రీనివాస్,ఎల్లయ్య, దూడ లింగమూర్తి, సిరిపురం రమేష్,రామచంద్రం, కొమురయ్య, వెంకటేశం, విజయ్, ప్రశాంత్, సుధాకర్, పరుశురాం, అమీర్ శెట్టి తిరుపతి, రమణ,రామకృష్ణ, రాజు, రాకేష్, సంతోష్ , శ్రీనివాస్,వెంకటేష్ వాకర్ సభ్యులు, మెడికవర్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి మోక్ష,పూజశ్రీను ఆశీర్వదించిన ఎమ్మెల్యే.



**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 12/అక్షరం న్యూస్**
:-కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో బడి తండాకు చెందిన బానోతు ప్రియాంక - వీరన్న కుమార్తె చిఎం మోక్ష,పూజశ్రీ ల కర్ణ వేదన కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,మండల నాయకులు,పట్టణ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మారుజోడు రాంబాబు



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ )అక్టోబర్ 12 :**
మండలంలోని రామరాయని బంగ్లా గ్రామానికి చెందిన పుప్పాల రాంబాయి(76) ఆదివారం మృతిచెందగా ఆమె మృతదేహానికి జనగామ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు పూలమాలవేసి నివాళులు అర్పించి, ఆ కుటుంబాన్ని ఓదార్చికుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు, ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ రఘునాథపల్లి మండల అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, జిల్లా యువజన నాయకులు శ్రావణ్ కుమార్, రామారాయని బంగ్లా గ్రామ మాజీ సర్పంచ్ బక్క యాదగిరి తదితరులు ఉన్నారు.

## పర్యావరణం కాపాడడం అందరి బాధ్యత ఎస్సై



**ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 12(అక్షరం న్యూస్)**

పర్యావరణాన్ని రక్షిస్తూ దుర్గా దేవి నవరాత్రులు ఉత్సవాల సందర్భంగా ఆదర్శంగా నిలిచిన పలువురు దుర్గాదేవి ఉత్సవ కమిటీ సభ్యులను సన్మానం చేసి జ్ఞాపకాలను అందించిన ఎస్సై దీకొండ రమేష్ఈ సందర్భంగాఓదెల గ్రామంలో దేవి నవరాత్రుల సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో ఎలాంటి ప్లాస్టిక్ వాడకుండా కార్యక్రమాలు నిర్వహించినందుకు సదా ఆశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు ఆరుగురికి జ్ఞాపికలను స్థానిక ఎస్సై దికొండ రమేష్ చేతుల మీదుగా అందించారు ఈ సందర్భంగా ఎస్సై దీకొండ రమేష్ ఈ కార్యక్రమానికి సహకారం అందించిన సురక్ష హాస్పిటల్ డాక్టర్ తిరుపతి జమ్మికుంట కు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు అదేవిధంగా పర్యావరణ పరిరక్షణ భాగంగా సదా ఆశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మెరుగు భీష్మ చారి నీ అభినందించారు ఈ సందర్భంగా ఎస్సై దికొండ రమేష్ మాట్లాడుతూ ఆరు దేవీ నవరాత్రుల మండపాలలో, పర్యావరణ హితంగా అన్నదాన కార్యక్రమాలో పర్యావరణ హితం కోరి ప్లాస్టిక్ కవర్లు,గ్లాసులు, బాటిల్స్, ప్లాస్టిక్ కోటెడ్ విస్తార్లు లేకుండా,పచ్చని అరటి ఆకులు ,స్టీలు గ్లాసులు,ప్లేట్లు వాడడం పర్యావరణాన్ని కాపాడారని ఆహారపదార్థాల వాడకంలో ప్లాస్టిక్ సంబంధించినవి వినయోగించడం వలన,మనుషులకు క్యాన్సర్ వ్యాధి రావడం ఆలాగే మూగజీవాలు సైతం తినడం వల్ల అర్ధాంతర మరణాలకు అనారోగ్యాలకు కారణమవుతున్నాయని అన్నారు అందుకోసమే ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారుకార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ క్యాతం మల్లేశం మేర్గు సారంగం. కొంద్ర వేణు ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు బైరి.వినోద్ జీడి.నవీన్ రామంచ అనిల్.రామకృష్ణ తో పాటు తదితరులు పాల్గొన్నారు

## గోదావరిఖనిలో ఆర్ఎస్ఎస్ పదసంచలనం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా గోదావరిఖనిలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పద సంచలనం చేశారు. ఆదివారం సాయంత్రం గోదావరిఖని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల నుంచి ర్యాలీ నిర్వహించారు గోదావరిఖని చౌరస్తా మీదుగా వివిధ వీధుల్లో సంచరిస్తూ చివరికి గోదావరిఖని మార్కండేయ కాలనీ మీదుగా మళ్లీ ప్రభుత్వ కళాశాలకు చేరుకున్నారు. చౌరస్తా వద్ద బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో మహిళలు పూల తో స్వాగతం పలికారు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు సాంప్రదాయ దుస్తులు ధరించి బ్యాండ్ మేళం తో ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీని చూడడానికి గోదావరిఖని వీధుల్లో ప్రజలు బారులు తీరారు. ఈ కార్యక్రమాన్ని ఆర్ఎస్ఎస్ ప్రతినిధి రామ్మూర్తి గౌడ్ నిర్వహించగా వందలాది మంది స్వయం సేవకులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక ఉట్టిపడేలా" భక్తులకు అనుగుణంగా రాజన్న ఆలయ అభివృద్ధి పనులు

**-అందరి సలహాలు సూచనలు తీసుకుంటాం**

**-రాజన్న ఆలయం మూసి ఉండదు నిత్య పూజలు కొనసాగుతాయి**

**-వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ అక్టోబర్ 12 (అక్షరం న్యూస్):**

వేములవాడ రాజన్న భక్తులకు ఆధ్యాత్మిక ఉట్టిపడేలా విశ్వాసాలు, మనోభావాలకు అనుగుణంగా రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణ పనులు చేపడుతామని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనుల అభివృద్ధిపై ఆలయ ఆవరణలోని చైర్మెన్ గెస్ట్ హౌస్ లో ప్రభుత్వ విప్ మాట్లాడుతూ శృంగేరి పీఠాధిపతి విధుశేఖర భారతి, వాస్తు, పండితులు, అర్చకులు పట్టణ ప్రముఖుల సలహాలు, సూచనల మేరకు ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి రాజన్న ఆలయ అభివృద్ధికి శ్రీకారం చుట్టారని తెలిపారు.150 కోట్ల రూపాయలతో ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు మొదలు అయ్యాయని వివరించారు. 47 కోట్లతో ప్రధాన రహదారి విస్తరణ పనులు ఇటీవల ప్రారంభించామని స్పష్టం చేశారు.రాజన్న భక్తులకు సులభంగా వేగంగా దర్శనం, వసతి కల్పించాలని ఉద్దేశంతో ఆలయ అభివృద్ధి, విస్తరణ నేపథ్యంలో భీమేశ్వరాలయంలో మొక్కులు, ఇతర పూజలు చేసుకునేందుకు రూ. 3. కోట్ల 48 లక్షలతో ఏర్పాట్లు చేశామని తెలిపారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి నిత్యం ఉదయం నుంచి రాత్రి వరకు యధావిధిగా అన్ని పూజలు, అభిషేకాలు కొనసాగుతాయని అన్నారు. రాజన్న ఆలయంలో అభివృద్ధి పనులు భారీ యంత్రాలతో పనులు జరిగే క్రమంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భక్తుల భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ప్రత్యామ్నాయంగా భీమేశ్వర ఆలయంలో దర్శనాలు ఏర్పాటు చేశామని తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధి, విస్తరణ అనేది భక్తుల ఎజెండా అని పేర్కొన్నారు. భక్తుల కోసం ఎవరు ఎలాంటి సూచనలు చేసిన తప్పకుండా గౌరవిస్తామని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం చేస్తున్న పనులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, ఆలయ ఈఓ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఈటల రాజేందర్ ను విమర్శించే స్థాయి నీది కాదు కౌశిక్ రెడ్డి ఖబర్దార్

### ఓట్లేయకపోతే మా కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకుంటానని ప్రజలను బ్లాక్ మెయిల్ చేసి గెలిచిన వ్యక్తివి నువ్వు. ఈటల జోలికి వస్తే ఊరుకునేది లేదు.

### -బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు



**కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 12/అక్షరం న్యూస్:**

బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఎంపీ రాజేందర్ ను విమర్శించే స్థాయి పాడి కౌశిక్ రెడ్డి కి లేదని ఈటల రాజేందర్ జోలికి వస్తే ఊరుకునేది లేదని,ఈటల పేరు వింటేనే కౌశిక్ రెడ్డి వెన్నులో వణుకు పుడుతుందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు అన్నారు. ఆదివారం రోజున జమ్మికుంట లోని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీజేపీ నాయకులు ఎర్రబెల్లి సంపత్ రావు, మాడ గౌతమ్ రెడ్డి,శీలం.శ్రీనివాస్, బండి కళాధర్ లు మాట్లాడుతూ హుజురాబాద్ శాసనసభ్యులు కౌశిక్ రెడ్డి మాటిమాటికి ఈటల రాజేందర్ పైన అవాకులు చేవాకులు మాట్లాడడాన్ని బిజెపి నాయకులు ఖండించారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి బీసీలను మోసం చేయడాన్ని ఈటల రాజేందర్ పత్రిక ముఖంగా ఎండ గట్టారని, రాజ్యాంగ బద్ధంగా నిలువ నటువంటి రిజర్వేషన్లు ఇచ్చి బీసీ ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నారని దీనిపైన బీసీలందరూ జాగ్రత్తగా ఉండాలని, తొందరపడి ఎన్నికల్లో పూర్తిచేసే వ్యక్తులు ఎవరు కూడా డబ్బులు ఖర్చు పెట్టకూడదని, ఈటల రాజేందర్ ముందే చెప్పారని, దీనితో యావత్ తెలంగాణ వ్యాప్తంగా అన్ని పార్టీల నుండి పోటీ చేసే ఆశావాహులు ఈటల రాజేందర్ ఇచ్చిన పిలుపుకు హర్షం వ్యక్తం చేశారని బిజెపి నాయకులు గుర్తు చేశారు. కోర్టు తీర్పు అనంతరం హుజరాబాద్ లో ఈటల రాజేందర్ ప్రెస్ మీట్ పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని తప్పు పట్టారని గుర్తు చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాదారణ ఉన్నటువంటి బిజెపి వ్యక్తులకు టికెట్లు ఇచ్చి గెలిపించుకుంటామని ఇటల రాజేందర్ చెప్పారని, కానీ ఎలాంటి సంబంధంలేని కౌశిక్ రెడ్డి ఈ సందర్భంగా ఈటల రాజేందర్ హుజరాబాద్, మల్కాజ్గిరి ప్రజలను మోసం చేస్తున్నాడని,అతని రాజకీయ జీవితం అయిపోయిందని కౌశిక్ రెడ్డి మాట్లాడడం దుర్మార్గమని బిజెపి నాయకులు అన్నారు. మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడుగా ఉన్నప్పటికీ హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు ఏ ఆపద వచ్చిన నేనున్నానని భరోసా ఇచ్చి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకునే వ్యక్తి ఈటల రాజేందర్ అని బిజెపి నాయకులు కితాబిచ్చారు.. కౌశిక్ రెడ్డికి దమ్ముంటే ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు ఏం చేశాడో చెప్పాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఇక్కడ ఎమ్మెల్యేగా లేనప్పటికీ ఈటల రాజేందర్ కౌశిక్ రెడ్డి కంటే ఎక్కువ హుజురాబాద్ ప్రజలకు సర్వీస్ చేస్తున్నాడని, దీనిపైన చర్చకు కౌశిక్ రెడ్డి సిద్ధమా అని వారు సవాల్ విసిరారు. 20 సంవత్సరాలుగా హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలను ఈటల రాజేందర్ కంటికి రెప్పలాగా కాపాడుకున్నాడని, కానీ నువ్వు గెలిచిన తర్వాత కనీసం హుజురాబాద్ ప్రజల బాగోగులు పట్టించుకున్న పాపాన పోలేదని వారు ఆరోపించారు. ఈటల రాజేందర్ పైన ఆరోపణలు చేస్తే గొప్ప నాయకుడిని అవుతాను అనుకుంటున్నావు కానీ హుజురాబాద్ ప్రజలు నిన్ను అసహ్యించుకుంటున్నారనే విషయం నీకు తెలవకపోవడం బాధాకరమని అన్నారు. కుటుంబంతో సహా చస్తామని చెప్పి ఎమోషనల్ బ్లాక్ మెయిల్ చేసి హుజురాబాద్ ప్రజలను మోసం చేసి గెలిచిన నీకు ఈటల రాజేందర్ ను విమర్శించే అర్హత లేదని తెలిపారు. ఈటల రాజేందర్ ను విమర్శించడం అంటే ఆకాశం మీద ఉమ్ము వేసినట్టే ఉంటుందని బిజెపి నాయకులు చురకంటించారు. గత 20 సంవత్సరాలుగా టిఆర్ఎస్ లో ఉన్నప్పుడు ఈటల రాజేందర్ స్థానిక సంస్థ ఎన్నికల్లో టికెట్లు ఇచ్చారని, ఆ విషయం నీ పక్కనున్న నాయకులను అడిగి తెలుసుకోవాలని కౌశిక్ రెడ్డికి సూచించారు. నీవు చిల్లర గాడివి, టికెట్లు అమ్ముకునే బ్లాక్మేలర్ అని చెప్పి నీ పట్ల నీ అధినాయకత్వానికి నమ్మకం లేదు కనుకనే నీకు టికెట్లు ఇచ్చే పరిస్థితి లేదు అని తెలిసి మాట్లాడుతున్నావని బిజెపి నాయకులు ఘాటుగా వాక్యానించారు. హుజురాబాద్ ప్రజల సమస్యల పరిష్కారం కోసం, హుజురాబాద్ అభివృద్ధి కోసం పనిచేయవలసిన నీవు వాటిని గాలికి వదిలేసి రీల్స్ చేసుకుంటూ కాలయాపన చేస్తున్నావని, బిజెపి నాయకులు మండిపడ్డారు. ఇలాంటి చిల్లర వేషాలు వేసే నీకు ఈటల రాజేందర్ గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని, మరొసారి ఈటల రాజేందర్ గురించి అవాకులు చవాకులు మాట్లాడితే ఖబర్దార్ అని బిజెపి నాయకులు హెచ్చరించారు. రాబోయే రోజుల్లో హుజురాబాద్ నియోజకవర్గం లో నిన్ను తరిమికొట్టే రోజులు వస్తాయని బిజెపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, బిజెపి హుజురాబాద్ నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతంరెడ్డి, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్, బిజెపి నాయకులు బండి కళాధర్, బిజెపి జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్, బిజెపి నాయకులు మాసాడి ముత్యం రావు, పల్లె వెంకట్ రెడ్డి, పెద్ది మల్లారెడ్డి, జీడి మల్లేష్, సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, నల్ల సుమన్, కంకణాల రమారెడ్డి, ఉడుగుల మహేందర్, భరత్, గాదె మహేష్, కొమ్ము అశోక్, కొత్త శ్రీనివాస్, ఎనగంటి శ్రీనివాస్, కోరే రవీందర్, రాచపల్లి వెంకటేష్, ఇజ్జగిరి సంపత్, సుంకరి శ్రీరామ్ రెడ్డి, పల్లపు రవి, పుప్పాల రాములు, మోడెం రాజు, గండికోట సమ్మయ్య, ఉడుగుల మహేందర్, గాలేటి సురేందర్ రెడ్డి, మౌటం వెంకటేష్, బొబ్బల విజయా రెడ్డి, బాపూరావు, రవిచందర్ రెడ్డి, గండికోట సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి బియ్యం వితరణ చేసిన మాజీ కౌన్సిలర్ కల్లూరి రాజు



**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ అక్టోబర్ 12 (అక్షరం న్యూస్)**

సిరిసిల్ల పట్టణం 36 వ వార్డు వెంకంపేటకు చెందిన నిరుపేద కుటుంబంలోని చిచ్చుల సత్తవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా 36 వ వార్డు కు చెందిన మాజీ కౌన్సిలర్ కల్లూరి రాజు 50 కిలోల బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులకు ఇచ్చి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేష్, కొక్కుల నర్సయ్య, కోడూరి మల్లేశం, గోక లక్ష్మిరాజం, చిచ్చుల శ్రీనివాస్, జగిత్యాల దేవయ్య, చిచ్చుల రాజు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బరిలో మాజీ ఎమ్మెల్యే మంద సాయిలు కుమారుడు మంద రమేష్

**జనగామ జిల్లా /రఘునాథపల్లి /(అక్షరం న్యూస్) సెప్టెంబర్ 12 :**



స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ని రఘునాథపల్లి మండలం ఖిలాషాపురం గ్రామానికి చెందిన మంద రమేష్ ఆదివారం స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలో ఎస్ కన్వెషన్ లో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆశీస్సులతో, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీశ్ చందర్ రెడ్డిల ప్రోత్సాహంతో ఏఐసిసి అబ్జర్వర్ దెబాసిస్ పట్నాయక్, షాద్ నగర్ ఎమ్మెల్యే శంకరయ్య, ఆవేజ్ శ్రీకాంత్ యాదవ్ లకు జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి కోసం దరఖాస్తు చేసుకున్నారుమంద రమేష్ తండ్రి మంద సాయిలు ఎమ్మెల్యేగా (1957-1972)వరకు పరకాల శాసనసభ్యులుగా ఎన్నికై సేవలు అందించారు, గతంలోమంద రమేష్ కాంగ్రెస్ పార్టీలో దాదాపు 33 సంవత్సరాల నుండి ఎన్ఎస్ యుఐ యూత్ కాంగ్రెస్, మండల కాంగ్రెస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ పదవులు చేపట్టారు,ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన మంద రమేష్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలని ఆయన కోరారు

# కేబినెట్ లో సీఎం ఉద్యమకారుల సమస్య చర్చించాలి -ఐలయ్య యాదవ్

**ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 12(అక్షరం న్యూస్)**



ఈనెల 16న జరిగే కేబినెట్ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ప్రస్తావన తీసుకొచ్చి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఓదెల మండలంలోని కొలనూరు గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఉద్యమకారులకు న్యాయం చేస్తానని చెప్పిన సీఎం యనమల రేవంత్ రెడ్డి ఇప్పటివరకు ఉసేత్తకపోవడం బాధాకరమని ఈనెల 16న జరిగే కేబినెట్ సమావేశంలో ఉద్యమకారుల ప్రస్తావన తీసుకొచ్చి సమస్యలు పరిష్కరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు ఉద్యమకార్ల సమస్యలు పరిష్కరిస్తే తప్పకుండాహైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఉద్యమకారుల మద్దతు నిలుస్తుందని ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం రాష్ట్ర నాయకులు సీమ శీనన్న నాయకత్వంలో తెలంగాణలో ఉన్న ప్రతి ఉద్యమకారులు పని చేస్తారని అన్నారు ఈనెల 16న కేబినెట్ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారుల ప్రస్తావన తేవాలని రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఉద్యమకారులకు న్యాయం చేస్తానని అన్నారని జిల్లా కేంద్రంలో 250 గజాల ఇంటి స్థలం తో పాటు నెలకు 25000 పెన్షన్ మీద చర్చిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యమకారులను నిర్లక్ష్యం చేస్తే ఎమ్మెల్యేలను ఎంపీల ను ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించిన చరిత్ర ఉద్యమకారులదని అన్నారు అది గుర్తుంచి ఉద్యమకారులకు ఆత్మబంధువుగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు వెంటనే ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అన్నారు ఈ కార్యక్రమంలో కందుల అశోక్ పటేల్ కరక మోహన్ రెడ్డి కర్ర లక్ష్మారెడ్డి వేల్పుల కుమార్ యాదవ్ జంగ కొమురయ్య ఆసరి కొమురయ్య కన్నపురం రాజిరెడ్డి కనుకుంట్ల కనకయ్య బండారి చంద్రయ్య బండి ప్రభాకర్ మేకల సమ్మయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు

## ట్రంప్‌తో విభేదాలు.. ఆ పోస్టులు చాలాదూరం వెళ్లాయంటూ మస్క్ పశ్చాత్తాపం



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మధ్య విభేదాలు నెలకొన్న విషయం తెలిసిందే. నిన్నమొన్నటి వరకూ చెట్టాపట్టాలేసుకుని తిరిగిన వీరిద్దరూ ఇప్పుడు సామాజిక మాధ్యమాల వేదికగా మాటల యుద్ధానికి దిగుతున్నారు. ఒకరిపై ఒకరు తీవ్ర స్థాయిలో విమర్శలు చేసుకుంటున్నారు. ట్రంప్‌తో విభేదాలపై బిలియనీర్ తాజాగా స్పందించారు. ఈ మేరకు పశ్చాత్తాపం వ్యక్తం చేశారు. గతవారం అధ్యక్షుడు ట్రంప్ గురించి తాను చేసిన కొన్ని పోస్టులు చాలా దూరం వెళ్లాయన్నారు. అందుకు తాను చింతిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఎక్స్‌లో మస్క్ ఓ పోస్టు పెట్టారు. 'గత వారం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురించి నేను చేసిన పోస్టులు చాలా దూరం వెళ్లాయి. అందుకు నేను చింతిస్తున్నాను' అంటూ అందులో పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. కాగా, ఇటీవలే ట్రంప్ యంత్రాంగం తెచ్చిన 'బిగ్ బ్యూటీఫుల్ బిల్లు'ను మస్క్ వ్యతిరేకించడంతోనే ఇద్దరి మధ్య విభేదాలు తలెత్తాయి. ఈ బిల్లు విషయంలో ట్రంప్‌పై మస్క్ నేరుగానే విమర్శలు గుప్పించారు. ట్రంప్‌ను అభిశంసించి, ఆ స్థానంలో ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌ను అధ్యక్షుడిగా చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా సెక్స్ కుంభకోణంలో నిందితుడైన జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో ట్రంప్‌నకు సంబంధాలున్నాయని, ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ట్రంప్ పేరుందని, అందుకే దానిని ఆయన బయటపెట్టడం లేదంటూ సంచలన ఆరోపణలు చేశారు. గ్ బ్యూటిఫుల్ బిల్ వ్యవహారంలో మస్క్ తీరుతో తాను విసిగిపోయానంటూ ట్రంప్ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. అంతేకాదు, 'మా బడ్జెట్‌లో నిధులను, బిలియన్ల కొద్దీ డాలర్లను ఆదా చేయాలంటే సులభమైన మార్గం ఎలాన్ మస్క్‌కు ఇచ్చిన ప్రభుత్వ సబ్సిడీలను, కాంట్రాక్టులను రద్దు చేయడమే' అంటూ ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు. ట్రంప్ ప్రకటనతో టెస్లా షేర్లు 14.3 శాతం నష్టపోయి, 150 బిలియన్ డాలర్ల సంపద ఆవిరైంది. ఒకే రోజు ఇంత గరిష్ట స్థాయిలో నష్టపోవడం టెస్లా చరిత్రలో ఇదే ప్రథమం. ఇది జరిగిన కొద్ది సేపటికి ట్రంప్‌ను అధ్యక్ష పదవి నుంచి అభిశంసించాలంటూ మస్క్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు.

మస్క్ పార్టీ 'ద అమెరికా పార్టీ'?అమెరికా అధ్యక్షుడు ట్రంప్, టెస్లా అధినేత మస్క్ మధ్య తీవ్ర విభేదాలు చోటుచేసుకుని మిత్రులిద్దరూ శత్రువులుగా మారిన క్రమంలో మస్క్ కొత్త పార్టీకి శ్రీకారం చుడతారనే ప్రచారం జరుగుతున్నది. ఇదే విషయాన్ని మస్క్ 'ద అమెరికా పార్టీ' అనే పార్టీ ఏర్పాటు గురించి ఎక్స్‌లో సూచనప్రాయంగా వెల్లడించారు. దీనిపై ఆయన ఇప్పటికే సామాజిక మాధ్యమంలో అభిప్రాయ సేకరణ కూడా జరిపారు. దీంతో ఈ మిలియనీర్ కొత్త పార్టీ పెట్టడం ఖాయమన్న ప్రచారం జోరుగా సాగుతున్నది.

## 24 గంటల ముందే టికెట్ కన్ఫమేషన్.. వెయిటింగ్ లిస్టు ప్యాసింజెర్లకు రైల్వేశాఖ గుడ్ న్యూస్



న్యూఢిల్లీ: రైలు ప్రయాణికులకు రిజర్వేషన్ టికెట్ కన్ఫర్మేషన్ ఇప్పుడు రైలు బయలుదేరడానికి కేవలం నాలుగు గంటల ముందే తెలుస్తోంది. అయితే వెయిటింగ్ లిస్టులో ఉన్న ప్రయాణికులకు తమ టికెట్ కన్ఫర్మేషన్ గురించి రైలు బయలుదేరడానికి 24 గంటల ముందే లిస్టును తయారు చేసే ప్రక్రియపై రైల్వేశాఖ(%=ఖఅశ్రీఖఎం%) ట్రయల్స్ నిర్వహిస్తున్నది. దీనిపై రైల్వే మంత్రిత్వశాఖ బుధవారం ప్రకటన చేసింది. పైలెట్ పద్ధతిలో ఈ ప్రాజెక్టును చేపడుతున్నట్లు అధికారులు చెప్పారు. ఒకవేళ ప్రయాణికుల నుంచి పాజిటివ్ స్పందన వస్తే, అప్పుడు ఈ విధానాన్ని అమలు చేసే అవకాశం ఉంటుందని రైల్వేశాఖ ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. 24 గంటల ముందే చార్ట్ ప్రిపరేషన్‌పై పైలెట్ ప్రాజెక్టును బికనీర్ డివిజన్‌లో చేపడుతున్నారు. ప్రస్తుతం 4 గంటల ముందు చార్ట్ ప్రిపరేషన్ జరుగుతున్నా.. ఆ సమయానికి 24 గంటలకు పెంచనున్నట్లు తెలస్తోంది. రైల్వే బోర్డు ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిసిటీ శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దిలీప్ కుమార్ దీనిపై మాట్లాడారు. వెయిటింగ్ లిస్టు కేటగిరీలో ఉన్న ప్రయాణికులు తమ ప్రయాణం గురించి ఆందోళన చెందుతున్నారని, వాళ్లను దృష్టిలో పెట్టుకుని 24 గంటల ముందే టికెట్ కన్ఫర్మేషన్ చేస్తున్నట్లు చెప్పారు. ఒకవేళ టికెట్ కన్ఫర్మ్ అయితే, ఆ ప్యాసింజెర్ టికెట్‌ను రద్దు చేస్తే అప్పుడు అతను ఎక్కువ అమౌంట్ కోల్పోయే ప్రమాదం ఉంది. క్యాన్సలేషన్ పాలసీ ప్రకారం రైలు బయలుదేరడానికి 12 నుంచి 48 గంటల మధ్య కన్ఫర్మ్ టికెట్‌ను రద్దు చేస్తే, అప్పుడు టికెట్ అమౌంట్‌పై 25 శాతం మాత్రమే వెనక్కి ఇచ్చేస్తారు.


## ఆ రక్తపు మరకలు రాజా రఘువంశీవే.. ఫోరెన్సిక్ రిపోర్టులో వెల్లడి




రాజా రఘువంశీ హత్య కేసులో దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది. మేఘాలయ పోలీసులు కేసులో ప్రధాన నిందితురాలిగా రాజా రఘువంశీ భార్య సోనమ్‌ను ఉత్తరప్రదేశ్ నుంచి, రఘువంశీపై దాడిచేసి హతమార్చిన కిరాయి హంతకులను మధ్యప్రదేశ్ నుంచి ట్రాన్సిట్ రిమాండ్‌పై షిల్లాంగ్‌కు తీసుకొచ్చి సదార్ పోలీస్ స్టేషన్‌లో విచారిస్తున్నారు. ఘటనా ప్రాంతంలో రక్తపు మరకలతో దొరికిన షర్టును, కత్తిని, రెయిన్ కోటును స్వాధీనం చేసుకున్న పోలీసులు పరీక్షల ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. ఈ పరీక్షల్లో షర్ట్‌పై ఉన్న రక్తపు మరకలు రాజా రఘువంశీవేనని తేలింది. రెయిన్ కోర్టుపైన, కత్తిపైన ఉన్న రక్తపు మరకలను పరీక్షించాల్సి ఉంది. రక్తపు మరకలు ఉన్న షర్ట్ నిందితుల్లో ఒకడైన ఆకాశ్‌దిగా పోలీసులు గుర్తించారు. హత్య సమయంలో ఆకాశ్ షర్ట్‌పై రక్తపు మరకలు పడటంతో అక్కడే తీసేశాడని, ఆ తర్వాత సోనమ్ తన రెయిన్‌కోట్‌ను ఆకాశ్‌కు ఇచ్చిందని, ఘటనా ప్రాంతం నుంచి ఆరు కిలోమీటర్ల దూరం వెళ్లిన తర్వాత ఆకాశ్ రెయిన్‌కోట్‌ను తీసేసి వేరే దుస్తులు ధరించాడని పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. అదేవిధంగా నిందితుల్లో ఒకడైన ఆనంద్ అరెస్ట్ సమయంలో ధరించిన షర్ట్‌పై కూడా రక్తపు మరకలు ఉన్నాయని, ఆ షర్ట్‌ను కూడా పరీక్షలకు పంపామని, రిపోర్టు రావాల్సి ఉందని పోలీసులు తెలిపారు. కాగా, మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్‌కు చెందిన రాజా రఘువంశీ, సోనమ్ రఘువంశీ మే 11న వివాహం చేసుకున్నారు. మే 20న మేఘాలయకు హనీమూన్‌కు వెళ్లారు. ఈ క్రమంలో మే 23 నుంచి ఆ జంట ఆచూకీ లేకుండా పోయింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులకు జూన్ 2న ఉత్తర కాసీ కొండల్లోని లోతైన లోయలో రాజా రఘువంశీ మృతదేహం కనిపించింది. మిస్సింగ్ కేసును హత్య కేసుగా మార్చి దర్యాప్తు చేస్తున్న పోలీసులు నిందితుల నుంచి పలు వివరాలు రాబడుతున్నారు.

# కుంభమేళాలో తొక్కిసలాట జరగలేదా.. యోగి రాజీనామా చేశారా..?

### : బెంగళూరు ఘటనపై ఖర్గే





ఆర్‌సీబీ విజయోత్సవ కార్యక్రమంలో జరిగిన తొక్కిసలాట ఘటన యావత్తు దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. గత బుధవారం చిన్నస్వామి స్టేడియం వెలుపల జరిగిన ఈ తొక్కిసలాటలో 11 మంది మరణించగా.. అనేక మంది గాయపడ్డారు. ఈ ఘటన నేపథ్యంలో అధికార కాంగ్రెస్‌పై బీజేపీ నేతలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఈ ఘటన చోటు చేసుకుందంటూ ఆరోపిస్తున్నారు. ఈ మేరకు ఘటనకు బాధ్యత వహిస్తూ.. సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, హోంమంత్రి జి పరమేశ్వర రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తొక్కిసలాట ఘటనపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తాజాగా స్పందించారు. ఇది కేవలం ప్రమాదమేనని, ఉద్దేశపూర్వకంగా జరిగింది కాదని పేర్కొన్నారు. ఇంతకు ముందు ఇలాంటి ఘటనలు అనేకం చోటుచేసుకున్నాయని చెప్పారు. 'కుంభమేళా సమయంలో జరిగిన తొక్కిసలాటకు ఎవరైనా రాజీనామా చేశారా..? అక్కడ లక్షలాది మంది పుణ్య స్నానాలు చేశారు. మృతదేహాలు తేలడం చూశాం. అంతేకాదు, కొవిడ్ సమయంలో కూడా చాలా మంది మరణించారు. వీటికి బాధ్యత వహిస్తూ యోగి (యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌ను ఉద్దేశిస్తూ) రాజీనామా చేశారా..?' అని ఖర్గే ప్రశ్నించారు. ఘటన ఉద్దేశపూర్వకంగా జరిగి ఉంటే చర్యలు తీసుకుంటామన్నారు. కానీ ఇది ప్రమాదవశాత్తూ జరిగిందని, ఈ ఘటనపై తమ నాయకులు ఇప్పటికే క్షమాపణలు కూడా చెప్పారని ఖర్గే చెప్పుకొచ్చారు. కాగా, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా ఇటీవలే ఇదే తరహా వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. 'ఇలాంటి ఘటనలు చాలా జరిగాయి. ఇంతకంటే దారుణమైనవి చోటుచేసుకున్నాయి. కుంభమేళాలోనూ తొక్కిసలాట జరిగింది. 50-60 మంది చనిపోయారు.

నేను ఘటనను సమర్థించడం లేదు. జరిగిందంతే' అని మీడియా సమావేశంలో వ్యాఖ్యానించారు. కాగా, పద్దెనిమిదేండ్ల నిరీక్షణ తర్వాత ఐపీఎల్ టైటిల్‌ని గెలుచుకున్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) జట్టును సత్కరించేందుకు కాంగ్రెస్ సారథ్యంలోని కర్ణాటక ప్రభుత్వం గత బుధవారం నగరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వెలుపల తొక్కిసలాట జరిగి 11 మంది మరణించగా, సుమారు 50 మంది గాయపడ్డారు. ఈ ఘటనకు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరే కారణమని, ముందు జాగత్తగా తగిన ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ ఆరోపించింది.

# 3వేలు దాటిన యూపీఐ చెల్లింపులపై ఛార్జీలు..?



పస్తుతం ఎక్కడ చూసినా ఆన్‌లైన్ చెల్లింపులే జరుగుతున్నాయి. చిన్న మొత్తం నుంచి పెద్ద మొత్తంలో యూపీఐ ద్వారానే లావాదేవీలు జరుపుతున్నారు. గూగుల్‌పే, ఫోన్ పే, పేటీఎం తదితర యాప్స్ సహాయంతో డిజిటల్ పేమెంట్స్ చేస్తున్నారు. టీ దుకాణంలో రూ.10 పెట్టి ఛాయ్ తాగినా సరే యూపీఐ చేసేస్తున్నారు. ప్రస్తుతం భారతదేశంలో ప్రభుత్వం యూపీఐ డిజిటల్ చెల్లింపులను పూర్తిగా ఉచితంగా అందిస్తోంది. అయితే, త్వరలోనే యూపీఐ లావాదేవీలపై మర్చెంట్ ఛార్జీల)ను యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ చెల్లింపులపై మర్చంట్ డిస్కౌంట్ రేటు)ను తిరిగి ప్రవేశపెట్టే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. మర్చంట్ టర్నోవర్ కంటే ట్రాన్సాక్షన్ విలువ ఆధారంగానే ఛార్జీలను వసూలు చేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిసింది. రూ.3 వేల కంటే ఎక్కువ ఉన్న అన్ని యూపీఐ చెల్లింపులపై ఈ ఛార్జీలను విధించే అవకాశం ఉందని తెలుస్తోంది. చిన్న మొత్తాలపై మాత్రం ఎలాంటి ఫీజులు ఉండవని సమాచారం. ప్రస్తుతం ఈ ప్రతిపాదన ప్రధానమంత్రి కార్యాలయం, ఆర్థిక వ్యవహారాల శాఖ, ఆర్థిక సేవల విభాగం ఉన్నతాధికారుల మధ్య చర్చల దశలో ఉన్నట్లు సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంటోంది. దేశవ్యాప్తంగా డిజిటల్ చెల్లింపుల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు యూపీఐ, రూపే లావాదేవీలపై అన్ని రకాల ఎండీఆర్ ఛార్జీలను ప్రభుత్వం 2022లో రద్దు చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ ఛార్జీలను తిరిగి తీసుకురావడం వల్ల యూజర్లపై నేరుగా ఎలాంటి ప్రభావం ఉండబోదని తెలుస్తోంది. ఎందుకంటే ఈ లావేదేవీల కోసం యూజర్ల నుంచి ఎలాంటి ఛార్జీలు వసూలు చేయబోరు. కాకపోతే దీనివల్ల వ్యాపారులు మళ్లీ నగదు చలామణికి మొగ్గు చూపే అవకాశాలున్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రికార్డుస్థాయికి యూపీఐ లావాదేవీలు.. యూపీఐ.. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా దీనిని అభివృద్ధి చేసింది. డిజిటల్ పేమెంట్స్‌లో యూపీఐ సరికొత్త విప్లవం సృష్టించిందని చెప్పొచ్చు. ఇక ఈ ఏడాది యూపీఐ లావాదేవీలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. మే నెలలో రూ.25.14 లక్షల కోట్ల లావాదేవీలు జరిగినట్లు ఎన్‌పీసీఐ వెల్లడించింది. అంతక్రితం నెలలో జరిగిన రూ.23.94 లక్షల కోట్ల లావాదేవీలతో పోలిస్తే ఐదు శాతం అధికమయ్యాయని తెలిపింది. సంఖ్యాపరంగా చూస్తే 1,867.7 కోట్ల లావాదేవీలు జరిపారు. అలాగే ఏప్రిల్ నెలలో ఇది 1,789.3 కోట్ల లావాదేవీలు జరిగాయి. క్రితం ఏడాది ఇదే నెలలో జరిగిన రూ.20.44 లక్షల కోట్ల యూపీఐ లావాదేవీలతో పోలిస్తే మాత్రం 23 శాతం వార్షిక వృద్ధి నమోదైందని పేర్కొంది.

# దేశంలో 7,121కి పెరిగిన క్రియాశీల కేసులు.. 24 గంటల్లో ఆరుగురు మృతి



దేశంలో మరోసారి కరోనా వైరస్ కలకలం సృష్టిస్తోంది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు నమోదవుతున్నాయి. ఇక నిన్న ఒక్కరోజే 300కిపైగా కొత్త కేసులు వెలుగు చూశాయి. దీంతో దేశంలో క్రియాశీల కేసుల సంఖ్య 7 వేలు దాటింది.

కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం.... మంగళవారం ఉదయం 8 గంటల నుంచి బుధవారం ఉదయం 8 గంటల వరకూ 306 మందికి పాజిటివ్‌గా తేలింది. కేరళలో అత్యధికంగా నిన్న ఒక్కరోజే 170 కేసులు బయటపడ్డాయి. ఆ తర్వాత గుజరాత్‌లో 114 కేసులు వెలుగు చూశాయి. తాజా కేసులతో కలిపి దేశంలో మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 7,121కు పెరిగింది. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకూ 8,573 మంది మహమ్మారిబారి నుంచి కోలుకున్నారు. 24 గంటల్లో ఆరు మరణాలు సంభవించాయి. మహారాష్ట్రలో ఒకరు, కర్ణాటకలో ఇద్దరు, కేరళలో ముగ్గురు కొవిడ్ కారణంగా ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఈ ఏడాది ఇప్పటి వరకూ కరోనా కారణంగా మరణించిన వారి సంఖ్య 74కి ఎగబాకింది. రాష్ట్రాల వారీగా కొవిడ్ కేసులు ఇలా.. కేరళ రాష్ట్రంలో అత్యధికంగా 2,223 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. ఆ తర్వాత గుజరాత్ (1,223), ఢిల్లీ (757), పశ్చిమ బెంగాల్ (747), మహారాష్ట్ర (615), కర్ణాటక (459), ఉత్తరప్రదేశ్ (229), తమిళనాడు (204), రాజస్థాన్ (138), హర్యాణా (125), ఆంధ్రప్రదేశ్ (72), మధ్యప్రదేశ్ (65), ఛత్తీస్‌గఢ్ (48), బీహార్ (47), ఒడిశా (41), సిక్కిం (33), పంజాబ్ (33), తెలంగాణ (11), జార?ండ్ (10), పుదుచ్చేరి (10), జమ్ము కశ్మీర్‌లో తొమ్మిది, అస్సాం, గోవా రాష్ట్రాల్లో ఆరు చొప్పున, ఛండీగఢ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో మూడు చొప్పున, హిమాచల్ ప్రదేశ్‌లో రెండు కేసులు, మణిపూర్, త్రిపుర రాష్ట్రాల్లో ఒక్కో కేసు యాక్టివ్‌గా ఉంది.




# బ్యాంకుల్లో నగదు కొరత పెరుగుతోంది..!
# రుణాలతో పోలిస్తే తగ్గుతున్న డిపాజిట్లు..!

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%=దీ×%) రెండుసార్లు వడ్డీ రేట్లను 0.50 శాతం తగ్గించింది. ఆ తర్వాత నుంచి బ్యాంకులు డిపాజిట్ రంగంలో సమస్యలను ఎదుర్కొంటున్నాయి. 2024-25 బ్యాంకుల ఆర్థిక ఫలితాల ప్రకారం.. రుణాలతో పోలిస్తే డిపాజిట్లు బాగా తగ్గుముఖం పట్టాయి. ప్రస్తుతం బ్యాంకుల వద్ద పుష్కలంగా నగదు ఉన్నది. కాబట్టి ఈ కొరతతో ఎలాంటి సమస్య లేదు. కానీ, భవిష్యత్తులో బ్యాంకులు నగదు కొరతను ఎదుర్కొనే అవకాశం ఉన్నది.డిపాజిట్లు, రుణాల మధ్య అంతరం చాలా కాలంగా రూ.45-50 లక్షల కోట్ల వద్ద స్థిరంగా ఉందని ఆర్‌బీఐ డేటా పేర్కొంటున్నది. ఏప్రిల్ 18తో ముగిసిన పక్షం రోజుల్లో డిపాజిట్లు మొత్తం డిపాజిట్లు రూ.228.60 లక్షల కోట్లు కాగా.. రుణాలు రూ.181.86 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఏప్రిల్ 4న ఇది వరుసగా డిపాజిట్లు రూ.231.14 లక్షల కోట్లు ఉండగా.. రుణాలు రూ.184 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. మార్చి 21తో ముగిసిన పక్షం రోజుల్లో డిపాజిట్లు రూ.225.74 లక్షల కోట్లు ఉండగా.. రుణాలు రూ.182.43 లక్షల కోట్లుగా ఉన్నాయి.జనవరి 24తో ముగిసిన పక్షం రోజుల్లో డిపాజిట్లు 221.28 లక్షల కోట్లు కాగా.. రుణాలు 178.74 లక్షల కోట్లుగా ఉన్నాయి. జనవరి 10 నాటికి డిపాజిట్లు 221.50 లక్షల కోట్లు ఉండగా.. రుణాలు 178 లక్షల కోట్లుగా ఉన్నాయి. గతేడాది డిసెంబర్ 27తో ముగిసిన పక్షం రోజుల్లో డిపాజిట్లు 220.63 లక్షల కోట్లు కాగా.. రుణాలు 177.42 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఇక డిసెంబర్ నుంచి ఆర్‌బీఐ బ్యాంకుల్లో 8.57 లక్షల కోట్లు అందుబాటులో ఉంచింది.ఇక బ్యాంకుల వారీగా రుణాల పెరుగుదల, డిపాజిట్లను పరిశీలిస్తే.. ఎస్‌బీఐలో డిపాజిట్లు 9.47శాతం.. రుణాలు 12.03శాతం పెరిగాయి. కెనరా బ్యాంకులో డిపాజిట్లు 11శాతం.. రుణాలు 11.74శాతంగా ఉన్నాయి. బ్యాంక్ ఆఫ్ బరోడాలో డిపాజిట్లు 10.30శాతం, రుణాలు 12.80శాతం.. యూకో బ్యాంక్‌లో రుణాలు 11.56శాతం, రుణాలు 17.72శాతం.. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్‌లో డిపాజిట్లు 9.11శాతం, రుణాలు 14.15శాతంగా ఉన్నాయి. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రలో రుణాలు 13.44శాతం, రుణాలు 17.76శాతం, ఇండియన్ బ్యాంక్‌లో డిపాజిట్లు 7శాతం, రుణాలు 10శాతం, సెంట్రల్ బ్యాంక్‌లో డిపాజిట్లు 7.19శాతం, రుణాలు 15.24శాతం, బ్యాంక్ ఆఫ్ ఇండియా 10.56శాతం, రుణాలు 13.74శాతంగా ఉన్నాయి.

# బిజినెస్

## దేశీయ సూచీలకు భారీ నష్టాలు .. 640 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్




అమెరికా అప్పులపై అంతర్జాతీయంగా ఆందోళన నెలకొనడం, బాండ్ ఈల్డ్స్ పెరగడం వంటి కారణాలతో అంతర్జాతీయ మార్కెట్లు నష్టాల బాట పట్టాయి. ఆ ప్రభావం దేశీయ సూచీల మీద కూడా బలంగా పడింది. దీంతో బుధవారం భారీగా లాభపడిన సూచీలు గురువారం నష్టాలను మూటగట్టుకున్నాయి. మరోవైపు విదేశీ మదుపర్లు అమ్మకాలకు దిగడం కూడా నెగిటివ్‌గా మారుతోంది. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ నష్టాలను మూటగట్టుకున్నాయి.బుధవారం ముగింపు ( 81, 596)తో పోల్చుకుంటే గురువారం ఉదయం దాదాపు 200 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా నష్టాల్లోనే కదలాడింది. ఒక దశలో 100 పాయింట్లకు పైగా నష్టపోయి 80, 489 వద్ద ఇంట్రాడే కనిష్టానికి చేరుకుంది. అయితే చివర్లో కాస్తంత కొనుగోళ్ల మద్దతు దొరకడంతో కోలుకుంది. చివరకు 644 పాయింట్ల నష్టంతో 80, 951వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. 203 పాయింట్ల నష్టంతో 24, 609 వద్ద రోజును ముగించింది. సెన్సెక్స్‌లో సోలార్ ఇండస్ట్రీస్, పీబీ ఫిన్‌టెక్, ఆస్ట్రాల్ లిమిటెడ్, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు లాభాల్లో ముగిశాయి. కోల్గేట్, పిరామిల్ ఎంటర్‌ప్రైజెస్, బీఎస్‌ఈ లిమిటెడ్, డిక్సన్ టెక్నాలజీస్ షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 294 పాయింట్ల నష్టంతో రోజును ముగించింది. బ్యాంక్ నిఫ్టీ 133 పాయింట్లు కోల్పోయింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 86గా ఉంది.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## పిల్లలకు ప్లాస్టిక్ సీసాతో పాలు పడుతున్నారా..? వెంటనే ఆపకపోతే తీవ్ర సమస్యలు తప్పవని నిపుణుల హెచ్చరిక..!



సాధారణంగా ఇంట్లో పిల్లలకు పాలు తాగించేందుకు ప్లాస్టిక్ బాటిల్స్‌ను వాడుతుంటారు. వాటితో నష్టాలుంటాయని తెలిసినా.. చాలామంది ప్లాస్టిక్ బాటిల్స్‌ని వాడుతున్నారు. మహిళలు బాటిల్స్ వేడి నీటితో కడుతూ మళ్లీ మళ్లీ వాడుతూ వస్తుంటారు. అయితే, ఇలా ప్లాస్టిక్ బాటిల్స్‌ని వాడడం వల్ల చిన్నారులకు హాని కలుగుతుందని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. ప్లాస్టిక్ బాటిళ్ల వాడకం పిల్లల ఆరోగ్యానికి ఏమాత్రం మంచిది కాదని ఆరోగ్య నిపుణులు చాలాకాలంగా చెబుతూ వస్తున్నారు. అయినా చాలామంది ఈ సూచనను పెడచెవిన పెడుతున్నారు. ఈ సీసాల వాడకంతో శరీరంలో మైక్రోప్లాస్టిక్ పరిమాణం పెరగడంతో పాటు దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదం పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు. ఇటీవల నిర్వహించిన అధ్యయనంలో ఆరోగ్య నిపుణులు పిల్లల్లో ఐక్యూ స్థాయిని ప్రభావితం చేస్తున్నట్లుగా గుర్తించారు. బాటిల్‌ను క్రమం తప్పకుండా.. సరిగా శుభ్రం చేయకపోతే ఆరోగ్యాన్ని సైతం ప్రభావిస్తుం చేస్తుందని.. పిల్లలో ఇన్ఫెక్షన్స్ వచ్చే ప్రమాదం ఉందని.. అలాగే పలు రకాలుగా ఆరోగ్యానికి హాని కలిగిస్తుందని తెలిపారు. స్వీడన్‌లోని కార్ల్‌స్టాడ్ విశ్వవిద్యాలయంలోని పబ్లిక్ హెల్త్ సెన్సెస్ ప్రొఫెసర్ గుస్టాఫ్ బోర్న్‌హాగ్ మాట్లాడుతూ.. ప్లాస్టిక్ వస్తువులు తయారు చేసేందుకు ఉపయోగించే బిస్ఫెనాల్ ఎఫ్ అనే రసాయనం శరీరంలో అనేక మార్పులు కారణమవుతుందన్నారు. పిల్లల్లో మానసిక సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తుందని చెప్పారు. ఈ రసాయనాలు నాడీ సంబంధిత అభివృద్ధికి ముఖ్యమైన జన్యువులలో మార్పులకు కారణమవుతాయని అధ్యయనాలు గుర్తించాయి. పిండం దశలో రసాయనం బారినపడడం వల్ల ఏడు సంవత్సరాల వయసులోనే పిల్లల ఐక్యూ స్థాయి తగ్గుతుందని తేలింది. ప్రొఫెసర్ కార్ల్ గుస్టాఫ్ మాట్లాడుతూ.. ప్లాస్టిక్ బాటిల్‌ను శుభ్రం చేయడానికి వేడి నీటిలో ఉంచినా లేదంటే ఎండలో పెడితే.. ఉష్ణోగ్రతల కారణంగా ప్లాస్టిక్‌లో ఉన్న రసాయనాలు లోపల ఉన్న పాలను మరింత కలుషితం చేస్తాయని చెప్పారు. ప్లాస్టిక్ బాటిల్ వేడి అయిన సందర్భంలో.. రసాయనాలు వేగంగా కరిగి కలిసిపోతాయి. పాలైనా.. మరే పానియాల ద్వారా మైక్రోప్లాస్టిక్స్, ప్రమాదకరమైన రసాయనాలు పిల్లల శరీరంలోకి వెళ్లడం హానికరమన్నారు. ఇదిలా ఉండగా.. ఝాన్సీలోని మహారాణి లక్ష్మీబాయి మెడికల్ కాలేజీలో 100 మంది శిశువులపై ఇటీవల నిర్వహించిన పరిశోధనలో.. ప్లాస్టిక్ బాటిల్స్‌తో పాలు తాగే పిల్లలు భవిష్యత్తులో ఐక్యూ సామర్థ్యం తగ్గే ప్రమాదం ఉందని గుర్తించారు. వైద్య కళాశాల పీడియాట్రిక్స్ విభాగం అధిపతి, పరిశోధనా బృందం గైడ్ డాక్టర్ ఓంశంకర్ చౌరాసియా మాట్లాడుతూ తల్లిపాలు ఇచ్చే వారితో పోలిస్తే సీసాలు, పాలు తాగే పిల్లలలో ఐక్యూ స్థాయి ఎనిమిది నుంచి పది పాయింట్లు తక్కువగా ఉందన్నారు. అలాంటి పిల్లల్లో ఊభకాయం వచ్చే ప్రమాదం సైతం ఉందని హెచ్చరించారు. భవిష్యత్‌లో అనేక రకాల వ్యాధులు పెరిగే ప్రమాదం ఉంటుందన్నారు. పిల్లలలో కడుపులో ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని పెంచుతుంది. పాల సీసాలను శుభ్రం చేయకపోవడం వల్ల పాల సీసాలో బ్యాక్టీరియా పెరిగే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. దాంతో క్లీన్ చేయకుండా అలాగే పాలు తాగిస్తే పిల్లల కడుపులోకి వెళ్లి వ్యాధులు కలిగించే అవకాశం ఉంటుంది. దాంతో పిల్లలు ఈకొలి, సాల్మోనెల్లా, స్ట్రెప్ కోకస్ తదితర బ్యాక్టీరియాలో బారినపడే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. పిల్లలకు సీసాకు బదులుగా చెంచాతో పాలు తాగించాలని నిపుణులు సూచిస్తున్నారు.

మసాలా వంటకాల్లో వాడే బిర్యానీ ఆకులు.. అంత తేలిగ్గా తీసిపారేయకండి..

బిర్యానీ లేదా మసాలా వంటకాలు అంటే సహజంగానే చాలా మందికి ఎంతో ఇష్టంగా ఉంటుంది. ఈ వంటకాలను తినేందుకు చాలా మంది ఎంతో ఆసక్తిని ప్రదర్శిస్తుంటారు. అయితే ఈ వంటల్లో బిర్యానీ ఆకులను వేస్తారు. అందువల్లే ఆయా వంటకాలకు చక్కని రుచి, వాసన వస్తాయి. బిర్యానీ ఆకులు కేవలం రుచి, వాసనను అందించడమే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా ఇస్తాయి. ఆయుర్వేదంలో పలు ఔషధాల తయారీలోనూ ఈ ఆకులను ఉపయోగిస్తారు. ఈ ఆకులనే తేజ్ పత్తా అని కూడా పిలుస్తారు. ఈ చెట్లను మన ఇంటి పెరట్లో లేదా ఇంటి ముందు కూడా పెంచుకోవచ్చు. బిర్యానీ ఆకులతో అనేక వ్యాధులను నయం చేసుకోవచ్చు. పలు అనారోగ్య సమస్యలను నయం చేయడంలో ఈ ఆకులు అద్భుతంగా పనిచేస్తాయి.

జీర్ణ సమస్యలకు చెక్..బిర్యానీ ఆకును ఒకదాన్ని తీసుకుని దాన్ని నీటిలో వేసి మరిగించాలి. అనంతరం ఆ నీళ్లు గోరు వెచ్చగా ఉండగా వడకట్టి అందులో కాస్త నిమ్మరసం, తేనెను రుచి కోసం కలిపి తాగేయాలి. ఈ నీళ్లను ఒక కప్పు మోతాదులో రోజుకు 2 సార్లు తాగవచ్చు. రోజూ మీరు తాగే టీ, కాఫీలకు బదులుగా ఈ నీళ్లను తాగుతుంటే ఎన్నో లాభాలు కలుగుతాయి. బిర్యానీ ఆకుల నీళ్లను తాగడం వల్ల జీర్ణవ్యవస్థలో పలు ఎంజైమ్‌లు యాక్టివేట్ అవుతాయి. ఇవి జీర్ణ క్రియను మెరుగు పరుస్తాయి. అజీర్తి, కడుపు ఉబ్బరం, గ్యాస్ సమస్యలను తగ్గిస్తాయి. బిర్యానీ ఆకుల్లో యూజినాల్, మైరిసీన్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటాయి. కనుక బిర్యానీ ఆకుల నీళ్లను తాగుతుంటే శరీరంలోని వాపులు తగ్గిపోతాయి. నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఆర్థరైటిస్, కండరాల నొప్పులు తగ్గుతాయి.

షుగర్ లెవల్స్‌ను తగ్గించేందుకు.. బిర్యానీ ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. పాలిఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి శరీరాన్ని రక్షిస్తాయి. దీని వల్ల కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం బిర్యానీ ఆకుల నీళ్లను తాగితే శరీరంలో గ్లూకోజ్ మెటబాలిజం పెరుగుతుంది. ఇన్సులిన్‌ను శరీరం సరిగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. బిర్యానీ ఆకుల్లో లైనలూల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తుంది. మైండ్ రిలాక్స్ అయ్యేలా చేస్తుంది. రాత్రి పూట బిర్యానీ ఆకుల నీళ్లను తాగితే మానసిక ప్రశాంతత లభిస్తుంది. దీంతో నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. దగ్గు, జలుబు తగ్గేందుకు.. బిర్యానీ ఆకుల నీళ్లను తాగితే శ్వాసకోశ వ్యవస్థ శుభ్రంగా మారుతుంది. గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది. దీని వల్ల దగ్గు, జలుబు, ఫ్లూ నుంచి ఉపశమనం లభిస్తుంది. బిర్యానీ ఆకుల నీళ్లు బాగా వేడిగా ఉన్నప్పుడు అందులో కాస్త జండూబామ్‌ను వేసి ఆవిరి పడుతుంటే సమస్య మరింత త్వరగా తగ్గిపోతుంది. గుండె ఆరోగ్యానికి కూడా బిర్యానీ ఆకులు ఎంతో మేలు చేస్తాయి. ఈ ఆకుల్లో పొటాషియం, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. బీపీ సైతం తగ్గిపోతుంది. ఇలా బిర్యానీ ఆకుల నీళ్లను సేవించడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.



## గాంధీభవన్ సంఘటన్ సృజన్ అభియాన్ తెలంగాణ..

**పాల్గొన్న ఏఐసీసీ అబ్జర్వర్ శక్తిసింహ గోయల్, టీపీసీసీ అబ్జర్వర్స్ టిపిసిసి ఉపాధ్యక్షులు సంగమేశ్వర్, టిపిసిసి జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు**




హైదరాబాద్ / అక్టోబర్ 12 / అక్షరం న్యూస్ –

హైదరాబాద్ గాంధీ భవన్ లో డిసిసి అధ్యక్షుడి ఎన్నిక కోసం అధిష్టానం చేపట్టిన "సంఘటన్ సృజన్ అభియాన్ %–% తెలంగాణ"కార్యక్రమంలో ఏఐసీసీ అబ్జర్వర్ శక్తిసింహ గోయల్, టీపీసీసీ అబ్జర్వర్స్ టిపిసిసి ఉపాధ్యక్షులు సంగమేశ్వర్, టిపిసిసి జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు పాల్గొన్నారు. ఈ సందర్బంగా నాగా సీతారాములు మాట్లాడుతు పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో పార్టీ కోసం ఎంతో కష్టపడి పోరాటాలు చేసిన కార్యకర్తలు నాయకులకు కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యత ఇచ్చి బాధ్యతాయుతమైన పదవులు ఇస్తుందన్నారు. డీసీసీ అధ్యక్ష పదవికి ఆసక్తి గల అభ్యర్థులు తాము ఇచ్చే దరఖాస్తులను నింపి ఇవ్వాలన్నారు. డీసీసీ ఎంపిక పారదర్శకంగా ఉంటుందని ఎవరైనా డీసీసీ పోటీలో ఉండవచ్చని ఈ ప్రక్రియలో ఎలాంటి లాబియింగ్ ఉండదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గీతా రెడ్డి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు, నాంపల్లి ఇంచార్జి ఫిరోజ్ ఖాన్, చంద్రశేఖర్, ఉస్మాన్ భాయ్, పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, జిల్లా స్థాయి నాయకులు భారీగా పాల్గొన్నారు.

## ఏఐసీసీ అబ్జర్వర్‌కు స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు.



హైదరాబాద్ / అక్టోబర్ 12 / అక్షరం న్యూస్ –

గాంధీభవన్లో శనివారం జరిగిన కాంగ్రెస్ పార్టీ సంగటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమానికి ఖైరతాబాద్ జిల్లాకు ఏఐసీసీ అబ్జర్వర్ గా హాజరైన శక్తిసింహ గోయల్ కు పిసిసి అబ్జర్వర్ ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు సంగమేశ్వర్, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు సికింద్రాబాద్, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షులు ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, రోహిన్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. నూతన డీసీసీ అధ్యక్షుల నియామకం కోసం కాంగ్రెస్ పార్టీ నియమించిన అబ్జర్వర్స్ పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ వి హనుమంతరావు, ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్, మేయర్ విజయ లక్ష్మి, బీసీ కార్పోరేషన్ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్, ఫిరోజ్ ఖాన్, ఉస్మాన్ బాయ్ ,లక్మణ్ యాదవ్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునితారావు, మరియు జిల్లా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల సౌకర్యార్థం భద్రాచలం సబ్ కలెక్టర్, కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయాల్లో ప్రజావాణి - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / అక్టోబర్ 12/ అక్షరం న్యూస్ –

జిల్లా ప్రజలకు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచనలు జారీ చేశారు. జిల్లాలోని భూసమస్యల పరిష్కారానికి ప్రజలు సుదూర ప్రాంతాల నుండి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నందున, వారి సౌకర్యార్థం డివిజన్ల వారీగా ప్రజావాణి నిర్వహణకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. భద్రాచలం డివిజన్ పరిధిలోని ప్రజలు %–% భూసమస్యల పరిష్కారం కోసం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ప్రజావాణి నిర్వహిస్తారు అని. కొత్తగూడెం డివిజన్ పరిధిలోని ప్రజలు %–% భూసమస్యల పరిష్కారం కోసం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ప్రజావాణి నిర్వహిస్తారు అని ఆయన అన్నారు. ఇతర సమస్యల పై దరఖాస్తు చేసుకునేవారు కలెక్టరేట్లోని ఇన్వార్డ్ నందు తమ దరఖాస్తులను అందజేసి రసీదు పొందగలరని దరఖాస్తుల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

# కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ని సన్మానించిన కాంట్రాక్ట్ ఉద్యోగులు...

- **సంస్థ లాభాల్లో 5,500 ఇప్పించుటకు కృషిచేసిన ఐఎన్టియుసి .**
- **హర్షం వ్యక్తం చేసిన కాంట్రాక్ట్ కార్మికులు , కుటుంబ సభ్యులు.**



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / అక్టోబర్ 12 / అక్షరం న్యూస్ – స్థానిక సత్తుపల్లి పట్టణం సింగరేణి కిష్టారం ఓసి లో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. సింగరేణిలో ఎన్నో సంవత్సరాలుగా కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగం చేస్తున్న ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రజా పాలన లో గుర్తించి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి ఛైర్మెన్ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో సింగరేణి చరిత్ర లో ఎప్పుడూ లేని విధంగా మొట్ట మొదటి సారి కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ కార్మికులకు లాభాల వాటా నుండి 5,000 రూపాయల తో మొదలుకొని ఈ సంవత్సరం 5,500 బోనస్ ఇప్పించినదుకు కృషి చేసిన ఐఎన్టీయూసీ అధినాయకత్వానికి , రాష్ట్ర మంత్రివర్యులు బట్టి విక్రమార్క , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , తుమ్మల నాగేశ్వరరావు , స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమాయి దయానంద్ లకు కృతజ్ఞతలు తెలిపిన కాంట్రాక్టు ఉద్యోగులు. వైస్ ప్రెసిడెంట్ రజాక్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలపై ఎప్పటికప్పుడు యూనియన్ అండగా ఉంటుందని తెలియజేస్తూ ఐఎన్టియుసి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిష్టారం ఓసి పిట్ సెక్రెటరీ బాలాజీ , గద్దె మురళి కృష్ణ , అవునూరి రాజేశ్వరరావు , అఫ్రోజ్ , గుడిపల్లి శ్రీనివాస్ , నజీర్ , రంగినేని శ్రీనాథ్ , కిష్టారం ఓసి కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు బాజీ , సాహెబ్ , వేణు , రమేష్ , వెంకటనారాయణ , వినోద్ , మణికంఠ , శ్రీనివాస్ , ధనలక్ష్మి , వెంకటరమణ , నాగేశ్వరావు , నాగరాజు , లక్ష్మణ్ , వెంకటేశ్వర్లు , రాజు ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

# బాక్సింగ్‌తో ఉజ్వల భవిష్యత్తు





## రాష్ట్ర బాక్సింగ్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు ఎల్లయ్య బండారి

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / అక్టోబర్ 12 / అక్షరం న్యూస్ – : విద్యార్థులకు చదువుతో పాటు బాక్సింగ్ క్రీడ వల్ల ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు ఎల్లయ్య బండారి అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా బాక్సింగ్ శిక్షణ తరగతుల పర్యవేక్షణలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు విచ్చేసిన ఆయన కొత్తగూడెం పట్టణంలోని ప్రగతి మైదానంలో, రామవరంలో బాక్సింగ్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోని కొన్ని చిన్న దేశాల పేర్లను సైతం గుర్తు పెట్టుకోవటానికి అక్కడి ప్రజలు క్రీడల్లో రాణించడమే కారణమన్నారు. బాక్సింగ్ సాధనలో భాగంగా విద్యార్థులకు బాక్సింగ్ లో గెలుపొందుటకు మెలుకువలు నేర్పించారు. తల్లిదండ్రులు పిల్లలను చదువుకే పరిమితం చేయకుండా క్రీడల్లోను ప్రోత్సహించాలని కోరారు. ఒలింపిక్స్ లో కూడా బాక్సింగ్ క్రీడ వున్నందున క్రీడకారులకు ఉద్యోగ అవకాశాలు త్వరగా లభిస్తాయని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొత్తగూడెం,రామవరం,భద్రాచలం ప్రాంతాల్లో బాక్సింగ్ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని ఆసక్తి కలిగిన వారికి ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, త్వరలో ఇల్లందు, మణుగూరులలో బాక్సింగ్ శిక్షణ తరగతులు ప్రారంభించనునట్లు తెలిపారు.

ఈకార్యక్రమంలో జిల్లా బాక్సింగ్ చీఫ్ ప్యాట్రన్ యెర్రా కామేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శివ సుబ్రమణ్యం, కోచ్ లు ఈశ్వర్, సాగర్, కిరణ్, శ్రీమూర్తులు తదితరులు పాల్గొన్నారు.



## దీపావళి పండుగ సందర్భంగా టపాసుల దుకాణదారులు తప్పకుండా సంబంధిత డివిజినల్ స్థాయి పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి: ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / కొత్తగూడెం / అక్టోబర్ 12/ అక్షరం న్యూస్ – దీపావళి పండుగ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో తాత్కాలిక టపాకాయల దుకాణాలు నెలకొల్పేవారు వారి సంబంధిత డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయం లో ధరఖాస్తు చేసుకొని అనుమతి పొందాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు.దానికి సంబంధించిన ఇతర సమాచారం కోసం సంబంధిత డివిజనల్ స్థాయి పోలీస్ అధికారులను సంప్రదించాలని తెలిపారు.ఎవరయినా సంబంధిత డివిజనల్ పోలీస్ అధికారి నుండి అనుమతి లేకుండా టపాకాయల దుకాణాలను నెలకొల్పినట్లయితే వారిపై ఎక్స్ ప్లోజివ్ యాక్టు – 1884 మరియు రూల్స్ 1933 సవరణ 2008 ప్రకారంగా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొనబడును అని అన్నారు. టపాకాయల




దుకాణాదారులు తప్పక ఈ క్రింది నిబంధనలు పాటించాలి అని అన్నారు. లిటపాకాయల దుకాణాలు సంబందిత నిర్ణయించిన ఖాళీ ప్రదేశాలలో నెలకొల్పవలెను. ఖాళీ ప్రదేశానికి సంబంధించిన ఎన్.ఓ.సి సర్టిఫికేటు పొందుపర్చాలి.

**ఒక క్లస్టర్లో 50 షాపులకు మించరాదు.**

జనావాస ప్రదేశాలలో ఎలాంటి టపాకాయల షాపుల ఏర్పాటు చేయరాదు.అదేవిధంగా కళ్యాణ మండపాలలో మరియు సమావేశాల కేంద్రాలలో టపాకాయల దుకాణాలు నెలకొల్పరాదు.తాత్కాలిక టపాకాయల దుకాణాల వద్ద అగ్ని ప్రమాదాలు సంభవించకుండా దుకాణదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి.సంభంధిత అన్ని శాఖల నుండి అనుమతి పత్రాలను పొందిన తర్వాతనే దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలి.దుకాణదారులు తమ సమీపంలో ఇసుక మరియు తగినంత నీటిని అందుబాటులో ఉంచుకోవాలి అని అన్నారు.

## తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర కార్యదర్శిగా మొలుమూరి రమేష్

చొప్పదండి/ కరీంనగర్,అక్టోబర్ 12 (అక్షరం న్యూస్)

తెలంగాణ బిసి ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర కమిటీ విస్తరణలో భాగంగా రాష్ట్ర అధ్యక్షుడు బెల్లపు దుర్గారావు అధ్యక్షతన,ప్రధాన కార్యదర్శి కీర్తి యుగేందర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణానికి చెందిన మొలుమూరి రమేష్



ని తెలంగాణ బీసీ ఫెడరేషన్ సమితి రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు . ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మొలుమూరి రమేష్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వెనుకబడిన బీసీ కులాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. నా నియమాకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు కార్యదర్శులు కి కృతజ్ఞతలు తెలిపారు

# చొప్పదండి పట్టణం లో కబ్జాలకు గురవుతున్న చెరువులు,కుంటలకు ఫెన్సింగ్ వేయండి

- **మత్స్య వృత్తి రక్షణ, సంక్షేమం, ఉపాధి భద్రత కల్పించాలి.**
- **నవంబర్ 25,26 తేదీలలో కరీంనగర్ లో జరిగే**
- **రాష్ట్ర 4వ మహాసభను జయప్రదం చేయండి**



చొప్పదండి/ కరీంనగర్,అక్టోబర్ 12 (అక్షరం న్యూస్)

చొప్పదండి మండల కేంద్రంలోని ముదిరాజ్ భవన్ లో ఆదివారం రోజు జరిగిన చొప్పదండి మత్స్యకారుల సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు గంగధార కనకయ్య ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ మండల కేంద్రంలో సొసైటీ పరిధిలోని 140 ఎకరాలు ఉన్న కుడి చెరువును అక్రమంగా ఆక్రమించి మత్స్యకారులకు ఉపాధికి తీవ్ర నష్టం కలుగజేస్తున్నారని, స్థానిక రెవెన్యూ అధికారులు వెంటనే జోక్యం చేసుకొని ఆణ్యక్రాంతమైతున్న చెరువులు,కుంటలకు ఫెన్సింగ్ చేసి కాపాడాలని మత్స్యకారులకు వృత్తి రక్షణ, ఉపాధి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

మత్స్య సొసైటీ అధ్యక్షులు పిట్టల వెంకటేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పాల్గొన్న లెల్లెల బాలకృష్ణ గంగాధర కనకయ్య మాట్లాడుతూ తెలంగాణలో భూములకు విపరీతమైన ధరలు రావడంతో ప్రతి ఒక్కరూ చెరువులు కుంటల భూములు కబ్జాలు చేస్తున్నారని దీంతో మత్స్యకారుల జీవనోపాధి, పర్యావరణ పరిరక్షణ దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు, జిల్లా కలెక్టర్,ఆర్డిఓ,జోక్యం చేసుకొని జిల్లా వ్యాప్తంగా ఉన్న చెరువులు కుంటలను సాటిలైట్ ద్వారా సర్వే చేయించి అన్యాక్రాంతమవుతున్న చెరువులు కుంటలకు ఫెన్సింగ్ వేసి మత్స్యకారులకు వృత్తి రక్షణ ఉపాధి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు,సమావేశంలో 2025 నవంబర్ 25,26,27 తేదీలలో 4వ రాష్ట్ర మత్స్యకారుల మహాసభలు కరీంనగర్ లో జరుపబోయే బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మత్స కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నూనె శేఖర్, స్థానిక ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఘన వేణి లచ్చయ్య యువజన సంఘం అధ్యక్షుడు పిట్టల సంపత్, చీకట్ల వీరేశం, పిట్టల అంజయ్య పిట్టల నరసయ్య, మంద అంజయ్య చీకట్ల అంజయ్య, బీనవేని కుమార్ దారవేణి మల్లేశం, భీనవేని మల్లేశం తదితరులు పాల్గొన్నారు

## మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టం పురుషోత్తమ రావు కు సన్మానం



కరీంనగర్/హుజురాబాద్/అక్టోబర్ 12/అక్షరం న్యూస్: మున్నూరు కాపు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా సమావేశం హన్మ కొండ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ నియోజకవర్గం నాయకులు పాల్గొని రాష్ట్ర అధ్యక్షులు పుట్టం పురుషోత్తమరావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లాలో మున్నూరు కాపు సంఘం బలోపేతం చేయడానికి సభ్యత్వం బుక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అపెక్స్ కమిటీ కన్వీనర్ మీసాల చంద్రయ్య, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆకుల రాజయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు పొనగంటి మల్లయ్య, సీనియర్ నాయకులు ఆకుల రాజేందర్, సిరియాల విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఇంటి కల నెరవేర్చిన ఇందిరమ్మ ఇల్లు

**పేద వారి కళ నెరవేరే విధంగా ఇందిరమ్మ ఇల్లు స్లాబ్ నిర్మాణము**

**కాంగ్రెస్ పార్టీ 10 వ వార్డ్ ఇంచార్జ్**

**టౌన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సంబోజిసునీల్**




చొప్పదండి /కరీంనగర్,అక్టోబర్ 12 (అక్షరం న్యూస్ )

చొప్పదండి 10వార్డ్ లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లో భాగంగా మొట్ట మొదటిసారిగా గణేష్ నగర్ లో గణేష్ సాగర్ వెంగళ భారతి, భర్త లక్ష్మీనారాయణ వారి ఇందిరమ్మ ఇంటి స్లాబ్ నిర్మాణం చేశారు. ఈ కార్యక్రమం పాల్గొన కాంగ్రెస్ పార్టీ 10వార్డ్ ఇంచార్జ్, టౌన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సంబోజి సునీల్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాంగానే ఇందిరమ్మ ఇల్లు మొదటి విడతగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పేదవారి కళ నెరవేరే విధంగా అర్హులైన లబ్ధిదారులకు పత్రాలు ఇచ్చి ఇంటి నిర్మాణం చేసుకునే విధంగా కృషి చేస్తు విడతల వారీగా డబ్బులు ఇస్తున్నదని అన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ సొంత ఇంటి చిరకాల కల నెరవేరిందని వెంగలి భారతి, భర్త లక్ష్మీనారాయణ సంతోషం వ్యక్తం చేస్తున్నారు, స్థానిక 10వార్డ్ ప్రజలు, చొప్పదండి టౌన్ ప్రజలు కూడా సంతోషం వ్యక్తం చేశారు.

## అల్లాన్ని నేరుగా తినలేరా..? అయితే అల్లం పాలను తయారు చేసి తాగండి.. ఎన్నో లాభాలను పొందవచ్చు..!

అల్లంను మనం నిత్యం అనేక రకాల వంటల్లో వేస్తూనే ఉంటాం. ముఖ్యంగా మసాల వంటకాల్లో అల్లాన్ని ఎక్కువగా ఉపయోగిస్తారు. అల్లంను వేయడం వల్ల వంటలకు చక్కని రుచి, వాసన వస్తాయి. ఆయుర్వేద ప్రకారం అల్లంలో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. కనుక అల్లాన్ని నేరుగా తినమని లేదా అల్లం రసం సేవించాలని వైద్యులు సూచిస్తుంటారు. అయితే అల్లం ఘాటుగా ఉంటుంది కనుక దీన్ని కొందరు నేరుగా తినలేరు. కానీ అల్లాన్ని పాలలో వేసి మరిగించి కూడా తీసుకోవచ్చు.



## దగ్గు సమస్యతో ఇబ్బందులు పడుతున్నారా..?

- **ఇంగ్లీష్ మెడిసిన్ అక్కర్లేదు.. ఈ ఇంటి చిట్కాలు చాలు..!**

సీజన్లు మారినప్పుడు సాధారణంగా చాలా మందికి దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యలు వస్తుంటాయి. కొందరికి జలుబు ఉండకపోయినా విపరీతంగా దగ్గు వస్తుంది. ఇక జలుబు వచ్చిన వారికి అయితే అది తగ్గే క్రమంలో దగ్గు వస్తుంది. ఎలాగైనా సరే కచ్చితంగా దగ్గుతో ఇబ్బంది పడతారు. అయితే ఇందుకు ఇంగ్లిష్ మెడిసిన్లను, కాఫ్ సిరప్‌లను వాడాల్సిన పనిలేదు. మన ఇంట్లో ఉండే పదార్థాలతోనే సహజసిద్ధంగానే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. పలు పదార్థాలతో కొన్ని ఇంటి చిట్కాలను పాటిస్తే దగ్గు సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. దీంతోపాటు జలుబు, ముక్కు దిబ్బడ వంటి ఇతర శ్వాసకోశ సమస్యలు కూడా తగ్గుతాయి. ఆయా పదార్థాల్లో యాంటీ వైరల్, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి కనుక రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది. అలాగే ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయి. ఇక దగ్గు తగ్గేందుకు పాటించాల్సిన ఇంటి చిట్కాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

### తేనె, వేడి ద్రవాలు..

దగ్గు తగ్గేందుకు తేనె అద్భుతంగా పనిచేస్తుంది. ఇతర గొంతు సమస్యలను సైతం ఇది తగ్గిస్తుంది. గొంతులో మంట, గరగర, నొప్పి వంటి సమస్యల నుంచి ఉపశమనం లభించేలా చేస్తుంది. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో ఒక టీస్పూన్ తేనె కలిపి తాగాలి. ఇలా పూటకు ఒకసారి చొప్పున రోజుకు 3 సార్లు తాగుతుండాలి. దీంతో దగ్గు నుంచి ఉపశమనం లభిస్తుంది. అయితే ఏడాది వయస్సు లోపల ఉన్న చిన్నారులకు మాత్రం తేనె ఇవ్వకూడదు. దగ్గు ఉన్నవారు వేడి ద్రవాలను తాగుతుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది. దగ్గు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే అల్లం, పెప్పర్‌మింట్, కమోమిల్ వంటి హెర్బల్ టీలను తాగుతున్నా కూడా దగ్గు నుంచి బయట పడవచ్చు.

### అల్లం, పసుపు..

దగ్గు నుంచి బయట పడేలా చేసేందుకు తేనె, నిమ్మరసం, గోరు వెచ్చని నీటి మిశ్రమం కూడా పనిచేస్తుంది. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో ఒక టీస్పూన్ తేనె, అర టీస్పూన్ నిమ్మరసం కలిపి తాగుతుండాలి. రోజుకు 2 సార్లు ఇలా తాగితే దగ్గు తగ్గిపోతుంది. అలాగే అల్లంలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి. అందువల్ల పూటకో అల్లం ముక్కను నోట్లో వేసుకుని నమిలి తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. లేదా అల్లంను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను సైతం తాగవచ్చు. అవసరం అనుకుంటే ఆ నీటిలో కాస్త తేనె కలిపి తీసుకోవచ్చు. ఇక మనం రోజూ వంటల్లో వాడే పసుపు కూడా దగ్గు నుంచి ఉపశమనం అందేలా చేస్తుంది. పసుపులో ఉండే కర్క్యుమిన్ అనే సమ్మేళనం యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. అందువల్ల దగ్గు తగ్గేలా చేస్తుంది. గోరు వెచ్చని పాలలో పసుపు కలిపి తాగుతుంటే దగ్గు నుంచి ఉపశమనం లభిస్తుంది.

### తీసుకోవాల్సిన ఆహారాలు..

దగ్గు సమస్య ఉన్నవారు ఆహారం విషయంలోనూ పలు మార్పులు చేసుకుంటే త్వరగా ఉపశమనం పొందవచ్చు. అందుకు గాను వేడి సూప్‌లు లేదా ద్రవాలను తాగాల్సి ఉంటుంది. చికెన్ సూప్ లేదా వెజిటెబుల్ సూప్ ఇందుకు చక్కగా పనిచేస్తాయి. అలాగే అల్లం, వెల్లుల్లి వంటి వాటిని తీసుకోవాలి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. దగ్గు తగ్గేలా చేస్తాయి. విటమిన్ సి అధికంగా ఉండే నారింజ, నిమ్మ, పైనాపిల్, కివి, బొప్పాయి, దానిమ్మ, స్ట్రాబెర్రీలు వంటి పండ్లను తింటున్నా ఫలితం ఉంటుంది.

## చొప్పదండి టీటీడీ కళ్యాణ మంటపం ఆవరణలో వెంకటేశ్వర ఆలయం నిర్మాణం కొరకు వినతి

- **టీటీడీ ఎల్ఏసీ హిమాయత్ నగర్ టీటీడీ చైర్మన్ శంకర్ గౌడ్ కి**
- **వినతి పత్రం అందజేసిన శివారెడ్డి చల్లా**



చొప్పదండి/ కరీంనగర్,అక్టోబర్ 12 (అక్షరం న్యూస్)

చొప్పదండి టీటీడీ తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం ఆవరణలో శ్రీ వెంకటేశ్వర ఆలయ నిర్మాణం కై టీటీడీ లోకల్ అడ్వైజరీ కమిటీ హిమాయత్ నగర్ టిటిడి చైర్మన్ నేమూరి శంకర్ గౌడ్ ని కలిసి , చొప్పదండి పట్టణంలో గల టిటిడి కళ్యాణ మండపం లో కాంటాక్ట్ మార్చి స్థానికులకు ఆ కాంట్రాక్ట్ అందజేయాలని కళ్యాణ మండపం ఆవరణలో శ్రీ వెంకటేశ్వర ఆలయం నిర్మాణం జరపాలని చైర్మన్ నేమూరి శంకర్ గౌడ్ ని ఉమ్మడి కరీంనగర్ జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా శివారెడ్డి కోరి వినతి పత్రం అందజేశారు.దానికి సానుకూలంగా శంకర్ గౌడ్ పూర్తి వివరాలు సేకరించి సానుకూల నిర్ణయం తీసుకునే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

## చొప్పదండి మండల, పట్టణ మేదర సంఘం ఎన్నికలు




చొప్పదండి కరీంనగర్ అక్టోబర్ 12 (అక్షరం న్యూస్)

చొప్పదండి మండలంలో మేదరి సంఘం ఎన్నికలు జిల్లా అధ్యక్షుడు మధిర రవీందర్ రాష్ట్ర కార్యనిర్వాహణ అధ్యక్షుడు అలిపి రెడ్డి లచ్చయ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏ కుల రాజనర్సు ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా ఎన్నికల కన్వీనర్ ఎన్నికలు నిర్వహించారు మండల అధ్యక్షునిగా పెల్లి సురేందర్ ప్రధాన కార్యదర్శిగా బొమ్మిడి శ్రీనివాస్ కోశాధికారిగా బొమ్మిడి తిరుపతి ప్రచార కార్య దర్శిగా కనికరపు శంకరయ్య గౌరవ అధ్యక్షునిగా మధిర లచ్చయ్య ఎన్నిక అయ్యారని ప్రకటించారు.నూతన మండల అధ్యక్షుడు పిల్లి సురేందర్ మాట్లాడుతూ మేదరి బంధువులను సంఘటితం చేస్తానని హామీ ఇచ్చారు నా ఎన్నికకు సహకరించిన మండల మేదరి బంధువులకి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంలో పట్టణ అధ్యక్షునిగా మొలుమూరు అశోకు ను ప్రకటించారు

## మైనార్టీలకు రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆర్థిక సహకారం పథకం దరఖాస్తుల పొడిగించాలి

**మైనార్టీ నాయకులు ఎండి గౌసోద్దీన్**



కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 12/అక్షరం న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ (దూదేకుల, నూర్ భాషా, ఫకీర్) కులాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే మొపెడు వాహనాలు(టు వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలతో) పాటు వితంతు మహిళలకు, ఒంటరి మహిళలకు ప్రభుత్వం అందించే 50వేల రూపాయల ఆర్థిక సహకారం పథకం దరఖాస్తు తేదీ పూర్తికాకముందే ఎలక్షన్ కోడ్ వచ్చిందని ఈ యొక్క దరఖాస్తు గడువును పొడిగించాలని మైనార్టీ నాయకులు ఎండి గౌసోద్దీన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గౌసోద్దిన్ మాట్లాడుతూ మైనార్టీ కులస్తులు చిన్న చిన్న వ్యాపారాలు, షాపులు, బండిమీద అల్లం రబ్బ, బ్యాండ్ వాయించడం, బేకరీ షాపుల్లో పనిచేయడం, మెకానిక్ షాపులు, పరుపులు కుట్టడం, టెంట్ డెకరేషన్ వేయడం తోపుడుబండ్లపై పండ్లు, కూరగాయలు అమ్ముకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని చాలామంది నిరుపేద మైనారిటీలు ఈ యొక్క పథకం కొరకు ఎవరు కూడా దరఖాస్తు చేసుకోలేదని అన్నారు. ప్రస్తుతం ఎన్నికల వాయిదా పడినందున దరఖాస్తు కడువును పొడిగించాలని మైనార్టీ నాయకులు ఎండి గౌసోద్దీన్, ఎండి అంకుషా, యాకూబ్, సలీం, అఫ్రోజ్, ఇర్ఫాన్, అస్లాం, అక్రమ్ తదితరులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.


## బిజెపి ప్రభుత్వం ఓటు చోరీపై సంతకాల సేకరణ



కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 12/అక్షరం న్యూస్:

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఓటు చోరీ చేస్తుందని నిరసన తెలియజేస్తూ సంతకాల సేకరణ జమ్మికుంట పట్టణంలోని స్థానిక గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గూడెపు సారంగపాణి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య, మొలుగురి సదయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బిగ్ బాస్ అన్యాయం.. ప్రేక్షకుల ఓట్లకు విలువే లేదా



బిగ్ బాస్ సీజన్ 9.. ఇది చదరంగం కాదు రణరంగం అంటూ మొదలైంది. ప్రతిసారిలా కాకుండా ఈసారి బాగా హడావిడిగా సీజన్ ను స్టార్ట్ చేశారు. కామనర్స్ ను హౌస్ లోకి తీసుకువస్తున్నామని చెప్పి.. వారిని అగ్ని పరీక్ష అనే పేరుతో గేమ్స్ పెట్టించి.. చివరకు సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లను లోపలి పంపారు. అక్కడ రెండు ఇళ్లు పెట్టి ఓనర్స్, టెనెంట్స్ అంటూ కొంతకాలం నడిపించారు. ఆ తరువాత ఒక్కొక్కరిగా కామనర్స్ ను బయటకు పంపించేస్తున్నారు.

ఇక ఇప్పుడు బిగ్ బాస్ మొత్తం సెలబ్రిటీలతో నిండిపోయింది. వైల్డ్ కార్డ్ ఎంట్రీలో 6 గురు సెలబ్రటీలను లోపలికి పంపించారు. ఏదో హైప్ తీసుకురావడానికి మాత్రమే కామనర్స్ ను పంపించినట్లు తెలుస్తోంది. ఇక అందులో ఉన్న వారు గేమ్స్ ఆడినా.. ప్రేక్షకులకు నచ్చినా కూడా కొంతమందిని ఎలిమినేట్ చేయడం అనేది ప్రేక్షకులకు నచ్చలేదు. ఈరోజు డబుల్ ఎలిమినేషన్ లో ఫ్లోరా షైనీ, దమ్ము శ్రీజ ఎలిమినేట్ అయ్యారు. ఫ్లోరా ప్రేక్షకుల ఓటింగ్ ద్వారా ఎలిమినేట్ అయ్యింది. కానీ, శ్రీజ మాత్రం ఇంట్లోకి వచ్చిన వైల్డ్ కార్డ్స్ ద్వారా ఎలిమినేట్ అయ్యింది. అదే అన్యాయమని ప్రేక్షకులు మండిపడుతున్నారు.ప్రియా ఉన్నంతవరకు శ్రీజ అరిచి గోల పెట్టినా కూడా గేమ్స్ విషయంలో చాలా పర్ఫెక్ట్ గా ఆడింది. అంతే కాకుండా తనకు ఏది తప్పు అనిపిస్తే దాని గురించి గొంతు ఎత్తేది. దీనివలన చాలామంది సేవ్ కూడా అయ్యారు. ఎలిమినేట్ అయ్యే చివరి నిమిషం వరకు కూడా శ్రీజ తనవంతు ప్రయత్నంగా గేమ్ ఆడి నిలబడింది. ఇక శ్రీజ తో ఉన్న సుమన్ శెట్టికి వారు తక్కువ ఓట్లు వేశారు. నిజం చెప్పాలంటే సుమన్ గేమ్స్ లో అంత యాక్టివ్ ఉండడు. వెళ్ళిపోయినా ప్రేక్షకులు అంతగా ఫీల్ అయ్యేవారు కాదు. కానీ, ప్రేక్షకుల ఓటింగ్ కాకుండా వారికేమి అర్హత ఉందని ఒక దమ్మున్న ప్లేయర్ ని ఎలిమినేట్ చేశారు అని మండిపడుతున్నారు. ఈ ఎలిమినేషన్ అన్యాయమని, శ్రీజను మళ్లీ తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. మరి బిగ్ బాస్ ఏం చేస్తాడో చూడాలి.

## హృదయాన్ని తడిమే.. తాత పాట




ఓ తెలుగు జానపద పాట ప్రేక్షకుల హృదయాలను బాగా తడుముతోంది. ఇటీవల మనం తరుచూ చూస్తున్న, వింటున్న అమ్మాయిలు, బావ మరదళ్ల సరసాలు, ఆట పట్టించే పాటల మాదిరి కాకుండా అందుకు భిన్నమైన పాట ప్రజల ఎదుటకు వచ్చింది.

ఈ లోకాన్ని వదిలిన తాతను గుర్తు చేసుకుంటూ, ఆయన జ్ఞపకాలను తలుచుకుంటూ ఓ మనుమరాలు పాడే విషాద పాట అది. తాత ఓ సారి కానరావే, తాత కండ్లల్ల ఉన్నవే అంటూ సాగే ఈ పాట ఆద్యంతం హృదయాలను తాకేలా ఉన్నది. పాట మానుకోట ప్రసాద్ ఈ గీతానికి సాహిత్యం అందించగా రిషిక అద్భుతంగా ఆలపించింది. నీరజ్ సంగీతం అందించాడు. ముఖ్యంగా రిషిక పాట పాడిన విధానం చాలా అనుభవం ఉన్న గాయనిలా ఉండడం విశేషం. ఛాన్సు అందివస్తే భవిష్యత్తులో మంచి స్థానానికి వెళ్లే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. మీరూ ఓ సారి వినండి.

## లెనిన్ కోసం అయ్యగారు.. మంచి హీరోయిన్నే పట్టారు

అక్కినేని నట వారసుడు అఖిల్ అక్కినేని ఒక పెద్ద విజయం కోసం ఎదురుచూస్తున్నాడు. ఇప్పటివరకు హీరోగా ఎదగడానికి అఖిల్ చాలా స్ట్రగుల్ అవుతూనే వస్తున్నాడు. మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ తో హిట్ అందుకున్నా అది అయ్యగారిని నిలబెట్టలేకపోయింది. ఇక ఏజెంట్ ఎలాంటి డిజాస్టర్ అందుకుందో అందరికీ తెల్సిందే. ప్రస్తుతం అయ్యగారి ఆశలన్నీ లెనిన్ మీదనే పెట్టుకున్నాడు. లుక్ మార్చి, జోనర్ మార్చి ఈసారి అఖిల్.. లెనిన్ తో హిట్ అందుకోవాలని చాలా కష్టపడుతున్నాడు. అఖిల్ అక్కినేని హీరోగా మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం లెనిన్. సితార ఎంటర్ టైన్మెంట్స్ బ్యానర్ పై సూర్యదేవర నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. మొదట ఈ చిత్రంలో అఖిల్ సరసన శ్రీలీల నటిస్తుందని మేకర్స్ తెలిపారు. ఈ సినిమాపై అటు అక్కినేని అభిమానులతో పాటు ప్రేక్షకులు కూడా భారీ అంచనాలను పెట్టుకున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్ , వీడియో కూడా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇక ఆదిలోనే హంసపాదు అన్నట్లు షూటింగ్ మొదలైన కొన్నిరోజులకే శ్రీలీల ఈ చిత్రం నుంచి తప్పుకుంది.శ్రీలీల తప్పుకోవడానికి కారణాలు ఏవైనా.. లెనిన్ షూటింగ్ మాత్రం ఆలస్యం అవుతూ వచ్చింది. మధ్యలో అఖిల్ పెళ్లి వలన ఇంకొంత ఆలస్యం అయ్యింది. ఒకానొక దశలో అసలు లెనిన్ షూటింగ్ జరుపుకుంటుందా అనేది కూడా ఎవరికి తెలియదు. ఎప్పటినుంచో శ్రీలీల ప్లేస్ ను భాగ్యశ్రీ బోర్సే రీప్లేస్ చేసిందని టాక్ నడిచింది. ఇప్పుడు భాగ్యశ్రీనే కన్ఫర్మ్ అయ్యినట్లు తెలుస్తోంది. ఇప్పటికే 70 శాతం షూటింగ్ కూడా పూర్తయ్యిందని, క్లైమాక్స్ ఒక్కటి ఫినిష్ అయితే షూటింగ్ ఫినిష్ అని సమాచారం.

# విజయం వాయిదా.. ఫాలోఆన్ ఆడుతూ పోరాడుతున్న వెస్టిండీస్

- నిలిచిన క్యాంప్‌బెల్, హోప్
- అయినా ఓటమి అంచునే విండీస్
- కుల్‌దీప్‌నకు ఫైఫర్

స్వదేశంలో వెస్టిండీస్‌తో ఢిల్లీ వేదికగా జరుగుతున్న రెండో టెస్టునూ మూడు రోజుల్లో ముగిద్దామనుకున్న భారత జట్టుకు ఒకింత నిరాశ. కరీబియన్ జట్టు ఫాలోఆన్ ఆడుతూ పోరాటపటిమను ప్రదర్శించడంతో టీమ్ఇండియా విజయం వాయిదాపడింది. తొలి ఇన్నింగ్స్‌లో విఫలమైనప్పటికీ సెకండ్ ఇన్నింగ్స్‌లో ఆ జట్టు భారత బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కోవడంతో మూడో రోజు ఆట ముగిసే సమయానికి 49 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 173 పరుగులు చేసింది.

ఢిల్లీ : స్వదేశంలో వెస్టిండీస్‌తో ఢిల్లీ వేదికగా జరుగుతున్న రెండో టెస్టునూ మూడు రోజుల్లో ముగిద్దామనుకున్న భారత జట్టుకు ఒకింత నిరాశ. కరీబియన్ జట్టు ఫాలోఆన్ ఆడుతూ పోరాటపటిమను ప్రదర్శించడంతో టీమ్ఇండియా విజయం వాయిదాపడింది. తొలి ఇన్నింగ్స్‌లో విఫలమైనప్పటికీ సెకండ్ ఇన్నింగ్స్‌లో ఆ జట్టు భారత బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కోవడంతో మూడో రోజు ఆట ముగిసే సమయానికి 49 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 173 పరుగులు చేసింది. ఓపెనర్ జాన్ క్యాంప్‌బెల్ (145 బంతుల్లో 87 నాటౌట్, 9 ఫోర్లు, 2 సిక్స్‌లు), షై హోప్ (103 బంతుల్లో 66 నాటౌట్, 8 ఫోర్లు, 2 సిక్స్‌లు) పోరాడుతున్నారు. తొలి ఇన్నింగ్స్‌లో ఆ జట్టు 248 రన్స్‌కే ఆలౌట్ అవడంతో ఫాలోఆన్ ఆడాల్సి వచ్చింది.



కుల్‌దీప్ యాదవ్ (5/82) తన కెరీర్‌లో ఐదోసారి ఐదు వికెట్ల ఘనతను సొంతం చేసుకున్నాడు. ఇన్నింగ్స్ ఓటమి నుంచి తప్పించుకోవాలంటే విండీస్ ఇంకా 97 పరుగులు వెనుకబడే ఉంది. మ్యాచ్‌లో భారత విజయం ఖాయమైనప్పటికీ నాలుగో రోజు ఉదయం సెషన్‌లో భారత బౌలర్లను ఎదుర్కొని వెస్టిండీస్ ఏ మేరకు నిలబడుతుంది? అనేది ఆసక్తికరం.

### కుల్‌దీప్ మాయ

140/4తో మూడో రోజు బ్యాటింగ్‌కు వచ్చిన విండీస్ ఇన్నింగ్స్ లంచ్ తర్వాత కొద్దిసేపటికే ముగిసింది. ఆ జట్టుపై ఘనమైన రికార్డు కల్గిన చైనామన్ స్పిన్నర్ కుల్‌దీప్.. వరుస ఓవర్లలో పర్యాటక జట్టుకు షాకులిచ్చాడు. మూడో రోజు తాను వేసిన నాల్గో ఓవర్‌లోనే హోప్ (36)ను ఔట్ చేసి వికెట్ల పతనానికి నాంది పలికిన అతడు.. తన మరుసటి ఓవర్లో టెవిన్ (21)నూ వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. అదే ఊపులో గ్రీవ్స్ (17)నూ వెనక్కిపంపాడు. వారికన్ (1)ను సిరాజ్ క్లీన్‌బౌల్డ్ చేయగా భోజన విరామం తర్వాత బుమ్రా.. పియారె (23)ను ఔట్ చేశాడు. సీల్స్ (13)ను కుల్‌దీప్ లెగ్‌బిఫోర్‌గా ఔట్ చేయడంతో విండీస్ ఇన్నింగ్స్‌కు తెరపడింది.


### తడబడ్డా.. పోరాడుతూ..

270 పరుగుల ఇన్నింగ్స్ లోటుతో ఫాలోఆన్‌కు వచ్చిన విండీస్ టీ విరామ సమయానికే 35/2తో నిలువగా మూడో రోజే విండీస్ ఖేల్ ఖతం అనుకున్నారంతా.. చందర్‌పాల్ (10), అథనేజ్ (7) విఫలమైనా క్యాంప్‌బెల్, హోప్ పోరాడారు. భారత బౌలర్లపై ఎదురుదాడికి దిగిన ఈ ఇద్దరూ మెరుగ్గా ఆడుతూ స్కోరుబోర్డును నడిపించారు. కుల్‌దీప్ బౌలింగ్‌లో బౌండరీతో 69 బంతుల్లో క్యాంప్‌బెల్ అర్ధశతకం పూర్తైంది. ఈ సిరీస్‌లో విండీస్ తరఫున హాఫ్ సెంచరీ చేసిన తొలి బ్యాటర్ అతడే కావడం విశేషం. మరో ఎండ్‌లో హోప్ కూడా నిలకడగా ఆడుతూ వీలుచిక్కినప్పుడల్లా బంతిని బౌండరీ లైన్ దాటించాడు. జడేజా బౌలింగ్‌లో సింగిల్‌తో హోప్ కూడా ఫిఫ్టీ పూర్తిచేశాడు. టెస్టుల్లో 2019 తర్వాత అతడికి ఇదే మొదటి అర్ధశతకం. ఈ ఇద్దరినీ ఔట్ చేసేందుకు గిల్ పదే పదే బౌలర్లను మార్చినా విండీస్ జోడీ పట్టుదలగా ఆడటంతో భారత బౌలర్లకు నిరాశ తప్పలేదు. తొలిఇన్నింగ్స్‌లో ఫైఫర్‌తో రాణించిన కుల్‌దీప్ కూడా ప్రభావం చూపలేకపోయాడు. నాలుగో రోజు బంతి మరింత మెలికలు తిరిగే అవకాశమున్నందున విండీస్ బ్యాటర్లు భారత దాడిని ఏ మేరకు అడ్డుకుంటారో చూడాలి.

# నీళ్లను రోజూ అసలు ఎంత మోతాదులో తాగాలి..?

- నీళ్లను సరిగ్గా తాగితే కలిగే లాభాలు ఏమిటి..?

ఆరోగ్యంగా ఉండాలంటే వేళకు తగిన పౌష్టికాహారం తీసుకోవడంతోపాటు రోజూ వ్యాయామం చేయాలన్న విషయం అందరికీ తెలిసిందే. దీంతోపాటు రాత్రి పూట తగినన్ని గంటల పాటు నిద్రించాల్సి కూడా ఉంటుంది. అయితే ఇవన్నీ కాకుండా రోజూ తగినంత మోతాదులో నీళ్లను కూడా తాగాలి. అప్పుడే జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడతాయి. మనం ఆరోగ్యంగా ఉంటాం. అయితే రోజుకు అసలు ఎన్ని నీళ్లను తాగాలి..? అనే విషయంలో చాలా మందికి అనేక సందేహాలు వస్తుంటాయి. ఈ క్రమంలోనే ఇందుకు వైద్యులు సరైన సమాధానం చెబుతున్నారు. వారు ఏమంటున్నారంటే.. ఎవరైనా సరే తమ శరీర బరువును బట్టి రోజుకు నిర్దిష్టమైన మోతాదులో నీళ్లను తాగాల్సి ఉంటుందని సూచిస్తున్నారు.



### బరువును బట్టి ఇలా లెక్కించండి..

సాధారణంగా ఒక కిలో శరీర బరువుకు సుమారుగా 40 ఎంఎల్ వరకు నీళ్లను తాగాల్సి ఉంటుంది. అంటే ఉదాహరణకు 50 కిలోల బరువు ఉన్నవ్యక్తి 50ూ40=2000 ఎంఎల్ అంటే సుమారుగా 2 లీటర్ల నీళ్లను రోజుకు తాగాల్సి ఉంటుందన్నమాట. ఇలా ఎవరికి వారు తమ శరీర బరువుకు ఎన్ని నీళ్లను తాగాలో లెక్కించి తీసుకోవాల్సి ఉంటుంది. ఈ విధంగా నీళ్లను తాగితే ఎంతో ప్రయోజనం కలుగుతుంది. అయితే వ్యాయామం చేసేవారు లేదా శారీరక శ్రమ చేసేవారు తమ శరీర బరువు ప్రకారం నీళ్లను తాగడంతోపాటు అదనంగా మరో లీటర్ నుంచి 2 లీటర్ల వరకు నీళ్లను తాగాల్సి ఉంటుంది. దీని వల్ల శరీరం డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటుంది. శరీరంలోని ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. నీరసం, అలసట రాకుండా అడ్డుకోవచ్చు. ఇక వేడి వాతావరణంలో ఉండే వారు సాధారణం కన్నా కాస్త ఎక్కువగానే నీళ్లను తాగాలి.

### వీరికి ఎక్కువ నీళ్లు అవసరం..

జ్వరం వచ్చినవారు, వాంతులు, విరేచనాలు అవుతున్నవారు అధిక మొత్తంలో నీళ్లను తాగాల్సి ఉంటుంది. దీని వల్ల శరీరం కోల్పోయిన ద్రవాలను, ఎలక్ట్రోలైట్స్‌ను తిరిగి పొందడంతోపాటు డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. అయితే మీ మూత్రం రంగును బట్టి కూడా మీరు నీళ్లను ఎక్కువగా తాగుతున్నారా, తక్కువగా తాగుతున్నారా అన్న విషయాన్ని తెలుసుకోవచ్చు. నీళ్లను సరైన మోతాదులో తాగితే మూత్రం లేత పసుపు రంగులో వస్తుంది. మరీ అతిగా నీళ్లను సేవిస్తే మూత్రం కాస్త తెలుపు రంగులో ఉంటుంది. అదే నీళ్లను సరిగ్గా తాగకపోతే ముదురు పసుపు రంగు లేదా గోధుమ రంగులో మూత్రం వస్తుంది. అలాగే మూత్రం దుర్వాసన కూడా వస్తుంది. దీన్ని బట్టి మీరు నీళ్లను తగినంత మోతాదులో తాగుతున్నారా, లేదా అన్న విషయం ఇట్టే తెలిసిపోతుంది.

### ఎన్నో లాభాలు..

ఇక నీళ్లను తగినంత మోతాదులో రోజూ తాగడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. దీని వల్ల నీరసం, అలసట రాకుండా ఉంటాయి. కీళ్లలో గుజ్జు సరిగ్గా ఉండి కదలికలు మెరుగ్గా ఉంటాయి. దీంతో కీళ్ల నొప్పులు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే శరీర ఉష్ణోగ్రత నియంత్రణలో ఉంటుంది. ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సులభంగా శోషించుకుని శరీర భాగాలకు అందజేస్తుంది. దీని వల్ల పోషకాహార లోపం రాకుండా చూసుకోవచ్చు. కండరాలు ప్రశాంతంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. కండరాలు పట్టుకుపోకుండా, నొప్పులు రాకుండా చూసుకోవచ్చు. నీళ్లను రోజూ తగిన మోతాదులో తాగుతుంటే శరీర మెటబాలిజం సరిగ్గా ఉంటుంది. దీని వల్ల క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. సాధారణంగా చాలా మంది నీళ్లను సరిగ్గా తాగకపోవడం వల్ల డీహైడ్రేషన్ ఏర్పడి తలనొప్పి వస్తుంది. మీకు కూడా తరచూ తలనొప్పి వస్తుంటే మీరు నీళ్లను తగిన మోతాదులో తాగుతున్నారో లేదో గుర్తించండి. దీని వల్ల తలనొప్పికి అసలు కారణం తెలిసిపోతుంది. నీళ్లే కారణం అయితే నీళ్లను తగిన మోతాదులో తాగుతుంటే ఆ తలనొప్పి ఇట్టే తగ్గిపోతుంది.

# హేలీ విధ్వంసక సెంచరీ.. విశాఖలో భారత్‌కు వరుసగా రెండో ఓటమి

మహిళల వన్డే ప్రపంచ కప్‌లో భారత జట్టుకు మరోషాక్. విశాఖపట్టణంలో వరుసగా రెండో ఓటమి ఎదురైంది. ఆద్యంతం ఉత్కంఠగా సాగిన పోరులో ఆస్ట్రేలియా 3 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఓపెనర్ల మెరుపులతో టీమిండియా భారీ స్కోర్ చేసినా.. ఎలీసా హెలీ(142) సెంచరీతో చెలరేగి లక్ష్యాన్ని కరిగించింది. ఆమెకు ఎలీసా పెర్రీ(47 నాటౌట్), గార్డ్‌నర్ (45)లు తోడవ్వగా ఆస్ట్రేలియా వన్డే చరిత్రలో అత్యధిక పరుగుల ఛేదనతో ఆసీస్ జట్టు రికార్డు నెలకొల్పింది. స్నేహ్ రానా ఓవర్లలో పెర్రీ సిక్సర్‌తో కంగారూ టీమ్‌కు చిరస్మరణీయ విక్టరీని అందించింది.

సొంతగడ్డపై జరుగుతన్న వరల్డ్ కప్‌లో టీమిండియాకు మరో భంగపాటు. దక్షిణాఫ్రికా చేతిలో చేజారిన ఓటమిని మరువక ముందే ఆస్ట్రేలియా దెబ్బకు మరో పరాజయం ఎదురైంది. వన్డేల్లో భారీ ఛేదనకు దిగిన ఆసీస్‌కు కెప్టెన్ ఎలీసా హేలీ (142) శతకంతో గట్టి పునాది వేసింది. పవర్ ప్లే తర్వాత డేంజరస్ ఓపెనర్ ఫొబె లిచ్‌ఫీల్డ్ (40)ను ఔట్ చేసిన శ్రీచరణి ఈసారి అనాబెల్ సథర్‌లాండ్‌ను క్లీన్ బౌల్డ్ చేసింది. దాంతో.. వరుస ఓవర్లలో రెండో వికెట్ కోల్పోయింది. అంతకుముందు



దీప్తి శర్మ ఓవర్లో మిడాన్ దిశగా షాట్ ఆడిన బేత్ మూనీ(4)ని డైవింగ్ క్యాచ్‌తో పెవిలియన్ పంపింది జెమీమా. బంతిని గమనించిన జెమీమా ఎడమవైపు డైవ్ చేస్తూ రెండుచేతుల్తో క్యాచ్ అందుకుంది. దాంతో, 68 వద్ద రెండో వికెట్ కోల్పోయింది. ఆ షాక్ నుంచి తేరుకునేలోపే శ్రీచరణి వికెట్ తీయడంతో ఆసీస్ ఒత్తిడిలో పడింది.

వికెట్లు పడుతున్నా హేలీ మాత్రం జోరు తగ్గించలేదు. సెంచరీ తర్వాత మరింత దంచేసిన ఆమె 38వ ఓవర్ ఐదో బంతికి కవర్స్‌లో షాట్ ఆడింది. అక్కడే కాచుకొని ఉన్న స్నేహ్ రానా ముందుకు డైవ్ చేస్తూ ఒంటిచేత్తో ఒడుపుగా క్యాచ్ అందుకుంది. రీప్లేలోనూ ఫేర్ క్యాచ్ అని తేలడంతో ఆసీస్ కెప్టెన్ నిరాశగా పెవిలియను చేరింది. కీలక వికెట్ తీసిన చరణి.. 96 పరుగుల నాలుగో వికెట్ భాగస్వామ్యాన్ని ముగించింది. 39 ఓవర్లకు కంగారూ టీమ్ స్కోర్ 265-4. ఇంకా విజయానికి 65 రన్స్ కావాలంతే. తహ్లియా మెక్‌గ్రాత్‌ను దీప్తి ఎల్బీగా ఔట్ చేయగా టీమిండియా రేసులోకి వచ్చింది. గార్డ్‌నర్‌ను అమన్‌జోత్ బౌల్డ్ చేయగా ఆరో వికెట్ పడడంతో సమీకరణం 30 బంతుల్లో 35కు చేరింది. కానీ, ఎలీసా పెర్రీ(47 నాటౌట్).. కిమ్ గార్త్ (14)లు క్రాంతి వేసిన 47వ ఓవర్లో చెరొక ఫోర్ బాదారు. పెర్రీ సిక్సర్‌తో జట్టుకు మూడు వికెట్ల విజయాన్ని అందించింది. దాంతో.. టీమిండియాకు వరుసగా రెండో ఓటమి ఎదురైంది.

## మాయదారి పెళ్లాలు.. నేటి మొగుళ్ల ఆవేదన పాట

ఇటీవల తరుచూ యూట్యూబ్‌లోకి వస్తున్న పాటలకు విరుద్ధంగా మాయదారి పెళ్లాలు పేరుతో ఓ వినూత్నమైన పాట ఇటీవల సోషల్ మీడియాకు వచ్చి నెటిజన్లను బాగా ఆకర్షిస్తోంది. గడిచిన ఐదారేండ్లుగా మన సమాజంలో పెరిగిన సోషల్ మీడియా ప్రభావం, ఆపై భార్యలు భర్తలను అంతమొందించిన విధానాలను ఉదహారిస్తూ ఈ పాట సాగడం గమనార్హం. సాయి కిరణ్ ముదిరాజ్ ) సాహిత్యం అందించి ఆలపించగా మూర్తి సంగీతం అందించాడు. ఇది మాయ లోకం మంత్ర లోకం రా ఆడోళ్ల రాజ్యం కీలుబొమ్మలు అయిపోతున్రు పెళ్లాల చేతిలో.. పులి లెక్క ఉన్న వాడిని పిల్లిని చేస్తున్నరు అంటూ (%జుణఎ× హీూ౯ా ాూఖూవీ ాూచీ+%) ఈ పాట సాగింది. గడిచిన నాలుగేండ్లలో దేశ వ్యాప్తంగా ఇన్‌స్టా, రీల్స్ పిచ్చి, పెరుగుతున్న లైంగిక సంబంధాలను నేపథ్యంగా ఈ పాటను రచించారు. నేడు జరుగుతున్న వ్యవహారాలను వివరించారు. ఈ పాటకు సంగీతం కూడా సరిగ్గా సెట్ అయింది. మీరూ ఓ లుక్కేయండి మరి. ప్రేక్షకుల మనసును తాకే లిరిక్స్‌తో ఈ పాట ప్రస్తుతం యూట్యూబ్‌లో వైరల్ అవుతోంది.

### అరి మూవీ రివ్యూ




గతంలో 'పేపర్ బాయ్' సినిమాను రూపొందించిన జయశంకర్ మళ్ళీ ఇంతకాలానికి 'అరి' చిత్రంతో జనం ముందుకు వచ్చాడు. అరిషడ్వర్గాలైన కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలను ఆరు పాత్రలకు అన్వయిస్తూ 'అరి' చిత్రాన్ని జయశంకర్ రూపొందించాడు. శుక్రవారం విడుదలైన ఈ సోషియో ఫాంటసీ మూవీని శ్రీనివాస్ రామిరెడ్డి, శేషు రెడ్డి మారం రెడ్డి, నాయుడు నిర్మించారు. 'ఇక్కడ అందరి కోరికలు తీర్చబడను' అంటూ వివిధ మాధ్యమాలలో వచ్చిన ఓ ప్రకటనను చూసి ఆరుగురు వ్యక్తులు విడివిడిగా పురాతన గ్రంధాలయంలో ఓ వ్యక్తిని కలుస్తారు. ఆ ఆరుగురుకీ అతను ఆరు రకాల టాస్క్ లు ఇస్తాడు. వాటిని పూర్తి చేస్తే వారి కోరికలు తీరతాయని చెబుతాడు. అతని మాటల్ని నమ్మి తమకు ఇష్టం లేని పనులు చేయడానికి కొందరు, అనైతికమైన పనులను చేయడానికి ఇంకొందరు సిద్ధపడతారు. మల్టీ మిలియనీర్ విప్రనారాయణ్ పాశ్వాన్ (సాయికుమార్ ) కు తన తర్వాత తరాలు కూడా అలానే ఉండాలనే కోరిక. కుటుంబ సభ్యులు తన వెనుక గోతులు తీస్తున్నారని తెలిసి, వారందరికంటే తాను గొప్పవాడిని కావాలనేది గుంజన్ (శుభలేఖ సుధాకర్ %ాబఎష్టుశ్రీవఎష్టు ాబఎష్టుఝతీ%) కల. గుప్త నిధిని చేజిక్కించుకోవాలనే ఆరాటం పోలీస్ అధికారి అయిన చైతన్య (శ్రీకాంత్ అయ్యంగార్ %ాతీఱఎఝత్ష్ర-ాఎఝఅష్టుతీ%) ది. చనిపోయిన భర్త ప్రేమను తిరిగి పొందాలనే పిచ్చికోరిక మధ్య తరగతి గృహిణి లక్ష్మీ (సురభి ప్రభావతి)ది. తన గైడెన్స్ తోనే ఎదిగిన తోటి ఎయిర్ హోస్టస్ పై ద్వేషంతో రగిలిపోతుంటుంది ఆత్రేయి (అనసూయ భరద్వాజ్). పోర్న్ స్టార్ సన్ని లియోన్ తో ఓ రాత్రి గడపాలని ఉవ్విళ్ళూరుతూ పిచ్చి ఊహల్లో విహరిస్తుంటాడు అముల్ కుమార్ (వైవా హర్ష)... వీళ్ళ కోరికలు తీరడం కోసం లైబ్రరీలోని వ్యక్తి ఏ టాస్కులు ఇచ్చాడు? ఏ పరిస్థితుల్లో వారు వాటిని చేయడానికి సాహసించారు? చివరకు ఎలా యూ టర్న్ తీసుకున్నారనేదే అసలు కథ.

రామాయణ, భారత ప్రవచనంతో సినిమా ప్రారంభం కావడంతో... కోరికలు తీర్చుతానని హామీ ఇస్తున్న వ్యక్తి ఎవరూ అనేది మనకు అర్థమైపోతుంది. అలానే క్లయిమాక్స్ సైతం ఊహకు అందుతుంది. ఇక ప్రధాన పాత్రధారులు ఆరుగురిలో మార్పుకు దర్శకుడు చూపించిన కారణాలు బలంగా లేవనేది... సినిమాలోని రెండు పాత్రల ద్వారా దర్శకుడే చెప్పించడం చిత్రంగా అనిపిస్తుంది. నమ్మిన వాళ్ళు నమ్ముతారు... నమ్మని వారు నమ్మరు అనేది దర్శకుడి ధోరణి అని అర్థమైపోతుంది.

సినిమా ప్రారంభం నుండి ముగింపు వరకూ ఓ ట్రాన్స్ లో డైరెక్టర్ జయశంకర్ సీన్ టు సీన్ తీసుకుంటూ వెళ్ళిపోయాడు. ఇందులో కొన్ని పాత్రలకు ఇచ్చిన లింక్ ఆసక్తికరంగా ఉంది. మిగిలిన కొన్ని పాత్రల తీరు చిత్రంగా అనిపిస్తుంది. ఉన్న రెండు మూడు పాటలు కూడా ప్రమోషన్ కోసం తీసినట్టున్నాయి తప్పితే... సినిమా కంటెంట్ ను ముందుకు తీసుకెళ్ళేవిగా లేవు. అరిషడ్వర్గాలకు లోను కాని మనుషులు ఈ సమాజయంలో ఉండటం చాలా అరుదు. కానీ వాటి నుండి బయట పడటం కోసం ఇచ్చే టాస్క్ లు, వాటిని అమలు చేయడానికి వారు సిద్ధపడటం... ఏమాత్రం కన్విన్సింగ్ గా లేవు. దాంతో బలమైన పునాది లేకుండా భవంతిని కట్టడానికి దర్శకుడు జయశంకర్ ప్రయత్నించినట్టు అయ్యింది.

నటీనటుల విషయానికి వస్తే... ప్రధాన పాత్రధారులు సాయికుమార్ , సురభి ప్రభావతి , శుభలేఖ సుధాకర్ అనసూయ భరద్వాజ్ శ్రీకాంత్ అయ్యంగార్ వైవా హర్ష బాగా చేశారు. ఇందులో లైబ్రేరియన్ గా కీలక పాత్రను వినోద్ వర్మ చక్కగా చేశాడు. ఇతర పాత్రలలో సుమన్ ( ఆమని రాజ్ తిరందాస్, శ్రీనివాసరెడ్డి, చమ్మక్ చంద్ర, మేకా రామకృష్ణ, అక్షయా శెట్టి, రిధిమా పండిట్, నవీనారెడ్డి, పావని రెడ్డి, జెమినీ సురేశ్, అంజలి తదితరులు కనిపిస్తారు. కృష్ణప్రసాద్, శివశంకర వర ప్రసాద్ ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ అందించగా, అనూప్ రూబెన్స్ సంగీతాన్ని సమకూర్చాడు. ఎంచుకున్న అంశం, దాన్ని ప్రేక్షకులకు చూపించాలనే దర్శకుడి ఇన్ టెన్షన్ మంచిదే అయినా... ఎక్కడో సోల్ మిస్ అయిపోయింది. దీన్ని ఇంకాస్తంత వివరంగా ఓ వెబ్ సీరిస్ గా తీసి ఉంటే బెటర్ గా ఉండేది.

# విజయ్ ఆంటోనీ పొలిటికల్ థ్రిల్లర్ 'భద్రకాళి' ఎలా ఉందంటే..

సంగీత దర్శకుడిగా కెరీర్ ప్రారంభించి హీరోగా ఎంట్రీ ఇచ్చారు విజయ్ ఆంటోని సంగీత దర్శకుడిగా కొనసాగుతూనే నటుడిగా సెలెక్టివ్ సినిమాలతో దూసుకెళ్తున్నారు. హీరోగా ఇప్పటికి 25 సినిమాలు చేశారు. ఆయన నటించిన 25వ చిత్రం 'శక్తి తిరుమగన్'. తెలుగులో 'భద్రకాళి' (%దీష్టుఎతీఝఝశ్రీఱ ఎశీజఱవ తీవజఱవష%) టైటిల్‌తో అనువదించారు. తృప్తి రవీంద్ర కథానాయిక. రియా జీతు, సునీల్ కిర్పాలాని, సెల్ మురుగన్ కీలక పాత్రధారులు. తమిళంలో 'అరువి' చిత్రంతో విమర్శకుల ప్రశంసలు అందుకున్న అరుణ్ ప్రభు దర్శకుడు. దర్శకుడిగా ఆయనకు మూడో సినిమా ఇది. తెలుగు, తమిళ భాషల్లో శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిందీ సినిమా. విజయ్ ఆంటోని గత చిత్రం మార్గాన్ ఆశించిన ఫలితం ఇవ్వలేదు. మరీ చిత్రం ప్రేక్షకుల్ని ఏమేరకు మెప్పించిందో చూద్దాం.

కిట్టూ (విజయ్ ఆంటోని) సెక్రటేరియట్‌లో పవర్‌ఫుల్ బ్రోకర్. రాజకీయ నాయకులు, ఐజీ ట్రాన్స్‌ఫర్, ఎమ్మెల్యే మర్డర్ వరకూ ఎలాంటి పనైనా క్షణాల్లో పూర్తి చేయగల సామర్థ్యం ఉన్నవాడు. ఇవే కాదు.. సాధారణ జనాలకు మంచీ చేస్తూ పేరు ప్రఖ్యాతులు సంపాదించుకుంటాడు. ఢిల్లీలో పెద్ద పదవిలో ఉన్న మేడమ్‌కి చెందిన 300 ఎకరాల ల్యాండ్ విషయంలో కిట్టూ కలగజేసుకోవడంతో ఇదంతా చేస్తుంది ఎవరా అని మేడమ్‌తోపాటు దేశానికి రాష్ట్రపతి కావడమే టార్గెట్‌గా పెట్టుకున్న అభయంకర్ (సునీల్ కిర్పాలాని) కిట్టూపై నిఘా పెడతాడు. పన్నెండేళ్లుగా బ్రోకర్‌గా పని చేస్తూ ఆరు వేల కోట్లు కూడబెట్టాడని తెలుస్తుంది. ఆ కారణంతో అతన్ని పోలీసులు అదుపులోకి తీసుకుంటారు. అలా తీసుకునేలా చేస్తాడు అభయంకర్. ఈ విషయాన్ని గ్రహించిన కిట్టూ ఏం చేశాడు.. అసలు అతని బ్యాగ్రౌండ్ ఏంటి? బ్రోకర్‌గా ఇంత మొత్తం ఎందుకు సంపాదించాడు. ఆ డబ్బుని ఏం చేశాడు అన్నది కథ.




కిట్టూ ఓ పవర్ఫుల్ బ్రోకర్%ొ% దేశంలో ఏ పనైనా చేయగలడు అని చూపించే ఎలివేషన్లతో కథ మొదలైంది. కిట్టూ చేసే ప్రతి పని ఆసక్తిగా కథను ముందుకు తీసుకెళ్లింది. కథ ఎక్కడ మొదలై ఎక్కడికి వెళ్తుంది. అనేది ప్రేక్షకుడి ఊహకు అందకుండా దర్శకుడు రన్ చేశాడు. స్టోరీ రన్ ఎత్తులు పైఎత్తులు, ఇంటెలిజెన్స్ ఆకట్టుకున్నాయి. కిట్టును పోలీసులు అదుపులోకి తీసుకునే వరకూ కూడా కథ అత్యంత వేగంగా కథ నడుస్తుంది. బ్రోకర్ గా ఉన్నా ఎంతోమందికి మంచి చేస్తూ అతని టార్గెట్ ఏంటో చెప్పకుండా ఆసక్తికరంగా నడిపించారు. అక్కడి దాకా పెద్దగా పేరు పెట్టక్కర్లేదు. ఇంటర్వెల్ నుంచి కథ ట్రాక్ తప్పిన భావన కలుగుతుంది. సెకండాఫ్లో అతని బాల్యం, బ్రోకర్ గా మారడానికి కారణాలు చూపించారు. కిట్టు వర్సెస్ అభయంకర్ గేమ్ మొదలు అయ్యాక కథ అంతా రెగ్యులర్ ఫార్మెట్లోకి వెళ్లిపోతుంది. ఫస్టాఫ్ లో హీరో చూపించిన ఇంటెలిజెన్స్ సెకెండాఫ్ లో లేదు. ఇన్వెస్టిగేషన్, అభయంకర్ ఆట కట్టించడానికి హీరో వేసిన ప్లాన్స్ ఇంకాస్త బాగా రాసుకుని ఉంటే బాగుండేది. వాట్ నెక్ట్స్ అనేది క్లియర్ గా తెలిసిపోతూ ఉంటుంది. కథలో హీరో ఆశయం చాలా పెద్దది. అయితే అది నెరవేరడం ఇప్పుడున్న పొలిటికల్ వ్యవస్థలో సాధ్యం కాదు. అయితే వాటిని జనాలకు అర్థమయ్యేలా చెప్పినా సరిపోయేది. అలా చెప్పే ప్రయత్నం చేస్తూ తీసిన సన్నివేశాలు పేలవంగా ఉండి... సెకెండాఫ్ అంతా క్లాస్ పీకిన భావన కలుగుతుంది. నటీనటులు, సాంకేతిక నిపుణుల పనితీరుకు వస్తే.. నటుడిగా విజయ్ ఆంటోని కథల ఎంపిక బావుంటుంది. కథకు తగ్గట్టు అతని పాత్ర తీరు కూడా అలరిస్తుంది. ఈ సినిమాలో కిట్టూ పాత్ర కూడా అలాగే ఉంది. పాత్ర పరిధి మేరకు చక్కగా నటించాడు. హ్యాండ్సమ్ గా ఉన్నాడు. హీరోయిన్ తృప్తి రవీంద్రది చిన్న పాత్రే. కిట్టూకి భార్యగా చక్కని నటన కనబర్చింది. రాష్ట్రపతి కావాలని కొన్నేళ్లగా తపన పడుతున్న వ్యక్తిగా, రాజకీయ నేతల వెనుక ఉన్న మాస్టర్ మైండ్ ప్లాన్స్ ఇచ్చి గవర్నమెంట్ను శాసించే వ్యక్తిగా సునీల్ కిర్పాలనీ ఇందులో కనిపించారు. ఆ పాత్రకు ఆయన న్యాయం చేశాడు. స్పెషల్ ఆఫీసర్ రామ్ పాండేగా కిరణ్ నటన బావుంది. ఇన్వెస్టిగేషన్ సీన్స్ కొంత బావున్నాయి. రియా జీతూ కూడా ఇన్వెస్టిగేషన్ టీమ్ లో కనిపించి మెప్పించారు. హీరోకి సపోర్టివ్ రోల్లో మారుతిగా సెల్ మురుగన్ అలరించారు. సినిమాటోగ్రఫీ బావుంది. విజయ్ ఆంటోని సంగీతం సినిమాకు ప్లస్ అవుతుంది. నేపథ్య సంగీతం ముందుకు తీసుకెళ్లింది. నిర్మాణ పరంగానూ బావుంది. సెకెండాఫ్లో కొన్ని సన్నివేశాలకు కత్తెర వేయాల్సింది.

సినిమా అంటే వినోదం మాత్రమే కాదు.. సామాజిక బాధ్యత, సొసైటీకి ఏదో మంచి చెప్పాలని ఆలోచించే దర్శకులు కొంతమంది ఉంటారు. ఈ సినిమా చూశాక దర్శకుడు అరుణ్ ప్రభు కోవకు చెందినవారే అనిపిస్తుంది. ఆయన ఎంచుకున్న కథలో రాజకీయాలు, నల్లధనం, అవినీతిపై ప్రశ్నలు సంధించడం వంటివి ఉన్నాయి. ఈ తరహా కథాంశంతో ఇప్పటికే. 'భారతీయుడు', 'అపరిచితుడు', 'శివాజీ' వంటి సినిమాలు వచ్చాయి. అయితే శంకర్ తీసిన సినిమాల్లో సమస్యతోపాటు వాటికి పరిష్కారం కూడా చూపించారు. ఇందులో ప్రశ్నలు మాత్రమే సంధించారు దర్శకుడు అరుణ్ ప్రభు. ఆ విషయంలో సక్సెస్ అయ్యారు కానీ వాటికి పరిష్కార మార్గం కూడా చూపించి ఉంటే రిజల్ట్ ఇంకా బావుండేది. సినిమా ముగింపు తేలిపోయింది. ప్రస్తుత రాజకీయ వ్యవస్థ, కేంద్రం మీద కూడా పంచ్లు బాగానే వేశారు. పొలిటికల్ థ్రిల్లర్ కథలు ఇష్టపడేవారు ఎలాంటి అంచనాలు లేకుండా వెళ్తే కొంత వరకూ సంతృప్తి చెందుతారు. రెగ్యులర్ సినీ గోయర్స్ ను మాత్రం ఆకట్టుకోవడం కష్టమే!

# శశివదనే మూవీ ఎలా ఉందంటే

రక్షిత్ అట్లూరి కోమలి ప్రసాద్ జంటగా తెరకెక్కిన సినిమా 'శశివదనే'. గౌరీ నాయుడు సమర్పణలో అహితేజ బెల్లంకొండ, అభిలాష్ రెడ్డి గోడల నిర్మాణంలో తెరకెక్కిన చిత్రమిది. సాయి మోహన్ ఉబ్బన దర్శకత్వం వహించారు. కొంతకాలంగా వాయిదా పడుతూ వచ్చిన ఈ చిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. మరీ చిత్రం ఎలా ఉందో చూద్దాం. రాఘవ (రక్షిత్ అట్లూరి) గోదావరి జిల్లాలోని ఓ గ్రామంలో మధ్య తరగతి కుటుంబానికి చెందిన వ్యక్తి. చిన్నతనంలోనే తల్లి మరణించడంతో తండ్రే పెంచి పెద్ద చేస్తాడు. ఉన్నంతలో కొడుకుకి ఏ లేకుండా చూసుకుంటాడు. ఎంఎస్‌సీ ఎంట్రన్స్ రాయడం కోసం ప్రయత్నం చేస్తూ ఆడుతూపాడుతూ తిరుగుతున్న రాఘవకి శశి బెల్లంకొండ (కోమలి ప్రసాద్) తారసపడుతుంది. మొదటి చూపులోనే ఆమెతో ప్రేమలో పడతాడు. ఆమె ప్రేమ కోసమై తిరుగుతూ ఉంటాడు. మొత్తాని ఆమె కూడా ఇతని ప్రేమలో పడుతుంది. శశి బావ(దీపక్ ప్రిన్స్)తో గొడవ పెట్టుకుంటాడు రాఘవ. దాంతో రాఘవపై రివేంజ్ తీర్చుకోవాలని చూస్తాడు శశి బావ. ఇంతకీ శశి బావ, రాఘవ ఒకరిపై ఒకరు పెంచుకున్న క్షక్షను ఎలా తీర్చుకున్నారు? రాఘవ జైలుకి ఎందుకు వెళ్లాడు? వీరిద్దరి ప్రేమకథ కంచెకు చేరిందా లేదా అనేది అన్నది సినిమా.



2007 సమయంలో గోదావరి తీరంలో ఓ గ్రామంలో సాగే కథ ఇది. ఓ జంట మధ్య ప్రేమ, ఆ ప్రేమకు అడ్డుగా విలన్‌గా అమ్మాయి బావ.. వీరి మ?ధ్యసాగే రివేంజ్ డ్రామా ఇది. ఫస్టాఫ్ అంతా అమ్మాయి ప్రేమ కోసమే తిరుగుతుంటాడు హీరో. అసలు కథలోకి వెళ్లడానికి దర్శకుడు ఫస్టాఫ్ అంతా తీసుకున్నాడు. కథగా చూస్తే ఇదేమీ కొత్తది కాదు. ఈ మధ్యకాలంలో గోదావరి నేపథ్యంలో ఇలాంటి ప్రేమకథలు చాలానే వచ్చాయి. సీన్ ముందుకెళ్లేకొద్దీ ఎక్కడో చేశామనే భావనే కలుగుతుంది. అలాగే హీరోయిన్ చుట్టూనే హీరో తిరుగుతూ కనిపించడం సాగదీతగా అనిపిస్తుంది. ఇంటర్వెల్ తర్వాత అయినా ఏదన్నా మెలిక ఉంటుంది అనుకుంటే అదీ లేదు. విలన్ పాత్రకు ఏదో పెద్ద బ్యాగ్రౌండ్ ఉన్నట్లు చూపిస్తారు. అతని కుటుంబం నేపథ్యం ఏంటనేది చెప్పలేదు. స్టోరీ రన్‌లో ముందు ఏం జరుగుతుందో తెలిసిపోతుంది. ప్రమోషన్స్‌లో చెప్పినట్లే అసలు విషయం అంతా క్లైమాక్స్‌లోనే పెట్టాడు దర్శకుడు. సెకెండాఫ్ స్టార్టింగ్ నుంచి ఓ 20 నిమిషాలు సాధారణంగానే సాగినా రాఘవ తండ్రి మరణం నుంచి సినిమాలో ఎమోషన్ మొదలువుతుంది. కథ కూడా పరుగు తీస్తుంది. క్లైమాక్స్ మాత్రం దర్శకుడు బాగా రాసుకున్నాడు. చక్కగా ఎగ్జిక్యూట్ చేశాడు. ఫస్ట్ సాంగ్ అవసరం లేదనిపిస్తుంది. హీరోహీరోయిన్ మధ్య లవ్ సీన్స్, కెమిస్ట్రీ బావుంది. అయితే గోదారి గట్టు, కొబ్బరి తోటలు వదిలేసి ఓ రొమాంటిక్ సీన్‌ను గుడిలో ఎందుకు పెట్టారో అర్థం కాదు. తండ్రీకి కొడుకుకి మంచి బాండింగ్ ఉన్నా భావోద్వేగాలు మిస్ అయ్యాయి.

### నటీనటులు - సాంకేతిక నిపుణులు పనితీరు..

రక్షిత్ అట్లూరిలో మంచి ఈజ్ ఉంటుంది. నటన పరంగా ఓకే. అయితే కొన్ని సీన్స్‌లో తేలిపోయాడు. ఎమోషన్స్ క్యారీ చేయలేకపోయాడు. కోమలి ప్రసాద్ అందం, అభినయంతో మెప్పించింది. ఈ సినిమాకు ఆమె ప్లస్ పాయింట్. కాస్ట్యూమ్ నుంచి అన్ని విషయాల్లోనూ బెస్ అనిపించింది. కెమిస్ట్రీతోపాటు ఎమోషన్స్ కూడా బాగా వర్కవుట్ చేసింది. రక్షిత్‌కు తండ్రిగా శ్రీమాన్ బాగానే చేశాడు. విలన్ పాత్రలో దీపక్ ప్రిన్స్ ఓకే. హీరో ఫ్రెండ్‌గా జబర్దస్ట్ బాబీ అక్కడక్కడా నవ్వించాడు. మిగిలినవారి గురించి అంతగా చెప్పుకోవడానికి ఏమీ లేదు. మామూలుగా గోదావరి అందాలను చూపించడానికి ఏ సినిమాటోగ్రాఫర్ అయిన ప్రత్యేక శ్రద్ధ చూపిస్తారు. కానీ ఈ సినిమాలో అలా లేదు. సాయికుమార్ ధార కెమెరా వర్క్ చాలా డల్‌గా అనిపించింది. ఇంకా బాగా చూపించవచ్చనే భావన కలుగుతుంది. శరవణ వాసుదేవన్ సంగీతం బావుంది. అయితే ఫస్టాఫ్‌లో వెంటవెంటనే రెండు పాటలు అవసరం లేదనిపించింది క్లైమాక్స్‌లో నేపథ్య సంగీతం బావుంది. ఫస్టాఫ్‌కు గ్యారీ బీహెచ్ కాస్త కత్తెర వేసుంటే ల్యాగ్ అనిపించేది కాదు. కథ రొటీన్‌గా ఉన్నప్పుడు దానిని ఎంత కొత్తగా చూపించాలా అన్నదానిపై దర్శకుడు దృష్టి పెట్టాలి. దర్శకుడు అలా చేయలేదు. కేవలం క్లైమాక్స్ సీన్స్‌పై నమ్మకంతో ముందుకు వెళ్లిపోయినట్లు అనిపించింది. అయితే క్లైమాక్స్‌ను మాత్రం మెచ్చుకోవాలి. మాటలు బాగా రాసుకున్నాడు. నిర్మాతలు ఖర్చు తెరపై కనిపించింది. కథ రొటీన్, ఫస్టాఫ్ సాగదీత అయినా.. కాస్త ఓపికగా ఉంటే క్లైమాక్స్ మెప్పిస్తుంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609